VISALAANDHRA Phone No 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

705179

STATE CENTRAL LIBRARY HYDERABAD

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేట్లు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు బలమునకు
ఆయుర్వేదాశ్రమం(ప్ర) లిమిటెడ్ 100 జనరల్ ముత్తయ్య ముదలి స్ట్రీట్ మదరాసు 17

సంపుటి 27 సంచిక 99 | విజయవాడ 10—8—1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

నల్గొండ, మెదక్, ప్రకాశంజిల్లాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 9

రాష్ట్రంలో పలుచోట్ల ఇంతవరకు తగిన వర్షాలులేక కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం కనిపిస్తుంది.

కొన్ని ప్రాంతాలలో అసలు వర్షాలే కురవక పోయినందున అసలు పంటలే వేయలేదు. మరికొన్నిచోట్ల మొదట్లో కురిసిన కొద్దిపాటి వర్షాలుచూసి విత్తనాలు వేసినప్పటికి తర్వాత వర్షాలు లేనందున వేసిన పైరు ఎండి పోతున్నది

ఈ పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే కదిలి తగిన సహాయకచర్యలు తీసుకొనటంతో పాటు ఆ ప్రాంతాలలో జరుగుతున్న నిర్బంధ శిస్తుల వసూళ్ళను నిలుపు చేయాలని కమ్యూనిస్టుపార్టీ రైతాంగం డిమాండు చేస్తున్నది

నల్గొండజిల్లా పరిస్థితి

నల్గొండజిల్లాలో ఈ సంవత్సరం తొలకరివర్షాలు అత్యల్పంగా పడి జొన్న, వేరుశెనగ, ఆముదపు పైర్లువేశారు కొన్ని తాలూకాలలో విత్తనం వేయని భూములు ఉన్నవి. జిల్లావ్యాపితంగా చూస్తే వర్షపాతం గతసంవత్సరం 50 మిల్లీమీటర్లు వుండగా ఈ సంవత్సరం 25మిల్లీ మీటర్లు మాత్రమే వున్నది 50 శాతం విత్తనాలు వేశారు. వర్షాలులేనందున పత్తి జొన్న పైర్లు వాడు పట్టినవి. ఆముదపుపంట మిడుత పురుగు వల్ల నష్టపడినది. సరియైన వర్షాలులేక పైర్లు ఏపుగా పెరగటంలేదు.

బావుల క్రింద పోసుకున్న వరినారు మళ్ళు బావులలో నీరు తగినంత లేనందున 5 ఎకరాలు వేయవలసిన రైతు 1 2 ఎకరాలు మాత్రమే వేయడం జరిగింది. కుంటలు చెరువుల్లోకి నీరు రాలేదు జిల్లాలో ఉన్న ముఖ్య ప్రాజెక్టుల్లో నీరులేదు డిండి ప్రాజెక్టులో ఉన్న నీటిని సాగుకు వదలినా ఆగస్టు 15 వరకు సరిపోయే నీరు మాత్రమే ఉన్నది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టులోని మిర్యాలగూడెం, హుజూర్‌నగర్ తాలూకాల్లో కాల్వ చివరి భూములకు నీరు అందక ఇంతవరకు నారు వేయడం పూర్తికాలేదు. జిల్లాలోని అన్నిప్రాంతాలలో అనావృష్టి వల్ల రానున్న కరువు ప్రమాదం చూసి రైతాంగం చాలా భయ వాతావరణంలో ఉన్నారు. పశువుల మేత, వరిగడ్డికి ధరలు పెరిగినవి.

ఒకవైపు కరువు పరిస్థితి ఏర్పడి రైతాంగము దిగులుతో సంవత్సరమంతా బ్రతుకు ఎట్లా అని బాధపడుతుంటే, రెవిన్యూ అధికార్లు, భూమి తనఖా బ్యాంకు, సహకార బ్యాంకుల వారు గ్రామాల మీదపడి జప్తులు చేస్తూ రైతాంగాన్ని బాధలకు గురిచేస్తున్నారు.

కరువు ప్రాంతంగా ప్రకటించాలి

బకాయిల వసూలు పేరుతో జరుగుతున్న జప్తులను తక్షణమే నిలుపుచేసి సాగరు ఆయకట్టు ప్రాంతం మినహా జిల్లానంతటినీ కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు సహాయ చర్యలు చేపట్టాలని జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సహాయ చర్యలను తీసుకోవలసిన అవశ్యకతను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు జరిపే ఐక్య పోరాటాల్లో కలసి రావలసిందిగా మార్క్సిస్టుపార్టీకి, మార్క్సిస్టు - లెనినిస్టుపార్టీకి, కాంగ్రెసు, జనతాపార్టీలోగల ప్రగతిశీలురకు కార్యదర్శివర్గం విజ్ఞప్తి చేసింది.

కరువు పనులలో భాగంగా జిల్లాలో జిల్లా

(మిగతా 5వ పేజీలో)

తిరుపతిలో శ్రీ సంజీవరెడ్డి కార్యక్రమం

తిరుపతి, ఆగస్టు 9

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈనెల 17 వ తేదీ ఇక్కడికి వస్తున్నారు

మధ్యాహ్నం 12 గంటలకు విమానాశ్రయంలోదిగి శ్రీ సంజీవరెడ్డి నేరుగా తిరుమల కొండకు వెళతారు. సాయంత్రం 5 గంటల సమయంలో ఒక గంటసేపు మిత్రులతో ఇష్టాగోష్టి సంభాషణలు జరిపి మద్రాసు వెళతారని అధికారులు ప్రకటించారు.

రాష్ట్రపతికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పేందుకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కూడ వస్తున్నారు.

గుజరాత్ మంత్రివర్గ విస్తరణ: 9 మంది చేరిక

అహ్మదాబాద్ ఆగస్టు 9

గుజరాత్‌లోని శ్రీ బాబూభాయిపటేల్ మంత్రివర్గం విస్తరించ బడింది 9 మంది కాబినెట్ హోదా మంత్రులు రాజ్‌భవన్‌లో పదవీ ప్రమాణం స్వీకరించారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ కె కె విశ్వనాథన్ నూతన మంత్రులచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

వీరి చేరికతో గుజరాత్ మంత్రివర్గం సంఖ్య ముఖ్యమంత్రితో సహా -18 కి చేరింది

ఇక పై మంత్రివర్గ విస్తరణ వుండ బోదని శ్రీ పటేల్ పత్రికలవారికి చెప్పారు.

నూతన మంత్రులు శ్రీయుతులు దినేష్‌షా, శ్రీ కేశవలాల్ ఆర్. పటేల్ శ్రీమతి హేమాబెన్ ఆచార్య, రవిశంకర్ ఆచార్య, హరిసింగ్‌చావ్డా, శంకర్‌లాల్ వాఘేలా కాంతిభాయి పటేల్ భీమాభాయ్ రాథోర్, చంద్రికాయిదేశ్ ముఖ్.

రూబుల్, రూపాయి మారకం రేటుపై తిరిగి చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

రూబుల్, రూపాయి మారకం రేటుపై [illegible] మాస్కోలో చర్చలు జరుగ నున్నాయి.

ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శి డాక్టర్ మన్‌మోహన్‌సింగ్ నాయకత్వాన ఆర్థిక మంత్రిత్వశాఖ బృందం వచ్చేవారంలో సోవియట్ యూనియనుకు బయలుదేరనున్నది,

కాంగ్రెస్ సోషలిస్టుఫోరం పునరుద్ధరణ

పార్టీ అన్ని స్థాయిల్లో పెత్తందారీ ధోరణులకు నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 9

లోగడ కాంగ్రెస్ ఫోరం ఫర్ సోషలిస్టు యాక్షన్‌గా పనిచేసిన సంస్థ నేడు "కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం పేరుతో లాంఛనంగా పునరుద్ధరించ బడింది

కాంగ్రెస్‌పార్టీలో పెత్తందారీ తనానికి అన్నిస్థాయిల్లోని పెత్తందారులకు ఈ సంస్థ నాయకులు గట్టి వ్యతిరేకత వ్యక్తం చేశారు.

నాలుగు సంవత్సరాల క్రితం రద్దయిన ఈ సంస్థ జాతీయ సదస్సు నేడిక్కడ జరిగింది, అనేకమంది కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు, మాజీ ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు. పార్టీలో సమిష్టి నాయకత్వానికి అనుకూలంగా, వ్యతిరేకంగా ప్రస్తుతం కొనసాగుతున్న వివాదంలో తాము భాగస్వాములం కాదలచలేదని వారు స్పష్టీకరించారు,

అయితే దృఢమైన ప్రజా పలుకుబడిన వారు తిరిగి ప్రజల వద్దకువెళ్ళి తమ వ్యక్తిత్వాన్ని ప్రజలముందు నిరూపించుకోవలసిందిగా సలహా ఇవ్వవలసి వుంటుందన్నారు.

ఇప్పుడు అవసరమైనదల్లా పార్టీలో ప్రజాతంత్ర పని విధాన పునరుద్ధరణ, మహాత్మా గాంధీ, నేతాజీ సుభాస్‌చంద్రబోసు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూవంటి నాయకులు స్వాతంత్ర్యానికి పూర్వము. తదుపరి ఏ లక్ష్యంకొరకైతే పార్టీని వృద్ధిచేశారో, ఆ లక్ష్యం పునరుద్ధరణ అని వారు భావించారు.

జనతాపార్టీ విచ్ఛిన్నకర శక్తుల కలయిక అని పేర్కొంటూ దానికి కాంగ్రెసు ప్రత్యామ్నాయంగా పనిచేయగల శక్తిగాని, స్వభావం కానీ లేదని వారుఅన్నారు.

వర్తమాన సంక్షోభంలో ప్రధానంగా విమర్శ అంతా లోకసభ ఎన్నికలలో తీవ్ర పరాజయానికి కారణమైన కాంగ్రెసునాయకుల పైనే కేంద్రీకరించ బడింది

పార్లమెంటు మాజీ సభ్యులు, పూర్వపు సంస్థ సంస్థాపకులలో ఒకరైన శ్రీ అమరనాథ్ విద్యాలంకార్ తన అధ్యక్షోపన్యాసంలో 1973 లో ఫోరంను రద్దుచేయడానికి దారి తీసిన పరిస్థితులను వివరించారు.

ప్రజల నాడిని అర్థం చేసుకోవడంలో విఫలమైన "వ్యక్తులే గమ్యం" గురించి సరైన అవగాహనలేని యువకుల వివాదాల సహాయంతో తమ రాజకీయ ప్రతిష్టను పునర్నిర్మించుకోవడానికి గట్టి ప్రయత్నం చేస్తున్నారని" శ్రీ విద్యాలంకార్ విమర్శించారు.

"ఒక రాజకీయ నాయకుని ప్రతిష్టను, ఆ వ్యక్తికున్న నైతిక బలమునకు, ప్రతిష్ట నిర్ణయిస్తుందికాని ఏదోవిధంగా లాక్కున్న, లేదా ఆక్రమించిన అధికార పీఠం ఎత్తు నిర్ణయించబోదని రాజకీయ నాయకత్వం కోసం ఆరాటపడుతున్నవారు గుర్తించాలి అని ఆయన అన్నారు,

ఉన్నత రాజకీయ పదవులలోని వ్యక్తులు "నాయకుల చెప్పుకోవలసి వుంటుందన్న సూత్రాన్ని ఆయన వక్కాణించారు, కాంగ్రెస్ సభ్యులు, ప్రధానంగా ఉన్నత పదవీ బాధ్యతలు గలవారు ప్రజల వద్దకు వెళ్ళడం ద్వారా ధోరణను తమ చేతుల్లో వుంచుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

రాజకీయ జీవితంలో తీవ్రమైన మచ్చ ఉన్న వ్యక్తులు" ఉన్నత పదవుల్ని ఆశించడమేగాక, ఒక హక్కుగా పార్టీ తోడ్పాటును కోరడం ఆశ్చర్యమని శ్రీ విద్యాలంకార్ అన్నారు

కాంగ్రెసు సిద్ధాంతంగా సోషలిజంలో విశ్వాసమున్న కాంగ్రెస్ వారే ఈ ఫోరంలో చేరాలని, వారు ముఠా తత్వాన్ని విడనాడి ముఠాతగాదాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జనతాపార్టీ ఆవిర్భావంతో దేశంలో ఒక చిత్రమయిన పరిస్థితి, సైద్ధాంతిక వెలితి ఏర్పడిందని శ్రీ విద్యాలంకార్ అన్నారు. ఈ ప్రభుత్వం తమ ప్రాథమిక అవసరాలు తీరుస్తుందన్న విశ్వాసాన్ని ప్రజలు కోల్పోతున్నారన్నారు.

ఈ జాతీయసదస్సుకు హాజరైనవారిలో ఆర్ కె సిన్హా, హెచ్ డి మాలవీయా, శశిభూషణ్, శ్యామలాల్ యాదవ్, హెన్రీ ఆస్టిన్, ఎల్. పి. పండా, అమన్ క్వాస్రీ, డాక్టర్ లోకేష్ చంద్ర, హిమ్మత్‌సింగ్, శ్రీమతి లక్ష్మికుమారి చుండావత్, శ్రీమతి తారకేశ్వరీ సిన్హా వున్నారు

కాంగ్రెస్ పార్టీలో "ఫోరంలు క్లబ్‌లు" ఆవిర్భావానికి తమ ఫోరం వ్యతిరేకం కాదని పార్టీ వివిధ కార్యక్రమాలను ప్రధానంగా ముందుకు తేవడమే వారి ఉద్దేశ్యమని సదస్సు ప్రారంభంలో స్వాగతం చెబుతూ శ్రీ శశిభూషణ్ తెలిపారు

జనతా ప్రభుత్వం, దేశాన్ని సోషలిస్టు పథంనుండి వెనక్కు నడుపుతున్న బూటకపు సోషలిస్టుల, మతవాదుల అభివృద్ధి నిరోధకుల కలయిక అని ఆయన అన్నారు

పార్టీలోని ప్రజాతంత్ర వ్యతిరేక ధోరణులకు వ్యతిరేకంగా నిలబడి పోరాడే సమయం ఆసన్నమైందని రాజ్యసభ సభ్యులు శ్రీ హెచ్. డి. మాలవీయా తెలిపారు. సోషలిస్టు ఫోరాన్ని కొనసాగించివుంటే బాగుండేదని ఆయన చెప్పారు. ఎందుచేతంటే సోషలిస్టు ఫోరాన్ని రద్దు చేసిన తరువాతనే పార్టీలో, ప్రభుత్వంలో దుష్ట శక్తులు బయలుదేరిందని అన్నారు.

1973 నుండి సోషలిజం, ప్రభుత్వరంగం, పార్టీ ప్రజాతంత్ర యుతంగా పనిచేయటం వంటి విధానాల నుండి ప్రక్కదారి పట్టటం జరిగిందని చెప్పారు.

ఈ దోషాలతోపాటు పార్టీలోని నిజమైన సోషలిస్టు శక్తులను విస్మరించడం ఫలితంగా వారిని నిరుత్సాహ పరచడం కారణంగానే సంజయ్ గాంధీ వంటి రాజ్యాంగేతర అధికార కేంద్రాలు తలెత్తాయని అన్నారు.

పార్టీ నిర్వహణ విషయంలో జాతా... లిక పద్ధతులను అనుసరించడం సర్వసాధారణమైపోయిందని, ఫలితంగా శ్రీమతి ఇందిరా గాంధీ 30 సంవత్సరాల కుమారుడు దేశాన్ని ధ్వంసం చేశారని అన్నారు.

జనతాపార్టీ ప్రభుత్వాన్ని కలగూరగంప వంటి ప్రభుత్వంగా ఆయన అభివర్ణించారు

కాంగ్రెసుపార్టీ పవిత్ర ఆశయాలను వమ్ముచేయాలని జనతా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. అంతే కాకుండా జనతా పార్టీ జాతీయపార్టీ కాదని ఉత్తర భారత దేశంలోని కొన్ని [illegible] మాత్రమే దానికి బలం [illegible] ప్రాంతాలలో దానికి ఏమాత్రం బలములేదని అన్నారు.

రాజమల్లుతో శ్రీ కృష్ణ ప్రభృతుల చర్చలు

హోమియోపతి విద్యార్థుల [illegible] ఆగస్టు 9

హైదరాబాదు [illegible]

హోమియోపతి వైద్య విద్యార్థులు [illegible] నిరాహారదీక్ష 7 వ రోజు [illegible] నాయకులు [illegible] శాసనసభ [illegible] రాష్ట్ర విద్యార్థి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ వైద్య విద్యార్థి ఫెడరేషన్, [illegible] కార్యదర్శి [illegible] దీక్షా కార్యాచరణ [illegible] రాం నర్సింహారావుల వర్గం నేడు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లును సచివాలయం ఛాంబర్‌లో కలుసుకొని విద్యార్థుల తరఫున చర్చలు జరిపారు

హోమియోపతికి ప్రత్యేకమైన కాలేజీ విషయంలో ఇవ్వబోయే [illegible] యూనివర్శిటీ వైపు [illegible] సిఫార్సు చేయటం జరిగిందని చెప్పారు.

హోమియోపతి ప్రాక్టీషనర్లకు నెలకు రు 250తో పాటు ప్రభుత్వం మందులు కూడా సరఫరా చేస్తుందని హామీ ఇచ్చారు.

కొత్త హాస్పిటల్స్ ప్రారంభించే విషయంలో తాను ప్రస్తుత హాస్పిటల్స్‌ను పరిశీలించి, ప్రజల వైఖరిని తెలుసుకొన్న పిదప, ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మరికొన్ని హాస్పిటల్స్‌ను ప్రారంభిస్తుందని హామీ ఇచ్చారు.

శ్రీ మామిడి అప్పలసూరి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 9

నాలుగున్నర సంవత్సరాలుగా రహస్య జీవితం గడుపుతున్న నక్సలైట్ నాయకుడు శ్రీ మామిడి అప్పలసూరిని నిన్న సాయంత్రం నాంపల్లి రైల్వే స్టేషన్‌లో పోలీసులు అరెస్టు చేశారు.

పార్వతీపురం నక్సలైట్ కేసుకు సంబంధించిన నిందితులలో ఒకరైన శ్రీ అప్పలసూరి 1973 ఏప్రిల్ 13న వాల్తేర్ స్టేషన్‌లో పోలీసు ఎస్కార్ట్‌పార్టీని తప్పించుకొని ఇప్పటివరకు రహస్య జీవితం గడుపుతున్నారని పోలీసు ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

నిన్న సాయంత్రం గోదావరిఎక్స్‌ప్రెస్‌లో అనకాపల్లి వెళ్ళటానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అయన్ను స్టేషన్‌లో అరెస్టు చేశారు.

శ్రీకాకుళంజిల్లా మదుగూరు హత్య కేసులో (1969) ఆయనకు యావజ్జీవ శిక్ష విధించబడింది చౌదరి తేజేశ్వరరావుతో పాటు ఈయనకు శిక్ష పడింది మరో 2, 3 హత్యా, దోపిడి కేసుల్లో శ్రీ అప్పలసూరి ముద్దాయిగా వున్నట్లు పోలీసు ప్రకటన తెలిపింది రహస్య జీవితం గడుపుతూ రాష్ట్రంలో అనేక హింసాయుత సంఘటనలను శ్రీ అప్పలసూరి ప్రోత్సహించారని ఆరోపించారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఆందోళన

సెప్టెంబరు 11 నుండి 15వరకు జరపాలని యువజన సమాఖ్య రాష్ట్ర సమితి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 9

ధరలను అదుపులో పెట్టాలని ఆహార ధాన్యాలను ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా సప్లయి చేయాలని యింకా తదితర డిమాండ్లపై ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా వచ్చే సెప్టెంబరు 11 నుండి 15 వరకు విద్యార్థి ఫెడరేషన్‌తో కలసి ఆందోళన జరపాలని ఈనెల 6 7 తేదీలలో గుంటూరులో జరిగిన యువజన సమాఖ్య రాష్ట్రసమితి నిర్ణయించింది

రాష్ట్రసమితి సమావేశం శ్రీ స్టాలిన్‌బాబు అధ్యక్షతన జరిగింది

గుంటూరుజిల్లా మంగళగిరిలో టైర ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వంచేసిన ప్రకటనపట్ల సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది ప్రభుత్వరంగ సంస్థలను కొత్త పెట్టడానికి దారితీసిన జనతాపార్టీ ప్రభుత్వ పెట్టుబడి దారీ అనుకూల విధానాలను సమావేశం ఖండించింది మంగళగిరి టైర్లఫ్యాక్టరీపై కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించి అనుకూలమయిన నిర్ణయం చేయాలని సమావేశం డిమాండు చేసింది ఈ ఫ్యాక్టరీ సాధనకు ఆందోళన జరపాలని నిర్ణయించింది,

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దొండపాటి వెంకయ్య మృతికి, చినటిగిరాలలో భూస్వాములు హత్య చేసిన శ్రీ మద్దుల సుబ్బారావు మృతికి తొలుత సమావేశం సంతాపం ప్రకటించింది

సోషలిజం, సెక్యులరిజం, ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రచారం జరిపే నిమిత్తం 30 వ స్వాతంత్ర్య వార్షికోత్సవం రోజు అన్ని కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగుర వేసి బహిరంగ సభ ఏర్పాటుచేయాలని సమావేశం నిర్ణయించింది

ఇటీవలి కాలంలో హరిజనులపై పెచ్చు పెరిగిన భూస్వాముల దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని యువజనులకు విద్యార్థులకు సమావేశం విజ్ఞప్తి చేసింది పేద ప్రజల హక్కుల పరిరక్షణకు పోరాటాలు, వారికి యిండ్ల స్థలాల నిమిత్తం ఆగస్టు 16నుండి 30 వరకు ఉద్యమం నడపాలని, సెప్టెంబరు 4న హైదరాబాదులో హరిజన గిరిజనుల వెనుకబడిన తరగతులవారిపై జరుగుతున్న దౌర్జన్యాల సమస్యపై జరుగుతున్న సదస్సును జయప్రదం చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సెప్టెంబరు 11 నుండి 15 వరకు జరిగే ఆందోళన అనంతరం విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యలు నిరుద్యోగం, ధరల పెరుగుదల సమస్యపై సెప్టెంబరు చివరివారంలో స్థానిక సమావేశాలు నిర్వహిస్తుంది ఈ సమస్యలపై అక్టోబరు 9న హైదరాబాదులో రాష్ట్ర స్థాయి సభ జరుగుతుంది. ఆరోజు హైదరాబాదులో ప్రదర్శన జరుగుతుంది

రాష్ట్ర మంతటా అక్టోబరు 27న పికెటింగ జరుగుతుంది అక్టోబరు 28న హైదరాబాదులో పికెటింగ జరుగుతుంది

ఢిల్లీ ప్రదర్శన

నిరుద్యోగం ప్రజాతంత్ర హక్కుల సమస్యలపై నవంబరు 28న పార్లమెంటుకు ఢిల్లీలో 10 లక్షల సంతకాలతో మెమొరాండం సమర్పించ బడుతుంది ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగే ప్రదర్శనలో దేశమంతటి నుండి వచ్చిన 50 వేల మంది పాల్గొంటారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ఎన్ రాజశేఖరరెడ్డి సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై నివేదిక యిచ్చారు రాష్ట్ర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ రామకృష్ణారెడ్డి నివేదిక సమర్పించి భవిష్యత్ ఉద్యమాలను వివరించారు

చర్చల్లో 14 జిల్లాలనుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు ఆగస్టు 2 న ఢిల్లీలో జరిగిన యువజన, విద్యార్థి జాతీయ సదస్సు విశేషాలను శ్రీ స్టాలిన్‌బాబు వివరించారు

యువజనుల పేదల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు జరపాలని శ్రీ సుధాకర్ ప్రసంగించిన అనంతరం సమావేశం ముగిసింది.

రాయలసీమ, తెలంగాణాలలో ఇప్పటికీ వరినాట్లు పడనిస్థితి: అనిశ్చితంగావున్న మెట్టపంటలు

వ్యవసాయమంత్రి పత్రికాగోష్ఠి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు ఆగస్టు 9

రాయలసీమ అంతటా ఈ సంవత్సరము ఇప్పటివరకూ చెరువులలో నీరు రాలేదనీ, తెలంగాణా అంతటాకూడా వర్షాభావం ఏర్పడి వున్నదని వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు నేడు ఇక్కడ పత్రికా గోష్టిలో చెప్పారు.

అయితే మెట్ట పంటలకు ఇంకా ఈనెల చివరి వరకూ అవకాశం వున్నదని, ఈ లోగా వర్షాలు పడితే పంటలు బాగానే వుంటాయన్నారు. నార్లు కొంత ముదిరి నప్పటికీ దీర్ఘకాల వరి పంటల విషయంలో నాటు ఒత్తుగా వేసి, ఎరువులు హెచ్చుగా వేస్తే వ్యవసాయం తగ్గకుండా మామూలుగానే వుంటుందని వ్యవసాయ నిపుణులు చెప్పారన్నారు.

స్వల్పకాలిక వరికి మాత్రం నార్లు ముదిరిపోతే తిరిగి నారు పోయాల్సి వుంటుందని ఈ నెలాఖరు లోగా వర్షాలు కురియకపోతే వారు వేరే పంటలు వేసికో దానికి లేదా మళ్ళీ నార్లు పోసుకోవ డానికి వీలుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. అన్ని జిల్లాలలో విత్తనాలు వున్నాయన్నారు. వర్షాలు తక్కువ పడితే వరిపంటసాగు సాధారణంగా తగ్గుతోందని అన్నారు.

తనకు అందిన సమాచారం ప్రకారం ఖమ్మం నల్గొండ వరంగల్ తదితర జిల్లాలు, తెలంగాణా అంతటాకూడా మెట్ట ప్రాంతాలలో వర్షాలు చాలా తక్కువగా వున్నాయని రాయలసీమ చెరువులలో అసలే నీరు రాలేదని మంత్రి అన్నారు. డెల్టా ప్రాంతాలలో మటుకు పరిస్థితి బాగానే వుందన్నారు. ఏమైనా ఈ నెలాఖరి వరకు చూసే తప్ప ఇప్పుడేమీ చెప్పలేమన్నారు.

ఎలుకల నిర్మూలనకై కేంద్ర సాయానికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 9

రాష్ట్రంలో ఎలుకల బెడద నివారణకు ముమ్మర పథకాన్ని అమలు జరిపే నిమిత్తం కేంద్రాన్ని రు. 1 కోటి సహాయాన్ని రాష్ట్రం అర్థించినట్లు వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు పత్రికా గోష్టిలో చెప్పారు కేంద్రం ఎంత సహాయాన్నిస్తే అందులో నాలుగవ వంతును రాష్ట్ర ప్రభుత్వం యిస్తుందని ఆయన చెప్పారు.

మన రాష్ట్రంలో ఎలుకల వల్ల తరుణం లోనే పైరుకు నష్టం కలిగించటం ఎప్పుడూ లేదని ఈ ఏడు [illegible] ఆయన అన్నారు. రెండవ పంటకు నష్టం చేయడం ఈ ఏడు జరుగుతున్న దన్నారు.

ఎలుకలను మొత్తంగా నిర్మూలించే ముమ్మర కార్యక్రమంలో రైతు అంతా ఒక్కుమ్మడిగా దిగి ప్రభుత్వానికి సహకరించాలన్నారు. అన్ని పొలాలలోను, బంజర్లు, రోడ్ ప్రక్కన ఖాళీస్థలాలు ఇళ్లు, అన్నింటిలోనూ ఒకేసారి ఎలుకల నిర్మూలన కార్యక్రమం అమలు జరపకపోతే ఫలితాలు వుండవన్నారు. తూర్పు గోదావరి, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో ముఖ్యంగా ఎలుకల బెడద హెచ్చుగా వుందన్నారు.

పత్రికాగోష్టిలో పాల్గొన్న వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన నిపుణుడు డాక్టర్ కృపమూర్తి ఎలుకలను నిర్మూలించేందుకు శాస్త్రీయమయిన పద్ధతులను వివరించారు.

కలెక్టర్లకు ఆదేశాలు

పంచాయతీరాజ్ సిబ్బందిని యితర యంత్రాంగాన్ని మొత్తం కదిలించి ఈ ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని తీవ్రంగా అమలు పరచాల్సిందిగా కలెక్టర్లకు ఆదేశాలిచ్చినట్లు మంత్రి శ్రీ చొక్కారావు చెప్పారు. కోస్తా జిల్లాలలో ఒక్కొక్కదానికి రు. 25 వేలు చొప్పున నిధులు విడుదలచేశారు.

ఎలుకల నిర్మూలనకు అవసరమయ్యే మందులను వుచితంగా సరఫరా చేస్తున్నారు. సంఘ సభ్యులలో కూడా గ్రామాలలో రైతులకు శిక్షణ యిస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో హైస్కూలు, కాలేజీ విద్యార్థులు అందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేటట్లు చేస్తున్నారు.

నిజామాబాద్‌లో 5 వేల గీత కార్మికుల ప్రదర్శన

మద్య నిషేధ ప్రతిపాదన విరమణకై డిమాండ్

నిజామాబాద్, ఆగస్టు 9

మద్య నిషేధం అమలుజరపాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సుమారు 5 వేల మంది గీత కార్మికులు నిన్న యిక్కడ ప్రదర్శన జరిపారు.

రాష్ట్ర గీతపనివారల సంఘ అధ్యక్షుడు శ్రీ బి ధర్మభిక్షం, కార్యదర్శి శ్రీ డి మల్లయ్య, జిల్లాగీత పనివారల సంఘ నాయకులు శ్రీ కె. రాజగౌడ్, రాష్ట్ర కల్లుకాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ టి బాలగౌడ్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ వేమూరి బాలయ్య శ్రీ రాంపూర్ గంగాధర్‌గౌడ్ ప్రభృతులు ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

మద్యనిషేధ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతూ జిల్లాకలెక్టర్ శ్రీఆనంద్ కుమార్‌కు మెమొరాండం సమర్పించారు ఈ డిమాండ్లను ప్రభుత్వదృష్టికి తీసుకు వెళ్తానని జిల్లాకలెక్టర్ హామి యిచ్చారు.

అనంతరం శ్రీ కె రాజగౌడ్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ బి ధర్మభిక్షం ప్రసంగిస్తూ మద్యనిషేధం అమలువల్ల గీతకార్మికులకు కలిగే నష్టాలను వివరిస్తూ ఈ విషయంలో ప్రధానమంత్రికి సమర్పించనున్న మెమొరాండంపై ఎక్కువగా సంతకాలు సేకరించాలని కోరారు కామారెడ్డి శాసనసభ్యులు శ్రీ సత్యనారాయణ, బి, బాలగౌడ్, గంగాగౌడ్, రాజేశ్వరగౌడ్‌లు ప్రసంగించారు. శ్రీ రాంపూర్ గంగాధరగౌడ్ స్వాగతం చెప్పారు. బహిరంగసభలో కల్లు కంట్రాక్టర్లు గీత కార్మికుల సహాయ సంఘాల సభ్యులు గీత కార్మికులు హాజరయ్యారు. శ్రీ సిదపూర్ పెదనర్సగౌడ్ వందన సమర్పణ చేశారు. (వి. వి)

బ్రహ్మానందరెడ్డి సభ భగ్నానికి కాంగ్రెసులోని ఒక వర్గం యత్నం

పలువురు పార్లమెంటు సభ్యుల తీవ్ర ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగించవలసిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశానికి అంతరాయం కలిగించేందుకు కొందరు వ్యక్తులు చేసిన ప్రయత్నాలను పలువురు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు నిన్న ఖండించారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరికి నాయకత్వం వహించారని, అధిక సంఖ్యలో హాజరయిన పార్టీ కార్యకర్తల నుద్దేశించి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగించకుండా చేసేందుకు మైక్రోఫోన్‌ను లాగివేయటం జరిగిందని వారొక ప్రకటనలో తెలియచేశారు.

ఈ వ్యక్తులు తమంతట వారుగా సమావేశాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేసి వుండరు ఈ ఘటనపై పార్టీ కేంద్ర నాయకత్వం విచారణ జరిపించి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఇందుకు బాధ్యులయిన వారిని శిక్షించాలి." కాంగ్రెసు సంస్థను హస్తగతం చేసుకునేందుకు జరిగే యీ యత్నాలు తిరిగి వారికే ఎదురుకొట్టడం జరుగుతుందని వారా ప్రకటనలో పేర్కొన్నారు

ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో శ్రీయుతులు కె. పి. ఉన్నికృష్ణన్, వాయలార్ రవి. కొమ్మారెడ్డి సూర్యనారాయణ, డి. పుల్లయ్య, పి. రాజగోపాలనాయుడు, జగన్నాధరావు, జి. యస్. మిశ్రా, యస్. ఆర్. మీర్ధా, ఆర్ కె. మిశ్రా, కె.లక్కప్ప వున్నారు.

రాజీనామాకు మరో కర్నాటక మంత్రి సుముఖత

న్యూఢిల్లీ, ఆగస్టు 9

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సు సహచరులు సీనియర్ క్యాబినెట్ మంత్రి శ్రీ మల్లికార్జునస్వామి రాజీనామాకు అనుమతించవలసిందిగా కాంగ్రెసు అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశారని కర్నాటక రాష్ట్ర వర్గాలు నిన్న యిక్కడ తెలిపాయి.

ఇటీవల కర్నాటక మంత్రివర్గం పునర్ వ్యవస్థీకరించిన సందర్భంగా శ్రీ స్వామిని పి డబ్ల్యు డి. శాఖ నుండి విద్యా శాఖకు బదిలీ చేశారు శ్రీ స్వామి స్వయంగానే తన రాజీనామా పత్రాన్ని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి అందచేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి

విజయవాడలో రిక్షా కార్మికుల సమ్మె: ముఠా కార్మికులకు సంఘీభావంగా

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 9

ముఠా కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ పట్టణంలోని రిక్షా కార్మికులు నేడు సమ్మెచేశారు.

రిక్షా వర్కర్స్ యూనియన్ సైకిల్ రిక్షా వర్కర్స్ యూనియన్‌లకు చెందిన కార్మికులు అందరూ నూటికి నూరు శాతం సమ్మెలో పాల్గొన్నారు. పాతబస్తీలో, కొత్తబస్తీలో ప్రజా రాకపోకలు పూర్తిగా బందయ్యాయి

రిక్షా సెంటర్లలో, గ్యారేజ్‌లవద్ద కార్మికులులేని రిక్షాలు బారులుతీర్చి వున్నాయి.

వర్తకుల హర్తాళ్ బెదిరింపు

నేటి సాయంత్రం లోగా సమస్యపరిష్కారం కాకపోతే కార్మికుల చేయు దౌర్జన్య చర్యలకు నిరసనగా బుధవారం నాడు పూర్తి హర్తాళ్ చేయాలని విజయవాడ వాణిజ్య మండలి ఆధ్వర్యాన ఈనెల 6 వ తేదీన జరిగిన వర్తక సంఘముల ప్రతినిధుల విస్తృత సమావేశం నిర్ణయించింది

సమావేశానికి శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు అధ్యక్షతవహించారు కార్మికులు అనేకవిధాలుగా కవ్వింపు చర్యలకు పూనుకుంటున్నారని సమావేశం ఆరోపించింది.

శాల్యూట్-5 కార్యక్రమాలు ముగింపు

మాస్కో, ఆగస్టు 9

భూమి కక్ష్యలో ప్రదక్షిణ చేస్తున్న సోవియట్ అంతరిక్ష వేదిక శాల్యూట్.5 విజయవంతంగా నిన్న తన కార్యక్రమాలను ముగించిందని మాస్కో రేడియో తెలిపింది

అది అంతరిక్షం నుండి భూమి వాతావరణంలో పశ్చిమ పసిఫిక్ ప్రాంతాలలో ప్రవేశించి "అంతర్థానమైంది, అని తెలియజేసింది,"

శాల్యూట్ – 5 భూమిచుట్టు 6 630 ప్రదక్షిణలు చేసింది సోయుజ్‌లో దానిని 1976 జులైలో చేరుకున్న వ్యోమగాములు బోరిస్ వోల్యానోవ్, విటాలిజోలొబోవ్‌లు అందులో 48 గంటలు గడిపారు 1977 ఫిబ్రవరిలో విక్టర్ గోర్బట్కో, యూరిగ్లాజ్‌కోవ్‌లు అందులో రెండు వారాలు గడిపారు.

భుట్టో అనుకూలురపై బాష్పవాయు ప్రయోగం

లాహోర్, ఆగస్టు 9

పాక్ మాజీ ప్రధాని జడ్ ఎ భుట్టోను ఆహ్వానించేందుకు యిక్కడి విమానాశ్రయం వద్ద నిన్న రాత్రి గుమికూడిన వేలాదిమంది ప్రజలను పోలీసులు బాష్ప వాయువు ప్రయోగించి చెదర గొట్టారు

ముల్తాన్ నుండి యిక్కడికి చేరుకోగానే వెంటనే ఆయనను సైనిక కారులో [illegible] తరలించారు

ప్రజలు తండోప తండాలుగా గుమికూడటాన్ని నివారించేందుకు విమానాలలో ప్రయాణం చేయాలని రాజకీయ నాయకులను సైనిక పాలకులు కోరారు.

భుట్టో రాకకు పూర్వమే విమానాశ్రయానికి దారితీసే రోడ్లపై బాష్ప వాయువు మేఘాలు అవరించి వున్నాయి. రోడ్లన్నీ రాళ్ళు రప్పలతో నిండివున్నాయి ఆడపోట్ల ప్రజలను పోలీసులు చెదరగొట్టారు విమానాశ్రయంవద్ద 3000 మందిని చెదరగొట్టగా వారు నగరంలోని ప్రాంతాలకు చేరుకున్నారు

తుర్ రాజీనామా ఉపసంహరణ

న్యూఢిల్లీ ఆగస్టు 9

అకాలీదళ్ అధ్యక్ష పదవికి శ్రీ జతేదార్ మోహన్‌సింగ్ తుర్ చేసిన రాజీనామాను నిన్న ఉపసంహరించు కున్నారు.

పలువురు ప్రముఖులు చేసిన అభ్యర్థన మేరకు అధ్యక్ష పదవికి తాను చేసిన రాజీనామాను ఉపసంహరించు కుంటున్నట్లు శ్రీ జతేదార్ ప్రకటించారు.

విశాలాంధ్ర

1977 ఆగస్టు 10 బుధవారం

బహుళజాతి కార్పొరేషన్‌ల దోపిడీకి ప్రత్యక్ష నిదర్శనం

వర్థమాన దేశాల ఆర్థిక రంగ మూల్గులను పెట్టుబడిదారీ దేశాలు, వాటి అండదండలున్న బహుళజాతి కార్పొరేషన్‌లు ఎలా పీల్చి పిప్పిచేస్తాయో, స్వదేశ పరిశ్రమల ప్రగతికి ఎలాంటి ప్రతిబంధకంగా తయారవుతాయో ప్రబల నిదర్శనం - ప్రత్యక్ష నిదర్శనం భారత దేశంలో గత 25 సంవత్సరాలుగా దోపిడీ కొనసాగించిన కోకా-కోలా కంపెనీ కేవలం [illegible] లక్షల రూపాయల పెట్టుబడితో ప్రారంభించిన యీ కంపెనీ 1958-74 కాలంనాటికే దాదాపు 7 కోట్ల రూపాయల విదేశీమారకద్రవ్యం తరలించుకు వెళ్ళింది. ఇంకా [illegible]కోట్ల రూపాయల విలువచేసే విదేశీ మారక [illegible] అని బేరసారాలాడుతున్నది గత 30 సంవత్సరాల [illegible] పాలన పుణ్యమాలని యిలాంటి దుస్థితి సంభవించింది. [illegible]లో ఆమోదించిన పారిశ్రామిక తీర్మానానికి వ్యతిరేకంగా [illegible]జాతి కార్పొరేషన్ల ప్రవేశానికి కాంగ్రెస్ ప్రభుత్వం [illegible]చింది. ఈ క్రమం కర్ణాటక రాష్ట్రంలోని కుద్రేముఖ్ వరకు కొనసాగింది. గుత్తపెట్టుబడిదారులకు, యితర [illegible] వర్గాలకు రాయితీలమీద రాయితీలు ప్రకటించడం, బహుళజాతి కంపెనీలకు సాదర సత్కారాలతో స్వాగతాలు పల్కడం వంటి దేశ ప్రయోజన వ్యతిరేక చర్యలు చివరకు ఎలాంటి దుష్పరిణామాలను కలిగించాయో, చివరకు అధికారం కోల్పోవడానికి గూడా ఎలా 'దోహద' పడ్డాయో అందరికీ తెలిసిందే.

ఈనాడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన జనతాపార్టీ కూడా ఫక్తు కాంగ్రెస్ అడుగుజాడల్లోనే నడుస్తున్నది. చెప్పేదొకటి చేసేదొకటిగా తయారయ్యాయి జనతాపార్టీ విధానాలు. పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్, ఉక్కు-గనుల మంత్రి శ్రీ బిజూపట్నాయక్ ప్రభృతులు ధోరణి యిలాగే వున్నది 1956 పారిశ్రామిక తీర్మానాన్ని ఏ మాత్రం ఉల్లంఘించబోమని చెబుతూనే విదేశీ గుత్తపెట్టుబడుదారులకు, బహుళజాతి కార్పొరేషన్‌లకు ఆహ్వానాలు పంపుతున్నారు. భారతదేశంలో నెలకొల్పనున్న మూడు ఉక్కు ఫ్యాక్టరీలకు పెట్టుబడి పెట్టవలసిందిగా బహుళజాతి కార్పొరేషన్‌లను అభ్యర్థిస్తున్నాడు [illegible]పట్నాయక్. పూర్వం కాంగ్రెస్ ప్రభుత్వం కుద్రేముఖ్ ని[illegible]ణంలో ఇరాన్ వంటి దేశాలకు భాగస్వామ్యం [illegible] యిప్పుడు మేమిస్తే ఏం కొంపలు మునుగుతాయన్నది యీ మంత్రివర్యుని వాదన సోషలిస్టుదేశమైన సోవియట్ యూనియన్ విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడం లేదా విదేశీ కంపెనీలతో సహకరించి ప్రాజెక్టులునిర్మించుకోవడంలేదా అని జార్జి ఫెర్నాండెజ్ ప్రశ్నిస్తున్నారు.

ఇవన్నీ ప్రజల్ని తప్పుతోవ పట్టించడానికే తప్ప మరొకందుకు కాదు. దోపిడీ అన్నది లేకుండా, స్వయం సమృద్ధి స్వావలంబన, సమగ్రాభివృద్ధి ప్రాతిపదికగల సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ ఎక్కడ విదేశీ సహకారాన్నిగానీ, సాంకేతిక పరిజ్ఞానాన్నిగానీ తన సంపూర్ణ ఆర్థిక వ్యవస్థలో ముక్కుపెట్టనీయని సోషలిస్టు ఆర్థిక వ్యవస్థతో భారతదేశంలాంటి వర్థమాన దేశాలు అనుసరించే పెట్టుబడిదారీ అభివృద్ధిపంథా పోటీయా? ఏనుగుల్ని మ్రింగి వెళ్ళకాయగల గుత్తపెట్టుబడుల ప్రమాదాన్ని గమనించకపోవడం అంటే యిదే చాపక్రింద నీరులా ప్రవేశించి పలుదేశాల ప్రజాస్వామ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని రక్తపు టేరుల్లో ముంచిన యీ బహుళజాతి కంపెనీల నీతిబాహ్య చర్యలకు యింకా చిలీ, బంగ్లాదేశ్ వగైరా దేశాలు ప్రత్యక్ష నిదర్శనాలన్న విషయం మరచిపోవడం ప్రమాదకరమైన ధోరణి. విదేశీ గుత్తపెట్టుబడులకు, బహుళజాతి కంపెనీలకు ద్వారాలు తెరిచేందుకు సిద్ధంగా వున్నవారే యీ కుంటిసాకులు చెప్పగలరు.

భారత స్వాతంత్ర్య వార్షికోత్సవం: కర్తవ్యాలు

శ్రీ చండ్ర రాజేశ్వరరావు
(భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి)

ప్రస్తుత దేశ స్వాతంత్ర్యం ముప్పయవ వార్షికోత్సవం మనకు చాలా పవిత్రమైన గర్వకారణమైన సందర్భం మన మాతృభూమికి స్వేచ్ఛ కల్పించే లక్ష్య సాధన సందర్భంగా ప్రాణాలర్పించిన అమర వీరులకు మనం ఈ సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తాం.

భారత స్వేచ్ఛా పోరాట చరిత్ర సుదీర్ఘమైనది. అది 1857 స్వాతంత్ర్య యుద్ధంతో ప్రారంభమైంది. దానిని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అత్యంత పాశవికంగా అణచివేశారు. అనంతరం పూజ్య బాపూజీ నాయకత్వాన భారత జాతీయ కాంగ్రెసు ఆధ్వర్యాన దేశం నాలుగు చెరగులా సత్యాగ్రహోద్యమాలు ప్రజ్వరిల్లాయి. అలాగే కార్మికుల కర్షకుల సమరశీల సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు, టెరరిస్టులని పేరుపడిన జాతీయ విప్లవకారుల కార్యాచరణ, సంస్థానాధీశులకు వ్యతిరేకంగా ఆయా ప్రజల పోరాటాలు, గిరిజనుల తిరుగుబాట్లు మన ప్రజానీకంలోని ఇతర విభాగాల ఉద్యమాలు కూడా ప్రజ్వరిల్లాయి.

ఇవన్నీ రెండవ ప్రపంచ యుద్ధానంతరంనాటికి విప్లవ ప్రజావెల్లువగా పరాకాష్ఠ చెందాయి. యీ వెల్లువ దేశం యావత్తునూ ముంచివేసింది. ఐ ఎన్. ఏ. ఖైదీల విడుదలకోసం సమరశీల ప్రదర్శనలు, చరిత్రాత్మకమైన రాయల్ ఇండియన్ నేవీ [ఆర్ ఐ ఎన్.] తిరుగుబాటు, ఆర్ ఐ ఎన్. దళాల తిరుగుబాటు బలపరుస్తూ బొంబాయి కార్మికుల సాధారణ సమ్మె; సాయుధ దళాల్లోని ఇతర విభాగాలచే ఉత్తరువుల ఉల్లంఘనలు; రైల్వే, తపాలా కార్మికులు ప్రతిపాదించిన జాతీయ స్థాయి రాజకీయ సమ్మెలు; సంస్థానాధీశుల ప్రాంతాల్లోని ప్రజల తిరుగుబాట్లు, ఇతరేతర పోరాటాలు దేశాన్ని ముంచెత్తాయి. ఇతర సామ్రాజ్యవాదులకంటే బ్రిటిషు సామ్రాజ్యవాదులు తెలివిమంతులు కాబట్టి తమకిక్కడ నూకలు చెల్లాయని వారుగ్రహించారు. తగిన సమయంలో నిష్క్రమించకపోతే తమను తన్ని తగలేస్తారని వారు గ్రహించారు

వారు దేశాన్ని విభజించి అటు భారత జాతీయ కాంగ్రెసుకు ఇటు ముస్లింలీగ్‌కు రాజకీయ అధికారాన్ని అందచేశారు దాంతో దేశాన్ని మత కల్లోల పంకిలంలో ముంచినట్లయింది కొందరు తరచుగా అంటున్నట్లు, ఈ దేశ స్వాతంత్ర్యం అంత శాంతియుతంగా ఏమీ సాధించబడలేదు.

మన దేశంలో స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించింది కాంగ్రెసు అనడం నిస్సందేహం. అయితే అందులో అనేక ఇతర స్రవంతులు అంటే గదర్ ఉద్యమం, కమ్యూనిస్టులు, విప్లవ జాతీయవాదులు, ["టెర్రరిస్టులు"] నేతాజీ సుభాష్‌బోస్‌గారి ఐ. ఎన్. ఏ. సోషలిస్టులు లాటి ప్రవంతులు వున్నాయి.

ఈ సందర్భంగా, మన స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టు ఉద్యమం పాత్ర గురించి క్లుప్తంగా చెప్పడం అసంగతమేమీ కాదు

స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర

1920 పా॥ శాసనోల్లంఘనం ఉపసంహరణ అనంతరం. ప్రపంచాన్ని కుదిపి వేసిన అక్టోబరు మహా సోషలిస్టు విప్లవ విజయం అనంతరం మన దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం ఆవిర్భవించింది. భారత కమ్యూనిస్టు ఉద్యమ ఆద్యులు ఇచ్చిన ఉత్తేజంతో కామ్రేడ్స్ ఎస్ ఏ డాంగే, సింగారవేలు చెట్టియార్, ఎస్ వి ఘాటే ముజఫర్ అహ్మద్, సోహన్‌సింగ్ జోష్ తదితరులు కమ్యూనిస్టు గ్రూపులు ఏర్పాటు చేసి సంపూర్ణ స్వాతంత్ర్యం-సోషలిజం ప్రజా విప్లవం ద్వారా దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలన అంతం వగైరా భావాలను వ్యాప్తి చేశారు. వారు కార్మికులను కర్షకులను, శ్రామిక జనాలలోని ఇతర విభాగాలను కూడా సంఘటితం చేసి వారి డిమాండ్ల కోసం పోరాడారు తమ సంఘాలను సామ్రాజ్య వ్యతిరేక పోరాట పరిధిలోకి తేవడానికి కృషి చేశారు. అదే సమయంలో వారు కాంగ్రెసు లోపల కూడా కృషి చేశారు: కాంగ్రెసుకు సమరశీల ప్రజాతంత్ర దృక్పథం ఇవ్వడానికివారు చేయని యత్నమంటూ లేదు. వివిధ కమ్యూనిస్టు గ్రూపులను ఏకంచేసి 1925 లో భారత కమ్యూనిస్టుపార్టీని సంస్థాపించారు 1925 డిసెంబరులో కాన్పూర్‌లో ప్రథమ కమ్యూనిస్టు సమావేశం జరిగింది.

కమ్యూనిస్టు ఉద్యమం తమకు అత్యంత ప్రమాదకరమైన శత్రువని బ్రిటిషు సామ్రాజ్యవాదులు పరిగణించారు కాబట్టి మనదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం పుట్టింది లగాయతు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దమన కాండను ఎదుర్కోవలసి వచ్చింది వారు కమ్యూనిస్టు ఉద్యమాన్ని మొగ్గలోనే తుంచివేసే ఉద్దేశంతో అనేక కుట్ర కేసులు బనాయించారు. పెషావర్ కుట్రకేసు (1920) కాన్పూర్ కుట్రకేసు (1923) మీరట్ కుట్రకేసు (1929) లో బనాయించారు ఈ కమ్యూనిస్టు ఉద్యమ ఆద్యులకు కఠిన శిక్షలు విధించారు. వారిని జైళ్ళలో మగ్గిపోయేలా చేశారు.

అయితే వారు అన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని కమ్యూనిస్టు ఉద్యమాన్ని మును ముందుకు నడిపించారు.

అప్పటి నుంచి కమ్యూనిస్టు ఉద్యమం దేశంలోని వివిధ ప్రగతిశీల రాజకీయ స్రవంతులకు చెందిన సుప్రసిద్ధ విప్లవకారులను తన పరిధిలోకి ఆకర్షించింది. భారత జాతీయ కాంగ్రెస్, గదర్ పార్టీ, హిజ్రతీస్, టెర్రరిస్టు విప్లవోద్యమం, అకాలీ ఉద్యమం వగైరా స్రవంతులలోని విప్లవకారులను కమ్యూనిస్టు ఉద్యమం ఆకర్షించింది. అకాలీ ఉద్యమం అప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగాను, గురుద్వారాలపై పట్టు కలిగిన ఫ్యూడల్ మహంతులకు వ్యతిరేకంగాను పోరాడుతూ వుండింది

సంపూర్ణ స్వాతంత్ర్య నినాదం కమ్యూనిస్టులదే

మన దేశ లక్ష్యం సంపూర్ణ స్వాతంత్ర్యమే అన్న అంశాన్ని లేవనెత్తింది మన పార్టీయే ఇది నిజానికి గర్వించ దగిన వాస్తవం ఆ తర్వాత 1929లో లాహోర్ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ దానిని ఆమోదించింది స్వాతంత్ర్య లక్ష్యానికి రక్తం మాంసపుష్టి చేకూర్చడానికి స్వాతంత్ర్యపోరాటంలో శ్రమజీవులు పాల్గొనేలా చేయడానికి మనపార్టీ సర్వ సమగ్ర ప్రజాతంత్ర కార్యక్రమాన్ని ముందుంచింది. కొన్ని సందర్భాలలో సాధారణ జాతీయ ప్రవంతికి వెలుపల మనం కొన్ని పోరాటాలను నడపవలసివచ్చిన మాటవాస్తవమే అయినా, మనదేశ స్వాతంత్ర్య పోరాటంలో మన పార్టీ ప్రముఖ పాత్ర నిర్వహించింది దేశ స్వాతంత్ర్య లక్ష్య సాధనలో వందలాది కమ్యూనిస్టులు తమ ప్రాణాలొడ్డారు.

స్వాతంత్ర్యానికి ముందు 1946 ప్రాంతంలో సాగిన ప్రజా విప్లవ వెల్లువలో మన పార్టీ క్రియాశీలమైన పాత్ర నిర్వర్తించింది. అంటే ఆర్. ఐ ఎన్ దళాల తిరుగుబాటుకు తోడ్పాటుగా జరిగిన ఉద్యమాల్లోనూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కోర్టు విచారణను ఎదుర్కొంటున్న ఐ ఎన్. ఏ వీరులకు తోడ్పాటుగా జరిగిన ఉద్యమాలలోనూ తపాలా ఉద్యోగుల అఖిలభారత స్థాయి సమ్మెలోనూ, అఖిల భారత స్థాయిలో రైల్వే కార్మికులచే సమ్మె జరిపించడానికి చేసిన సన్నాహాలు వగైరాలలో మన పార్టీ క్రియాశీల పాత్ర నిర్వర్తించింది.

తెలంగాణా (మునుపటి హైదరాబాద్ సంస్థానం) తిరువాన్కూర్, కొచ్చిన్, డెంకనాల్, తాల్చేరు, తదితర మాజీ సంస్థానాల్లో జరిగిన వీరోచిత పోరాటాలకు నాయకత్వం వహించి ఆ ప్రాంతాల్లోని పచ్చి ఫ్యూడల్ నిరంకుశ ప్రభుత్వాలను అంతం చేయడంలో మన పార్టీ నిర్వర్తించిన ప్రధాన పాత్ర గర్వకారణమైంది. ఈ పోరాటాల్లో వేలాది మంది కమ్యూనిస్టులు ప్రాణాలొడ్డి అమరవీరులయ్యారు తద్వారా, అంతకు మునుపు మొండిగా వున్న సంస్థానాధీశులు ప్రజా సంకల్పం ముందు తల వొంచేట్లుగా చేయడంలోనూ, దేశాన్ని ఐక్యం చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్రలను భగ్నం చేయడంలోనూ కూడా మనం ప్రముఖ పాత్ర నిర్వర్తించాం

స్వాతంత్ర్యానంతరం పార్టీ కృషి

సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాల సహాయ సహకారాలతో స్వావలంబన ఆర్థిక వ్యవస్థద్వారా దేశ స్వాతంత్ర్యాన్ని పదిలపరచడానికిస్వాతంత్ర్యానంతరం మన పార్టీ ఎంతో కృషి చేసింది అలాగే శ్రమ జీవుల ప్రయోజనాలను కాపాడడానికి, వారి జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి, సోషలిజంకు దారితీసే సర్వసమగ్ర ప్రజాస్వామ్యపంథాలో దేశం పయనించడంలోనూ మన పార్టీ ఎంతో కృషి చేసింది

జాతి అంగీకరించిన పారిశ్రామికీకరణ, ఆర్థిక స్వావలంబన, ప్రజాసంక్షేమం. వ్యవసాయ సంస్కరణలు, సామ్రాజ్య వ్యతిరేక అలీన విధానం వగైరా విధానాలు ఒక రూపం తీసుకొని అభివృద్ధి చెందడంలోనూ ప్రపంచ శాంతి పరిరక్షణలోనూ సోషలిస్టు దేశాలు తదితర ప్రగతిశీల ప్రజాస్వామ్య ప్రభుత్వాలతోనూ మైత్రి పెంపొందింప చేయడంలోనూ మన పార్టీ ప్రముఖ పాత్ర నిర్వర్తించింది.

జాతి అంగీకరించిన విధానాలను, లక్ష్యాలను తిరగతోడడానికి సామ్రాజ్య వాదులు, ప్రతీపశక్తులు పన్నిన కుట్రలకు వ్యతిరేకంగా పోరాడటంలో మన పార్టీ ప్రధాన పాత్ర నిర్వహించింది

దేశ సమగ్రత, సమైక్యతా పరిరక్షకోసం మన పార్టీ ప్రాంతీయ దురభిమాన శక్తులకు మత తత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడింది.

గత మూడు దశాబ్దాలలో సాధించిన విజయాలు, ఎదుర్కొన్న వైఫల్యాలను గురించి చెప్పవలసి వస్తే విజయాలు, వైఫల్యాలు రెండూ వున్నాయనక తప్పదు.

సోషలిస్టుదేశాల అమూల్య సహాయం

మనదేశం సాధించిన మొట్టమొదటి విజయం భారీ, కీలక పరిశ్రమల అభివృద్ధి. సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాలు అందచేసిన నిర్నిబంధ సహాయంవల్ల భారీపరిశ్రమలు దేశాన్ని స్వావలంబన పంథాలో పెట్టాయి. భిలాయ్, బొకారో ఉక్కు కర్మాగారాలు, రాంచీ హెవీ ఇంజనీరింగ్ సముదాయం హరిద్వార్ భోపాల్, హైదరాబాద్‌లలోని హెవీ ఎలెక్ట్రికల్ ప్రాజెక్టులు, ఇంకా ఇతరకీలక పరిశ్రమలు. ఇవన్నీ మన దేశానికే గర్వకారణాలు.

స్వాతంత్ర్యానంతరం మన సాంకేతిక విజ్ఞానం. కూడా గణనీయంగా వృద్ధిచెందింది శాస్త్రవేత్తల సాంకేతిక నిపుణుల సంఖ్యలో మనదేశం మొత్తం ప్రపంచంలోనే మూడవ స్థానం ఆక్రమిస్తుండడం మనకు గర్వ కారణం

అయితే మిశ్రమ ఆర్థిక విధానం విధంలో పెట్టుబడిదారీ వ్యవస్థ పరిధిలోనే ఈ పారిశ్రామికాభివృద్ధి జరిగింది. అందువల్ల ప్రభుత్వరంగంతో పాటు ప్రైవేట్ గుత్త పెట్టుబడిదార్లు కూడా పెద్దయెత్తున అభివృద్ధి చెందారు. ఇది దేశ ఆర్థిక, రాజకీయ జీవనానికే ప్రమాదకరం

సోషలిస్టు దేశాలతో ఆర్థిక సంబంధాలు కొనసాగింది నప్పటికి మనదేశం ఇప్పటికీ ప్రపంచ పెట్టుబడిదార్య వ్యవస్థతోనే ముడిపడివుంది మనదేశాన్ని సామ్రాజ్యవాదులు ఏదో ఒక రూపంలో దోచుకోవడం కొనసాగుతూనేవుంది.

జమీందారీ విధానం, జాగీర్దారీ విధానం లాంటి మొరటు ఫ్యూడల్ స్వరూపాలు రద్దయిన మాట వాస్తవమే అయినా, వాటి స్థానంలో పెట్టుబడిదారీ విధాన వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి భూమిలేని పేదలకు భూమి ఇవ్వడం జరగలేదు.

అందువల్ల పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధి ప్రయోజనాలనుఎక్కువగా స్వార్థపర వర్గాలు కాజేశాయి. హీనమైనపేదరికం, పెరుగుతున్న నిరుద్యోగం, ఆకాశాన్నంటుతున్న ధరలు. ఈమూడు యిబ్బందులు ప్రజలను బాధపెడుతూనే వున్నాయి పేదరికం స్థాయికి దిగువన మన దేశంలోని 40 శాతం ప్రజలున్నారని గత ప్రభుత్వం స్వయంగా అంగీకరించింది నిరుద్యోగుల జాబితాలో నమోదు చేసుకున్న కోటికిపైగా మందిలో పట్టా ధికులు 30 లక్షలు వున్నారు అరకొర జీతాలు పొందే వారిమాట అటుంచి నిరుద్యోగులు ఎంతమంది వున్నారనే తగిన అంచనా లభ్యం కావడంలేదు అదేపనిగా పెరుగుతున్న ధరలు పడిపోతున్న శ్రామిక ప్రజల జీవన ప్రమాణాలను నేరుగా చెప్పవలసిన అవసరంలేదు.

ఒకవైపు పలు వర్ధమాన దేశాలలో సామ్రాజ్యవాద అనుకూల సైనిక, నిరంకుశ ప్రభుత్వాలు ఏర్పాటు కాగా, మన దేశంలో గత 30 సంవత్సరాల నుండి స్వాతంత్ర్యం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పరిరక్షించబడటం, మన జాతి సాధించిన నటువంటి చెప్పుకోదగిన రెండో విషయం. పెద్ద సంఖ్యలో నిరక్షరాస్యులుగా వున్న భారత్‌లాంటి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పెంపొందదని సామ్రాజ్యవాదఅనుకూల పత్రికలు పదే పదే జోస్యం చెప్తూవచ్చాయి. సామ్రాజ్యవాదులతోడ్పాటుగల కాంగ్రెస్ బయట వున్న పచ్చి అభివృద్ధి నిరోధక శక్తులవల్ల ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదం ఏర్పడిన మాట వాస్తవమే తుదకు కాంగ్రెస్‌లోని అభివృద్ధి నిరోధక కుట్ర ముఠా మండి, ఇందిరాగాంధి

(మిగతా 3 వ పేజీలో)

లేఖలు

నెల గడచినా మార్కుల లిస్ట్ అందని స్థితి

మహాశయా!

నేను 1976 మార్చి నెలలో ఎస్ ఎస్ సి పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో ఒక్క సైన్సు తప్ప మిగిలిన సబ్జక్టులన్నీ పాస య్యాము. సైన్సును 1977 మార్చిలో పాసయ్యాము. నా స్వగ్రామము మక్కినవారిగూడెం కాగా నేను జీలుగుమిల్లిలో చదివియున్నాను, జులై నెల 13 నుండి జీలుగుమిల్లి హైస్కూలు హెడ్‌మాస్టరు గ్రామంలో లేని కారణంగా నేను మార్కుల లిస్టులు టి సి వగైరాలేవీ యింతవరకు తీసుకోలేకపోయాను. ఆయన బీరువాలో సదరు మార్కుల లిస్టులు వగైరాలు పెట్టి తాళంవేసి వెళ్ళాడు.

ఈ విషయమై జిల్లా యస్ యఫ్ అధ్యక్షులు శ్రీ హరనాథ్‌ను తీసుకుని ఏలూరు డి ఇ ఓ గార్ని 27.7 77 న కలువగా హెడ్‌మాస్టరు ఏలూరు కాన్ఫరెన్సుకు వచ్చారు ఇప్పటికి జీలుగుమిల్లి వచ్చి యుంటారు చూడండి లేనియెడల వారు టెలిగ్రాం యివ్వండి అని చెప్పారు.

మేము డి ఇ ఓ గారు చెప్పినటుగా చూశాం హెడ్‌మాస్టరు ఇంకనూ రాలేదు. డి ఇ ఓ గార్కి టెలిగ్రాం ఇచ్చాను కాని ఆయన రాలేదు నేను చింతలపూడి జూనియర్ కాలేజీలో చేరవలసియున్నది. అడ్మిషన్‌లకు ఆఖరు తేదీ 30 7 77 జీలుగుమిల్లి ఇన్‌చార్జి హెడ్‌మాస్టరు వ్రాసి యిచ్చిన కాగితము, డి ఇ ఓ.గారు వ్రాసి ఇచ్చిన కాగితము చింతలపూడి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్‌గారు చేర్చుకొనుటకు ఏ ఆధారం లేదని అయినా డి ఇ ఓ. వగైరాలు వ్రాసిఇచ్చిన కాగితములతో జరిగిన సంగతి తెల్పుతూ ఒక దరఖాస్తు వ్రాసి ఇస్తూ అడ్మిషన్ ఫారమ్ ఇవ్వండి, కాని, అప్పుడే రికార్డులో పేరు నమోదు చేయము అన్నారు. ఒకవారంలోపు సర్టిఫికెట్లు తీసుకురండి అన్నారు. (ఫీజులు కూడా కట్టాము) నా వలె/ఇంకనూ అనుగురు ప్రయివేటు విద్యార్థులు ఉన్నారు.

ఇటి అస్తవ్యస్త పరిస్థితులు హైస్కూళ్ళలో జరుగకుండా తగిన కట్టుదిట్ట చర్యలుతీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాము.

ఇట్లు
మోరంపూడి పుల్లారావు
మక్కినవారిగూడెం
చింతలపూడి తాలూకా
పగో॥ జిల్లా.

ఖమ్మంలో దోమల బాధ

మహాశయా,

దేశంలో మహమ్మారి వ్యాధిని నిర్మూలించిన విధంగానే మలేరియా వ్యాధి నిరోధానికి ప్రభుత్వం అనేక విధాలా ప్రయత్నిస్తున్నట్లుగా చెపుతున్నారు.

కాని జిల్లా కేంద్రమేయిన ఖమ్మం పట్టణంలో దోమల నివారణ కోసం అధికారులు ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. యీ పట్టణంలో దోమల నివారణ కోసం 20 ఏండ్లుగా ఏనాడూ డి. డి. టి. చల్లడ మేలేదు

ఇటీవల కాలంలో దోమకాటుకు గురైన అనేకమంది పిల్లలకు శరీరంపై దద్దుర్లు లేచి అవిపెద్దవై పుండ్లుగామారడం, విషజ్వరాలు రావడం జరిగింది అంతేగాక దోమకాటువల్ల కొందరికి జ్వరాలుకూడా వస్తున్నాయి యీ విషయంలో ఆరోగ్యశాఖ ఉద్యోగులను అడిగితే ఇక్కడున్న దోమల్లో విషం లేదని అవి మంచిదోమలని, అవికాటు వేసినా ప్రమాదం లేదని వారు చెప్పే సమాధానం విచిత్రంగా వున్నది.

మంచి దోమలో, చెడ్డదోమలో తెలియదు కాని రాత్రిపూట విపరీతంగా సంచరిస్తూ కాటు వేస్తున్న దోమలబాధవలన వేలాది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

కాబట్టి ఆరోగ్యశాఖ అధికార్లు శ్రద్ధవహించి కలుగజేసుకొని ఖమ్మంపట్నంలో దోమల నివారణకోసం డి డి టి చల్లించే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
బి. దాదా, ఖమ్మం.

పార్లమెంటు ప్రతిపక్ష నాయకులకు ప్రత్యేక సౌకర్యాలు
కాంగ్రెసేతర పక్షాల నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 9

పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిపక్ష నాయకులకు చట్టబద్ధమైన గుర్తింపునిచ్చే బిల్లువిషయంలో లోక్‌సభలో కాంగ్రెసేతర ప్రతిపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్య ఆమోదించబడింది.

దీనివల్ల లోక్‌సభ, రాజ్యసభల్లో కాంగ్రెస్ నాయకులైన శ్రీ చావన్, శ్రీ కమలాపతి త్రిపాఠీలకు కొంత వేతనం, ఇతర సౌకర్యాలు లభిస్తాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇదొక మైలురాయి అని ప్రభుత్వం చెబ్తోంది.

గుర్రంముందు బండి

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎం. ఎన్. గోవిందన్‌నాయర్ మాట్లాడుతూ ఇది "గుర్రానికి ముందు బండిని కడుతున్న" తీరులో ఉందన్నారు ప్రతిపక్షం అభిప్రాయం సరైనదైతే దాన్ని ఒప్పుకునేంత రాజకీయ పరిపక్వత ప్రభుత్వానికి కొంచెం రావాల్సి ఉంది. ఈ దేశంలో వున్న పరిస్థితుల్లో బ్రిటిషువద్ధతిని మనం అనుసరించలేము" అని శ్రీ నాయర్ విమర్శించారు.

రెండుపార్టీల వ్యవస్థ

కాంగ్రెస్ నాయకుడు మొత్తం ప్రతిపక్షానికే నాయకుడంటే తాము ఒప్పుకోబోమని మార్క్సిస్టు, అన్నా డి. ఎం. కె. సభ్యులన్నారు. బ్రిటిష్ పార్లమెంటరీ వ్యవస్థను అనుసరించే రెండుపార్టీల వ్యవస్థను అంగీకరించేది లేదని సమర్ ముఖర్జీ (మార్క్సిస్టు) అన్నారు. రెండు పార్టీల వ్యవస్థను తెచ్చిపెట్టేందుకు జనతా యత్నిస్తోందని తెలిపారు.

కాంగ్రెసుకు పట్టం గట్టడానికి తామే చర్య తీసుకోలేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రవీంద్రవర్మ సమర్థించుకున్నారు.

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసినవారే ఈ బిల్లువల్ల ప్రయోజనం పొందడం విచిత్రమని జనతా ప్రముఖుడు శ్రీ హెచ్. వి. కామత్, శ్రీ పి.జి. మౌలంకర్ విమర్శించారు.

ప్రతిపక్ష నేతగా శ్రీచావన్‌నాయకుడంటే తాము అంగీకరించలేమని అన్నా డి. ఎం. కె. సభ్యుడు బాలపాజనార్ అన్నారు. "మా కున్న విధేయాలేవో మాకున్నాయి మమ్మల్ని అవమానిస్తున్నారు." అని నిరసించారు.

సెప్టెంబర్ 7-15 తేదీల మధ్య

వ్యవసాయ కార్మికులకోర్కెల సాధనకై నిరశనలు, పికెటింగ్‌లు, ధర్నాలు

ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ వంకా సత్యనారాయణ, కొండ్రు సుబ్బారావుల పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 9

వ్యవసాయ కార్మికుల కోర్కెల సాధన కొరకు సెప్టెంబరు 7-15 తేదీల మధ్య జరిగే వారోత్సవం సందర్భంగా తాలూకా పిసుల ముందు నిరాహారదీక్షలు, ధర్నాలు, పికెటింగ్‌లు, ప్రదర్శనలు జరపాలని ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ కొండ్రు సుబ్బారావులు పిలుపునిచ్చారు.

ప్రత్యక్ష కార్యాచరణ ద్వారా తమ న్యాయమయిన కోర్కెల సాధనకు వ్యవసాయ కార్మికులు కదిలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఇండ్ల స్థలాలులేని గ్రామాలవారు, పట్టా లిచ్చినా భూములు పొందనివారు, ప్రభుత్వ భూముల్లో ఇండ్లు వేసుకొని ఏండ్ల తరబడి వుంటూ పట్టాలు అర్హత కలిగికూడా పొందలేనివారు. సాగు చేస్తున్న బంజర్లకు పట్టాలు పొందనివారు, బంజరువున్నప్పటికి ప్రభుత్వం సాగుకులవ కొశం యివ్వని గ్రామాలవారు సకాలవారిగా తమ కోర్కెలు సాధించుకునే వరకు నిరాహార దీక్షలు, పికెటింగులు, ధర్నాలు, ప్రదర్శనల కార్యాచరణను చేపట్టాలని తమ ప్రకటనలో శ్రీ వంకా సత్యనారాయణ. శ్రీ కొండ్రు సుబ్బారావులు సూచించారు.

అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం యిచ్చిన పిలుపు మేరకు మన రాష్ట్రానికి సంబంధించి యీ ఆందోళన కార్యక్రమాన్ని రూపొందించటం జరిగింది.

బంజరు భూములు, ఇండ్లస్థలాలు సాధించు కొనుటకు, భూసంస్కరణలు, అప్పుల రద్దు కనీస వేతనాలు, కట్టుబానిస విధానం రద్దు మొదలయిన సమస్యలపై రూపొందించిన చట్టాలను అమలు జరిపించుకునేందుకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళనాకార్యక్రమాన్ని రూపొందించింది. పైగా ఇటీవల కేంద్రంలో జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి భూస్వాములు వ్యవసాయ కార్మికులపై దాడులుచేస్తూ హత్యలు, గృహదహనాలు, దౌర్జన్యాలు చేస్తున్నారు. సాగు భూములనుండి, ఇళ్ళ స్థలాలనుండి వెళ్ళగొట్టడం, పండిన భూములను కూడా తిరిగి స్వాధీనం చేసుకోవడంచేస్తున్నారు కేంద్ర ప్రభుత్వం మా చేతిలో వున్నదని మన రాష్ట్రంలో కూడా భూస్వామిక వర్గాలువ్యవసాయ కార్మికులపై ముఖ్యంగా హరిజనులపై దాడులుచేస్తూ గతంలో సాధించుకొన్న హక్కులను దౌర్జన్యంగా లాక్కొంటున్నారు పేద ప్రజలపై హత్యలు, గృహదహనాలు, భూములనుండి వెళ్లగొట్టడం వంటి చర్యలు మన రాష్ట్రంలో కూడా సాగుతున్నాయి ప్రభుత్వ యంత్రాంగం వున్న చట్టాలను ఉపయోగ పరచటంలో, పేదలకు న్యాయం కలుగచేయక, భూస్వాముల దౌర్జన్యాలపట్ల ఉదాసీనంగా వుంటున్నది.

ఈ పరిస్థితులలో కోర్కెల సాధనకు జరిపే కృషిలో భాగంగా సెప్టెంబర్ 7.15 తేదీల మధ్య జరిగే ప్రత్యక్ష కార్యాచరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం' అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పప్పు ధాన్యాల ఉత్పత్తి పెంపుకు కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

పప్పుధాన్యాల పుత్పత్తిని అధికం చేయడానికి రానున్న రాబీ పంట కాలంలో ఒక కార్యక్రమం చేపట్టబడగలదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సూర్జిత్‌సింగ్ బర్నాలా నిన్న ఇక్కడ చెప్పారు.

పప్పు ధాన్యాల తలసరి లభ్యంగా పసం నానాటికి తగ్గిపోతోందని ఆయన అన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్ల మహాసభను ఆయన యిక్కడ ప్రారంభోత్సవంచేస్తూ పై విషయం చెప్పారు.

వర్షాధార ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాలున్న ప్రాంతాలలో పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంపొందించేందుకు ఒక వ్యూహాన్ని భారత వ్యవసాయ పరిశోధనా మండలి కేంద్ర మంత్రిత్వ శాఖలోని వ్యవసాయ విభాగాలు రూపొందిస్తున్నాయని శ్రీ బర్నాలా చెప్పారు.

రైతులు, ఎక్స్‌టెన్షన్ కార్యకర్తలకు సహాయం చేసేందుకు సంచార శిక్షణబృందాలను నిర్వహించడంద్వారా పుత్పత్తి పెంపు కార్యక్రమానికి సాయపడాల్సిందిగా వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

వచ్చే రాబీ సీజన్‌లో శెనగ, బఠాణీ గింజల పుత్పత్తి పెంపుకు ఎక్కువగా కృషి చేయడం జరుగుతుందని శ్రీ బర్నాలా చెప్పారు.

పత్తి నూనె గింజల ఉత్పత్తిని పెంపు చేయాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.

భారత వ్యవసాయం పరిస్థితి ప్రస్తుతం కూడలి మార్గంలో వుంది దేశం యిప్పటి వరకు అనుసరించిన వ్యవసాయ విధానాన్ని యికముందు అనుసరించజాలకు లేనట్లయితే పుత్పత్తిని పెంచడానికి కష్ట మవుతుందని ఆయన అన్నారు.

గ్రామాధికార్ల విధుల నిర్వహణలో రక్షణ చర్యలకై విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 9

శిస్తు వసూళ్ళ సమయంలో వసూళ్ళలో జరిగే జాప్యాన్ని గ్రామాధికారులు మాత్రమే బాధ్యత వహించాలని స్థానిక అధికార్లు జారీ చేసిన మెమోలను ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ మొన్న ఇక్కడ జరిగిన గుంటూరుజిల్లా గ్రామాధికార్ల అసోసియేషన్ కార్యవర్గ సమావేశం తీర్మానించింది సమావేశానికి శ్రీ ఇంటూరువెంకయ్య అధ్యక్షత వహించారు.

గ్రామాధికార్లకు విధుల నిర్వహణ సమయంలో భద్రతాచర్యలు తీసుకోవడం లేదు. గత సంవత్సరం తుపాను వల్ల తీవ్రంగా దెబ్బతిని నిరాశతో వుండి శిస్తులు చెల్లించలేనివారు ప్రతిఘటించేప్పుడు కనీస రక్షణలేదు పరిస్థితి ఇలా వుండగా స్థానిక అధికార్లను గ్రామాధికార్లను హింసించటం సరైనది కాదని సమావేశం అభిప్రాయపడింది.

నెం 604 మిస్‌లేనియస్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హత కల్గి కొత్తగ చేరిన వేలమంది గ్రామాధికార్లు ఉద్యోగాలు కోల్పోతారు.

ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వం తగిన హామీలు యిచ్చి చర్యలు తీసుకునే వరకు లేక రాష్ట్ర గ్రామాధికార్ల సంఘం తగిన చర్యలు తీసుకునేవరకు ఉద్యోగాల్లో కొనసాగడమూలేక ఉద్యోగాలను విరమించుకోవడమూ అని జిల్లాలో గ్రామాధికార్లు తీవ్రంగా చర్చిస్తున్నారని సమావేశం పేర్కొన్నది జనరల్ బాడీ అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి పరిస్థితిపై చర్చించాలని తీర్మానించారు.

నర్మదా నది వరదలు

అహ్మదాబాద్, ఆగస్టు 9

గతవారంలో కురిసిన భారీ వర్షాలకు నర్మదా నదికి తీవ్రంగా వరదలు వచ్చాయి.

నిన్న సాయంత్రం బ్రోచ్ వద్ద నీటి మట్టం 20 అడుగుల వున్నది ఇది ప్రమాద స్థాయికి 2 అడుగులు మాత్రమే తక్కువ.

ఇదిలావుండగా నిన్నరాత్రి, ఈ రోజు ఉదయం అహ్మదాబాద్ గాంధీనగరం వాటి పరిసర ప్రాంతాల్లో భారీవర్షాలు పడ్డాయి కొన్నిచోట్ల మోకాలు లోతునీరు నిలిచింది బస్‌సర్వీసులు నిలిచిపోయాయి

అహ్మదాబాద్‌లో దాదాపు 10 ప్రాంతాలలో నిలచివున్న నీరును పంపుల ద్వారా తోడివేయడానికి అగ్నిమాపక దళం కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నది.

ట్రాక్టరు డ్రైవరుపై భూస్వామి దౌర్జన్యం

విస్సన్నపేట, ఆగస్టు 9 రీతంగా కొట్టాడు.

తిరువూరు తాలూకా వ[illegible] గ్రామంలో తింగాల వెంకట నాగబుచ్చేశ్వరరావు అనే భూస్వామి తన ట్రాక్టరు డ్రైవర్‌కు జ్వరం తగిలినందున ఈ రోజుకు [జులై 29] ట్రాక్టర్‌ను నడపవలసిందిగా బోయపల్లి శేషాచారిని పిలిచి అడిగాడు

శేషాచారి పగలల్లా ట్రాక్టర్‌తో పొలం దున్ని రాత్రికి ట్రాక్టర్‌ను యజమానికి అప్పగించాడు.

ఆ గ్రామంలోని గుడివాడకు చెందిన ప్రసాద్ అనే వ్యక్తికి చెందిన ట్రాక్టర్ మెకానిక్ దీవో బోయపల్లి అప్పలాచారి, గొట్టా నాగేశ్వరరావు పని నేర్చుకుంటున్నారు

జులై 30 వ తేదీ ఉదయం 6 గంటలకు భూస్వామి నాగబుచ్చేశ్వరరావు కుమారుడు అంజనేయులు షెడ్‌లో నిద్రపోతున్న వీరిద్దరిని లేపి కొట్టుకుంటూ తన ఇంటికి తీసుకెళ్ళాడు, ఇంటపద్ద గొడ్లపాకలో వుంచి విప ట్రాక్టర్ నడిపిన శేషాచారిని అతనితండ్రి సీతారామయ్యను పిలిపించి నా ట్రాక్టర్ టాలూకు బెల్టు మోటాడు డైనమో పోయాయి, మీవాళ్ళే తీశారు అంటూ శేషాచారిని భూస్వామి నాగబుచ్చేశ్వరరావు, అతని కుమారుడు అంజనేయులు విపరీతంగా కొట్టారు.

ఈ విషయం సీతారామయ్య గ్రామపెద్దలకు చెప్పుకోగా ముగ్గురిని విడిపించారు. నోటివెంట విపరీతంగా రక్తం కారినందున స్పృహ కోల్పోయిన శేషాచారిని ఆయన తండ్రి తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. దెబ్బలు తగిలినట్లు డాక్టరు సర్టిఫికెట్ ఇచ్చారు.

ఈ విషయంపై డాక్టర్ సర్టిఫికెట్‌తో సహా విస్సన్నపేట పోలీసుస్టేషన్‌లో రిపోర్టు ఇచ్చి దోషులపై చర్య తీసుకోవలసిందిగా శ్రీ సీతారామయ్య కోరారు.

25 ఏళ్ళ క్రితం-నేడు

విశాలాంధ్ర

ఆదివారం ఆగస్టు 10 1952

విషపుత్రిక డిఫెన్స్ చట్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 1

గత మూడు సంవత్సరాలుగా కాంగ్రెస ప్రభుత్వం డిఫెన్స్ చట్టం సహాయంతో జరిపిన ఘోర దురంతాలను స్టేట్సు కౌన్సిల్‌లో నేడు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చల పల్లి సుందరయ్య వర్ణించారు.

దేశంలోని లక్షోప లక్షల ప్రజలు [illegible] చట్టాన్ని తెనిపూసిన విషపుత్రికగా భావించు కున్నారని తీవ్రంగా అసహ్యించుకుంటు న్నారని డిఫెన్స్ బిల్లుపై మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు

జపాన్‌లో చైనా ప్రజల అరెస్టు

టోకియో ఆగస్టు

నేడు టోకియోలో చైనావారు నివసించే వీధులను చుట్టుముట్టి జపాన్ పోలీసులు 9 మంది చైనా వారిని అరెస్టు చేశారు వీరు మే దినోత్సవం నాడు జరిగిన కల్లోలాలలో పాల్గొని పోలీసులను కొట్టారని పోలీసుల ఆరోపణ.

వ్యవసాయరంగానికి ఎక్కువ అప్పులు లభించేటట్లు బ్యాంకు రుణ విధానాన్ని ప్రభుత్వం మార్చుతుందా?

14 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసి 8 సంవత్సరాలు ముగిసింది. ఈ ఎనిమిది సం॥రాల కాలంలోను బ్యాంకుల డిపాజిట్లు పెరిగాయి అవి ఇచ్చే అప్పులు కూడా పెరిగాయి కాని బ్యాంకులు ఏ లక్ష్యంతో జాతీయం చేయబడినవో ఆ లక్ష్యం నెరవేరిందా? బ్యాంకులు ఇచ్చే రుణాలు ఏయే రంగాలకు ఎంత ముట్టుతున్నాయి? పారిశ్రామిక వాణిజ్యరంగాలకు ఎంత? వ్యవసాయ రంగానికి ఎంత? ధనాఢ్య వర్గాలకు ఎంత? పేద వర్గాలకు ఎంత?

బ్యాంకులను జాతీయం చేసినప్పుడు వ్యవసాయరంగానికి, చిన్నపరిశ్రమలకు, బలహీన వర్గాలకు, స్వయం ఉపాధి కల్పనకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించబడింది కాని ఈ లక్ష్యం ఈనాటికీ నెరవేరలేదు బ్యాంకులు ఇచ్చే అప్పులు పెట్టుబడిదారీ వాణిజ్య వర్గాలకే ప్రధానంగా ముట్టుతున్నాయి.

ఇటీవల రిజర్వు బ్యాంకు ప్రకటించిన లెక్కల ప్రకారం జాతీయం చేయబడిన బ్యాంకులు ఇచ్చే రుణాలలో 1977 మార్చి నాటికి 65 శాతం అంటే రు. 8 700 కోట్లు పారిశ్రామిక వాణిజ్య రంగాలకే ముట్టింది. ప్రాధాన్యత ఇవ్వవలసిన వ్యవసాయరంగం, లఘు పరిశ్రమలు స్వయం ఉపాధికల్పన మొదలయిన వాటికి ఇచ్చిన రుణాలు 26 శాతం అంటే రు 3475 కోట్లు మాత్రమే ముట్టింది.

వ్యవసాయ రంగానికి బ్యాంకు రుణాలు స్వల్పం

అత్యంతవిరి రంగాలలో ప్రధానమయిన వ్యవసాయ రంగానికి ముట్టింది రు 1296 కోట్లు. అంటే 9 7 శాతం మాత్రమే.

మన జాతీయాదాయంలో 45 శాతం వ్యవసాయ రంగం నుండే వస్తున్నది కాని జాతీయంచేసిన బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణ మొత్తంలో పదింట ఒక వంతు కంటే తక్కువగానే వ్యవసాయ రంగానికి లభించుతూంది అంటే ఈనాటికీ బ్యాంకు ద్రవ్యం అత్యధిక పెట్టుబడిదారీ, వాణిజ్య రంగాలకే దక్కుతున్నది తప్ప గ్రామసీమలలో ఉన్న అసంఖ్యాక పేద మధ్యతరగతి రైతాంగానికి ఎంతమాత్రం లభించడం లేదని దీనినిబట్టి స్పష్టమవుతున్నది.

గ్రామీణ ధనాఢ్య వర్గాలకే రుణాలు

వ్యవసాయ రంగానికి లభించుతున్న రుణాలు కూడా నూటికి 50 మందిగా ఉన్న చిన్న, మధ్యతరగతి రైతాంగానికి ముట్టడం లేదు భూస్వాములకు ధనాఢ్య వర్గాలకే ముట్టుతున్నది.

నేడు మన దేశంలో చిన్నకారు రైతులు, రైతు కూలీలు మొత్తం వ్యవసాయ [illegible] 70 శాతంమంది వరకు ఉన్నారు 4 కోట 90 లక్షలమంది అంటే సుమారు 5 కోట్లమంది పేద రైతాంగమే వీరు వ్యవసాయ పెట్టుబడిలేక పంటలో ఖర్చులు విత్తనాలు కొనలేక నూతన వ్యవసాయ పద్ధతులకు తగిన వనరులు సమకూర్చుకోలేక సతమతమౌతున్నారు హెచ్చు వడ్డీలకు వడ్డీ వ్యాపారులవద్ద రుణాలు తెచ్చుకొని, దివాలా తీస్తున్నారు.

ఇలాంటి వారికి బ్యాంకు రుణాలు లభించడం లేదు

ఇక గ్రామీణ సహకారబ్యాంకులు రూరల్ బ్యాంకులు, మార్కెటింగ్ ఫెడరేషన్లు తదితర సహకార సంస్థలను తమ చేతుల్లో పెట్టుకొన్న భూస్వామ్యవర్గాలు గ్రామీణ ధనాఢ్య వర్గాలు ఈ సహకార సంస్థల రుణాలలో అత్యధిక భాగం కాజేస్తున్నారు

ఇటీవల రిజర్వు బ్యాంకు ప్రకటించిన లెక్కల ప్రకారం దేశ మొత్తంపై సహకారసంస్థలు, రిజర్వుబ్యాంకుకు రు 2532 కోట్ల బకాయిలు పడ్డాయి ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంస్థలు రు 224 కోట్ల 75 లక్షలు బకాయిపడ్డాయి

ఈ సహకార సంస్థలనుండి గ్రామీణ ధనాఢ్యవర్గాలు రుణాలు తీసుకొని పై 9 పేట్ల వడ్డీ వ్యాపారం యథేచ్ఛగా సాగిస్తున్నారు అంతేకాదు వ్యవసాయ రుణాలు పేరచెప్పి రుణాలు తీసుకొని సినీమా హాళ్లు తదితర పనులకు వినియోగించుకుంటున్నారు.

ఇటు జాతీయం చేయబడిన పెద్ద బ్యాంకుల నుండిగాని, అటు సహకార బ్యాంకులనుండిగాని నేడు ఏరంగానికి ఎక్కువ ప్రాధాన్యతలభించాలో ఆ రంగానికి ఏ సామాన్య రైతాంగానికి ఇతర గ్రామీణ పేదలకు లభించాలో వారికి బ్యాంకుల రుణాల ప్రాధాన్యత ఇవ్వబడటంలేదు.



బ్యాంకు బ్రాంచీల విస్తరణ

జాతీయం చేయబడిన తరువాత బ్యాంకుల బ్రాంచీలు త్వరితగతిని విస్తరించిన విషయం యథార్థం అయితే ఈనాటికీ రుణాలు గ్రామాల విస్తృతి చూసుకుంటే ఈ విషయంలో కూడా మౌలికమైన మార్పు రాలేదు

భారతదేశంలో నూటికి 80 మందినివసించుతున్నది గ్రామసీమలలో ఈ నాడు మొత్తం బ్యాంకు బ్రాంచీలు 25 వేల వున్నాయి. అందులో 36% శాతం [సుమారు 9 వేల బ్రాంచీలు] మాత్రమే గ్రామసీమలలో ఉన్నాయి 60 కోట్ల జనాభాలో 48 కోట్ల జనాభా పల్లెటూళ్లలో నివసిస్తుంటే ఈ 9 వేల బ్రాంచీలు వారి అవసరాలను ఎలా తీర్చగలుగుతాయి

అందుచే బ్యాంకుల రుణ విధానంలో సమూలమైన మార్పు రావలసి ఉంది

జనతాపార్టీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించుకుంది. ఆ విధానం ప్రకారం కనీసం నూటికి సగం రుణాలు వ్యవసాయ రంగానికి పేద మధ్యతరగతి రైతాంగానికి బలహీన వర్గాలకు ముట్టేటట్లు చేయాలి అప్పుడే జనతాపార్టీ వ్యవసాయ రంగానికి ఏదో ప్రత్యేకత ఇస్తుందని చెప్పే మాటలకు అర్థం ఉంటుంది.

అలాగే లఘు పరిశ్రమలను అభివృద్ధి చేస్తామనీ, ఉద్యోగావకాశాలు ఎక్కువ చేస్తామనీ జనతా ప్రభుత్వం చెబుతూంది కాని బ్యాంకులు ఇచ్చే రుణాలు ఈ కార్యక్రమానికి ఎంత తక్కువగా లభించుతున్నవో రిజర్వుబ్యాంకు లెక్కల వలననే రుజువు అవుతుంది.

ఒక్కమాటలో ఈ నాటికీ అన్ని రకాల బ్యాంకులు ఇచ్చే సుమారు పదిపదిహేను వేల కోట్ల రుణాలలో అత్యధిక భాగం మన దేశంలోని బడా పెట్టుబడి దారీ, వాణిజ్య వర్గాలే కాజేస్తున్నాయి బ్యాంకులను జాతీయం చేసిన ఇందిరా గాంధీ ప్రభుత్వం, బ్యాంకు రుణ విధానాల్లో మౌలికమైన మార్పు తీసుకురావడంలో విఫలమైంది. జనతా ప్రభుత్వముకూడా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగుజాడలలోనే నడుస్తుందా? లేక ఆ విధానాన్ని మార్చుకుంటుందా అన్నది ప్రతిఒక్కరూ పరిశీలించ వలసిన విషయం.

— "భరద్వాజ్"

జాతీయం చేయబడిన బ్యాంకులువ్యవసాయరంగానికి తదితర వెనుకబడిన రంగాలకు యిస్తున్న రుణాలు

1976 సెప్టెంబరు

I.	వ్యవసాయం ప్రత్యక్ష రుణాలు [తోటలు మినహా]	813 కోట్లు	23 లక్షలు	
	పరోక్ష రుణాలు	,, 294	,, 44	,,
2	లఘు పరిశ్రమలకు	,, 1120	,, 50	,,
3	రోడ్డు జల రవాణా ఆపరేటర్లకు	,, 211	,, 26	,,
4	చిల్లర వర్తకులు, చిన్న వర్తకులు	,, 192	,, 54	,,
5	స్వయం ఉపాధికల్పనకు స్వంత వృత్తిదారులకు	,, 59	,, 99	,,
6	విద్య	,, 5	,, 30	,,

పారిశ్రామిక వాణిజ్య రంగాలకు రు 8700 కోట్లు ముడితే వ్యవసాయ రంగానికి ఇతర వెనుకబడిన రంగాలకు కలిపి రు 2700 కోట్లు కూడా లభించడంలేదని ఈ లెక్కలను బట్టి స్పష్టమవుతుంది.

యున్‌కోప్ స్వాధీనం బిల్లు ఆమోదం

కేరళ శాసనసభ చే

తిరువనంతపురం, ఆగస్టు 9

ఇంజనీరు సాంకేతికవేత్తల సహకార సంస్థను (యున్ కోప్) అది ఏర్పరచిన పారిశ్రామిక యూనిట్లను స్వాధీనం చేసుకునే బిల్లును నిన్న కేరళ శాసనసభ ఆమోదించింది

ఈ బిల్లుపై చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష సభ్యులు ఈ సంస్థ అవినీతికి ఆలవాలమైందని ఈ సంస్థ యాజమాన్యం పనితీరులో అవకతవకలున్నాయని పేర్కొంటూ వీటిపై దర్యాప్తు జరిపించాలని కోరారు

5 లక్షల ఉపాధి కల్పనా పథకం క్రింద ఈ సంస్థ ఏర్పాటు చేయబడిందని, ఈ సంస్థ పనితీరును పరిశీలించిన ఉన్నత స్థాయికమిటి సిఫార్సులలో ఎక్కువ భాగం ఆమోదించబడినవని చర్చకు సమాధానమిస్తూ పరిశ్రమల మంత్రి శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్ తెలియచేశారు

మంత్రి సమాధానం అనంతరం బిల్లు ఆమోదించబడింది

కేరళ ప్రభుత్వ చర్యపట్ల హర్షం

రాష్ట్ర హోమియో అసోసియేషన్‌చే

హైదరాబాదు ఆగస్టు 9

కేరళ ప్రభుత్వం ఎం బి యస్ హోమియో డిగ్రీ కోర్సు ప్రారంభించినందుకు హోమియోపతిక్ మెడికల్ అసిస్టెంట్సు అసోసియేషన్ నేడిక్కడ హర్షం ప్రకటించింది

రాష్ట్ర సంఘ సంయుక్త కార్యదర్శి డాక్టర్ మోహన్ సింగ్ ఒక పత్రికా ప్రకటనలో హోమియో విద్యార్థులకు ఎం బి యస్ డిగ్రీ స్థాయిలో కేరళ ప్రభుత్వం క్లాసులు నిర్వహించడం పట్ల అసమ్మతిగా అలోపతి వైద్య విద్యార్థులు జరుపుతున్న ఆందోళనను ఖండించారు.

కేరళ ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని ఆంధ్ర ప్రభుత్వం కూడా హోమియో కళాశాలలో ఎం బి యస్ డిగ్రీ స్థాయిలో క్లాసులు నిర్వహించాలని రాష్ట్ర సంఘం విజ్ఞప్తి చేస్తోంది.

రాష్ట్ర మహిళా సమాఖ్య సంతాపం

దొండపాటి వెంకయ్య మృతికి

హైదరాబాదు, ఆగస్టు 9

కీ॥శే॥ దొండపాటి వెంకయ్య మృతిపట్ల రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రగాఢ సంతాపం తెలియజేసింది.

సమాఖ్య తరపున ప్రధాన కార్యదర్శి, శ్రీమతి జి ఎరకాదేవి ఆయన మరణవార్త తనను దిగ్భ్రాంతి కల్గించిందంటూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు

భారత స్వాతంత్ర్య వార్షికోత్సవం

(2 వ పేజీ తరువాయి)

వ్యక్తిగత అధికారపాలనలక్ష్యంనుండి ప్రజాస్వామ్యానికి ప్రమాదం వచ్చిపడింది.

ప్రజాస్వామ్య పరిరక్షణ

ఈ ప్రయత్నాలన్నింటిని భగ్నపరచి మన ప్రజాస్వామ్యాన్ని స్వాతంత్ర్యాన్ని రక్షించిన ఘనత మన ప్రజలకు దక్కింది

ప్రపంచ రాజకీయ రంగంలో మన దేశం పొందినస్థానం మనం చెప్పుకోదగిన మూడవ అంశం. అలీన విదేశాంగ విధానం, సామ్రాజ్యవాద వ్యతిరేకత ప్రపంచ శాంతి పరిరక్షణ, సోషలిస్టుదేశాలు మరియు ప్రగతి కాముక ప్రభుత్వాల స్నేహం నెరపడం వల్ల మన దేశం ప్రగతిశీల మానవాళి ఆదరాభిమానాలను పొందింది ఎన్నో వర్ధమాన దేశాలు అనుసరించిన సామ్రాజ్య వ్యతిరేకత అలీన విధాన భావన కీర్తిశేషులు మన ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కృత్యమే ప్రగతిశీల విదేశాంగ విధానం అనుసరించడంద్వారా మన దేశం పొందిన అంతర్జాతీయ స్థాయికి ప్రతిఒక్క భారతీయుడు గర్వించాలి

తొలుత వివరించినటువంటి జాతి ఆమోదించిన విధానాలు, లక్ష్యాలను మన దేశం సాధించగలిగింది మనలను సంక్షోభంలోకి దించిన పెట్టుబడిదారీ అభివృద్ధి పంథాను వదిలి దీనిని క్రమంగాను, సమగ్రవంతంగాను అనుసరించాలో మౌలిక ప్రజాతంత్ర సోషలిస్టు మార్గాన పురోగమించడానికి అవి మనకు సహాయకారిగా వుండగలవు

ఇక ప్రస్తుతపరిస్థితికి వద్దాం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల ఎన్నికలలో కాంగ్రెసు తీవ్ర పరాజయం పొందటంతో 30 సంవత్సరాల కాంగ్రెసు పాలన అంతమైంది ఇందిరాగాంధీ ప్రభుత్వం, అత్యవసరాధికారాలను తీవ్రంగా దుర్వినియోగం చేసినందుకూ, ప్రజాతంత్ర నియమాలన్నిటిని ఉల్లంఘించినందుకూ, విపక్షనాయకులను హింసించి పౌరహక్కులను పత్రికా స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకూ, రాజ్యాంగేతర వ్యక్తిగత అధికారం ఏర్పాటు ద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని వెన్నుపోటు పొడవడానికి ప్రయత్నించినందుకూ, కార్మికవర్గమూ, రైతులు, ప్రజలలోని యితర వర్గాలపై దాడికి పూనుకున్నందుకు వ్యతిరేకంగా ప్రజలు ఈ తీర్పు యిచ్చారు.

ఈ తీర్పు జాతి ఆమోదించిన ప్రగతిశీల విధానాలకు వ్యతిరేకంగా కాదనే విషయం గుర్తుంచుకోవాలి ప్రజలు చైతన్యవంతులయ్యారు మనదేశం సోషలిజానికి దారితీసే పూర్తిస్థాయి ప్రజాస్వామ్యం, సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షేమ మార్గంలో ముందుకు పోవాలని వారు కోరుకుంటున్నారు

కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా వామపక్ష ప్రజాతంత్ర సంఘటన లేనందువల్ల వారు జనతాపార్టీకి ఓటు వేశారు.

జనతాపార్టీ స్వరూప, స్వభావాలు

మహత్తర కూటమికి చెందిన పాత అభివృద్ధి నిరోధక పార్టీలు ప్రధాన భాగస్వాములుగా వున్న జనతాపార్టీ యిపుడు కేంద్రంలోనూ, పలు రాష్ట్రాలలోనూ అధికారంలో వుంది. జనతాపార్టీ ప్రభుత్వ స్వభావాన్ని గురించి ఎటువంటి భ్రమలు వుండనక్కరలేదు ఇందిరాగాంధీ ప్రభుత్వం కాలరాచిన పౌర స్వేచ్ఛల పునరుద్ధరణకు పలుచర్యలు తీసుకున్న మాట వాస్తవమే అయినప్పటికి ఇది మితవాద శక్తులు బలపడడానికి సహాయపడింది పౌర స్వేచ్ఛల పునరుద్ధరణ ద్వారా పొందిన సదవకాశాన్ని ముసుగులో దేశ ప్రగతిశీల విధానాలను చాకచక్యంగా విచ్ఛిత్తమయిన మితవాద దిశగా మార్చుతున్నది ప్రపంచబ్యాంకును సామ్రాజ్యవాదులను సంతోష పెట్టేందుకు జాతి అంగీకరించిన విధానాలను శ్రీమతి ఇందిరాగాంధీ వాస్తవంగా తన పరిపాలన ఉత్తరదశలో పీడుగార్చడం ప్రారంభించింది ఇపుడు ఆ విధానాన్ని జనతా ప్రభుత్వం ద్విగుణీకృత ఉత్సాహంతో నెరవేరుస్తున్నది

రెండు పార్టీల వ్యవస్థ ముప్పు

దీనికితోడుగా మనదేశంలో కమ్యూనిస్టు యితర వామపక్ష పార్టీలను నలిమివేసి బూర్జువాలపాలనను శాశ్వతంచేసేందుకు అమెరికా తరహా రెండుపార్టీల వ్యవస్థ ఏర్పాటుకు ప్రయత్నం జరుగుతున్నది ఇటువంటి అభివృద్ధి నిరోధక ప్రయత్నానికి జనతాపార్టీ ప్రముఖ నాయకులే కాకుండా కాంగ్రెసుకు చెందిన కొందరు ప్రముఖులుకూడా అంగీకరిస్తున్నట్టు కనిపిస్తున్నది

కాంగ్రెస్‌పార్టీని జనతాపార్టీతో పోల్చడం పొరపాటు జనతా పార్టీ విజయం, మన సమాజంలోని మితవాదశక్తులు బలపడటాన్ని సూచిస్తుంది. జనతాపార్టీలో జనసంఘ్ ఆర్ ఎస్ ఎస్, బి యల్ డి ఆధిపత్యం వుంది, కాని ఇవి రెండూ బూర్జువా పార్టీలే ఈ రెండూ పెట్టుబడిదారీ అభివృద్ధి పంథానే అనుసరిస్తాయి కాబట్టి దేశ తక్షణ సమస్యలను పరిష్కరించలేవు అవి పరిష్కరించబడాలంటే, సోషలిజానికి దారితీసే మౌలిక ప్రజాస్వామ్య మార్గంలో దేశం పయనించాలంటే కాంగ్రెస్‌లోని వామపక్ష శక్తులు, జనతా పార్టీలోని వామపక్ష వ్యక్తులతో సహా అన్ని వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు తమ విభేదాలను విస్మరించి ఏకం కావడం అవసరం

పైగా భాష మత, సాంస్కృతిక విభిన్నత్వాలుగల మనలాంటి పెద్ద దేశం దాని ఐక్యతకు నష్టం కల్గించే రెండు పార్టీల వ్యవస్థ "విలాసాలను" భరించలేదు ఈ ఏహ్యమైన రెండుపార్టీల భావన ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో తిరస్కరించబడింది పశ్చిమ బెంగాల్ ప్రజలు వామపక్ష సంఘటనకు అధికారం యిచ్చారు. దీనితో పాటు కేరళలో వామపక్ష ప్రజాతంత్ర సంఘటన అధికారంలో వుంది తమిళనాడు, జమ్మూ-కాశ్మీర్‌లలో ప్రాంతీయ పార్టీలను గెలిపించారు,

కేరళ, బెంగాల్ ఐక్య సంఘటనల విశిష్టత

ప్రస్తుతం కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో రెండు ప్రగతిశీలప్రభుత్వాలు వుండటం శుభసూచకం. ఈ రెండు ప్రభుత్వాలు మౌలిక చర్యలు తీసుకొనేందుకు తగు లక్ష్యంతో పనిచేస్తే దేశమంతటా గల వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ప్రజలకు ఉత్తేజమివ్వగలవు కేరళ, పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వాలు ఏర్పడినపుడు 1967 - 69 లలో యిటువంటి అవకాశాలను వామపక్ష శక్తులు కోల్పోయాయి ఈ ప్రభుత్వాలు విచ్ఛిన్నమవ దానికి వీలిందించుకోవాల్సిన సమయం ఇది కాదు పదేళ్ళ తరువాత మరో అవకాశం వచ్చింది ఈ అవకాశాన్ని జార విడుచుకోకూడదు. సమయం మించక ముందేకృషికి పూనుకోవాలి.

సూత్రబద్ధమైన ప్రాతిపదికపై, కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత లక్ష్యానికి జరిగే ప్రయత్నం ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తున తోడ్పడుతుంది. మార్క్సిస్టుపార్టీ నాయకత్వం తన పట్టు విడుపులు లేని వైఖరి విడనాడుతుందని, ఐక్యతకు అసాధ్యమైన ముందు షరతులు విధించదని [illegible], కేరళలోని వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రచారాన్ని మానుకుంటుందని ఆశిస్తున్నాం. గ్రామీణ ప్రజల జీవన పరిస్థితుల మెరుగుదలకుగాను ప్రజాపోరాటాలకు నాయకత్వం వహించేందుకు కమ్యూనిస్టుపార్టీ యితర వామపక్ష పార్టీలతో, ప్రజాతంత్ర శక్తులతో చేతులు కలపాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వామపక్ష, ప్రజాతంత్ర ఐక్యతకు అడ్డుతగిలే చిన్నచిన్న విషయాలను కమ్యూనిస్టుపార్టీ తనకు తానుగా అనుమతించబోదు ప్రస్తుత తరుణంలో మిక్కిలి అవసరమైన ఈ ఐక్యతా నిర్మాణానికికమ్యూనిస్టుపార్టీ శక్తివంచనలేకుండా కృషిచేస్తుంది

ఇంకా సాగుతున్న ప్రచార సాధనాల దుర్వినియోగం

స్వేచ్ఛ గుత్తాధిపతులకే వచ్చిందని లోక్‌సభలో ఉన్నికృష్ణన్ విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 9

జనతా పాలనలో "జాట్ గుత్తాధిపతులు" గోయెంకా పత్రికల యజమానుల స్వేచ్ఛ భద్రంగా ఉంటే జర్నలిస్టులకు మాత్రం ఆ స్వేచ్ఛ లేకుండా పోయిందని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఉన్నికృష్ణన్ నిన్న లోక్‌సభలో విమర్శించారు

ఎమర్జెన్సీలో ప్రచార సాధనాల దుర్వినియోగంపై లోక్‌సభకు సమాచార ప్రసార మంత్రి శ్రీ అద్వానీ నేడు సమర్పించిన శ్వేత పత్రంపై ఆయన ప్రసంగిస్తూ ఇలా అన్నారు :

ఎమర్జెన్సీలో అరెస్టయిన 200 మందికి పైగా జర్నలిస్టులను ఆ శ్వేత పత్రం ప్రస్తావించలేదు. ఎందుకంటే జనతాలో అద్వానీ గ్రూపుకు సంబంధించిన జర్నలిస్టులు వారిలో చాలా తక్కువగా ఉన్నారు మిగతా వారంతా జనతాలో అసమ్మతివాద గ్రూపులకూ, మార్క్సిస్టుపార్టీ ఇతర పార్టీలకూ చెందినవారే.

ఎమర్జెన్సీలో జరిగిన వాటిని బయలపరచబోను. కానీ సమాచార్, దాని హిందీ విభాగం, ఆకాశవాణి దూరదర్శన్‌ల దుర్వినియోగం కొనసాగుతోంది ఎమర్జెన్సీలో జైళ్ళలో మగ్గిన జర్నలిస్టులకివ్వని స్వేచ్ఛలేకుండాగనీ జాట్ పత్రికల యజమానుల స్వేచ్ఛ భద్రంగా ఉంది

సమాచార్ యాజమాన్యాన్ని చూస్తే దుర్వినియోగం ఎలా కొనసాగుతూందో స్పష్టమవుతుంది. దాని స్వరూపాన్ని ఏకశిలా సదృశంగా ఉంచాలని మంత్రిత్వశాఖ చూస్తోంది

ఉత్తరప్రదేశ్‌లో సంజయ్‌గాంధీ కోసం వేసిన ప్రత్యేక రైళ్లగురించి రైల్వేమంత్రి చేసిన ప్రకటనకు ఆకాశవాణిలో విస్తృత ప్రచారం లభించింది. కాని కేరళలో ఆర్. ఎస్. ఎస్ అధిపతి దేవరస్‌కు అదే విధంగా ప్రత్యేక రైళ్ళువేసిన విషయమై రైల్వే మంత్రి ప్రకటనను సమాచార్, ఆకాశవాణి, దూరదర్శన్‌లు ప్రస్తావించనైనాలేదు.

చరణ్‌సింగ్‌పై అభిశంసన తీర్మానంపై స్టీఫెన్ ప్రసంగం పార్లమెంటరీ చరిత్రలో ఉత్తమమైనది. "సమాచార్"లో అదెక్కడుంది? మరీ ముఖ్యంగా హిందీ విభాగంలో, ఆకాశవాణిలో ఎక్కడుంది?

ఆకాశవాణికి అద్వానీ స్వయంగా ఇచ్చిన మార్గదర్శక సూత్రాలను ఆయనే అమలు చేయలేదు. గత వారం బెల్చిలో మంత్రుల పేర్లే చెప్పి సభ్యుల పేరు వదిలేస్తే మళ్ళీ ఎమర్జెన్సీ రోజుల్లో ఉన్నామేమోనని పించింది

రోమిలా థాపర్ రచించిన చరిత్రపై జనతానాయకుడునానాజీ దేశ్‌ముఖ్ విమర్శను చూస్తే దేశంలో మేధోస్వేచ్ఛ, అసమ్మతి, హక్కుల గురించి సందేహాలు రాకమానవు

ప్రెస్ ఎక్రిడిషన్ కమిటీలో ఢిల్లీ వెలుపలి జర్నలిస్టులను చేర్చడం ఏమి న్యాయం? గతంలో ఈ కమిటీ అధికారాల దుర్వినియోగం జరిగింది ఇందర్‌జిత్, వి. రాఘవన్, వి.పి.రామచంద్రన్, రాజేందర్‌పూరి చంద్రకాంత్ షా వంటి జర్నలిస్టులకు ఎక్రిడిషన్ ఇవ్వలేదు.

గ్రామపంచాయతీ కార్యాలయం

టెండరు నోటీసు

చింతలపూడి తేది 4-8-1977

ది. 18 8 1977వ తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు చింతలపూడి గ్రామపంచాయతీ కార్య నిర్వాహణాధికారిచే గాని, వారివల్ల అధికారము పొందిన మరి యొకరిచేగాని పంచాయతీ ఏరియా లో ఇండ్లకు శాశ్వత నెంబరు వేయుటకు నెంబరు ప్లేట్లు సప్లయికిగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. పొందబడిన టెండర్లు అదేరోజు సాయంత్రం 3 30 గంటలకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

టెండర్లు దాఖలు చేయుటకు ముందుగా ధరావత్తు రు. 100/-లు చెల్లించవలయును. టెండరుదారులు [illegible] బిళ్ళ రేటు నమోదు చేయవలయును. ఇందుపై సర్వాధికారములు పంచాయతీ కార్యనిర్వహణాధికారికి గలవు మిగిలిన వివరాలు ఆఫీసు పనిచేయు వేళలయందు స్వయముగావచ్చి తెలుసుకొన వచ్చును.

సం॥ మాదాసు వీరవెంకయ్య
సర్పంచి మరియు
కార్యనిర్వహణాధికారి
గ్రామ పంచాయతీ, చింతలపూడి

కృష్ణాజిల్లాలో ఎలుకల బెడద - నివారణ చర్యలు

ఎలుకలకు జింక్‌ఫాస్ఫేట్ ఎరపెట్టే విధానాన్ని రైతులకు వివరిస్తున్న దృశ్యం

ఎలుకల సంతతి ఈ సంవత్సరం చాల హెచ్చుగా ఉన్నది గత సంవత్సరం గాలివాన తీవ్రత వెంబడిగా వచ్చి ఈ సంతతికి ముఖ్యముగా పల్లపు నేలల్లో అనుకూల వాతావరణం ఏర్పడింది. ఇసుకనేలలున్న డెల్టా ప్రాంతములోను దాళ్వా వేసిన ప్రాంతాలలోను అంత అనుకూలముగా లేనందున ఆ ప్రాంతాలలో ఎలుకలు పెరుగుదల చాలతక్కువగా ఉన్నది మెట్ట ప్రాంతాలలో కూడా చాల తక్కువ.

దాళ్వాలేని మాగాణి పొలాలలో అందులోను పల్లపు నేలలో ఎలుకలు విపరీతంగా పైరును పాడుచేస్తున్నాయి దీనికితోడు వర్షాభావంగా దోహదంచేసి ఎలుకల సంతతి పెరుగుదలకు సహాయపడింది. ఫలితంగా ప్రతిరైతు చాల శ్రమపడి ఖర్చుపెట్టి ఈ ఎలుకల సంతతిని తగ్గించే కార్యక్రమాలు చేపట్టారు.

ముదురు ఆకుపచ్చ ఎర్లీ సార్వా నాట్లు వేసిన పొలాలు చెరుకు తోటలు ఈ ఎలుకల బెడదకు గురి అయినాయి. వెంటనే ఎప్పటి కప్పుడు నివారణ చర్యలు అనగా బుట్టలు పెట్టి తవ్వి ఎలుకలను పట్టించి రైతులు చాల శ్రమకోర్చి వాటి నరికట్టారు

వ్యవసాయ శాఖ వారి సాంకేతిక సలహా మేరకు వర్తకుల వద్ద నుండి వ్యవసాయశాఖ సంప్రదింపులతో రసాయనిక మందులు నుండి కూడా ఈ మందులు వాడి సుమారు అనగా జింకు ఫాస్ఫైడ్ అల్యూమినియం 75 నుండి 80 శాతము వరకు ఎలుకల ఫాస్ఫైడ్ బిళ్ళలు కూడా వాడారు. ప్రయి సంతతి నరికట్టారు జిల్లాలో వున్న ధాన్య రక్షణ ఉద్యమం చేపట్టింది పూర్తిగా ఈ కార్యక్రమము చేపట్టి ది ఈ కార్యక్రమమునకు గ్రామ స్థాయి రక్షక బృందాలను ప్రతి గ్రామములోను గ్రామాభివృద్ధి అధికారి ముగురు నలుగురు రైతులతో కలసి ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖవారు సక్రమంగా ఈ ఎలుకల బెడద నిర్మూలించడానికి ఎర పెట్టుటకు ప్రత్యేక సమావేశాలు ఉన్నాయి ఏర్పాటుచేసి రైతులను హెచ్చరించారు రేడియో ద్వారా, కరపత్రాల ద్వారా, సమావేశాలు, చర్చలు ద్వారా రైతాంగానికి ఈ ఉద్యమం గురించి తెలియ చెప్పారు. కాని మిగిలిన 20 నుండి 25 శాతం రైతులకు అందుబాటులో లేని ప్రాంతాలకు వలసపోయి పెద్ద గట్లలోను కాలువ గట్లలోను మురుగు కాలువ గట్లలోను చెరువు గట్లలోను రహదార్ల ప్రక్కను బంజర్లు పుంతలలోను స్థావర మేర్పర్చుకొన్నవి. గత రెండు మాసాలుగా వేటాడి వేసారియున్న రైతులు తమ పొలాలలో వ్యయప్రయాసలకులోనై అరికట్టగలిగిన దాగియున్న ఈ ఎలుకల వెలి తెగలకు భ్రాంతి చెంది ఎలా దెబ్బ తీయాలని చాల ఆదుర్దాపడుతున్నారు.

డెల్టా ప్రాంతాలలో దాళ్వాలేని సమితులలో ఈ బెడద ఉధృతంగా ఉండుటవల్ల గ్రామానికి ఒక్కొక్కరి చొప్పున ఈ అదనపు సిబ్బందిని ప్రత్యేకంగా తరలించి ఒక్కొక్క వ్యవసాయ విస్తరణాధికారికి ఒక జిల్లా అధికారిని కేటాయించి గ్రామాలను పర్యటించి గ్రామ పంచాయతీల సర్పంచుల సహకారముతో సామూహిక నిర్మూలనా కార్యక్రమము భారీ ఎత్తున ఆగస్టు నెలలో ప్రత్యేకముగా విజయవాడలోని వ్యవసాయ జాయింట్ డైరెక్టరు అధ్వర్యమున జిల్లా వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరువారి పర్యవేక్షణలో అమలు జరుగుతోంది ఈ కార్యక్రమానికి జిల్లా కలక్టరు ప్రతి గ్రామ పంచాయితీకి రసాయనిక మందులు ఖరీదు చేసి ఉచితముగా ఇచ్చి, ఎలుకల సంతతి నరికట్టుటకు ఆదేశాలిచ్చారు ఈ సదుపాయాన్ని గ్రామ పంచాయతీల ద్వారా రైతులు సహకరించి సామూహికముగా ఎలుకలను అరికట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దక్షిణామూర్తి విజ్ఞప్తి చేస్తున్నారు.

మూషిక సంహార కార్యక్రమ ఫలితంగా మూకుమ్మడిగా చనిపోయిన ఎలుకలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ హెల్తు మరియు మునిసిపల్ ఇంజనీరింగు డిపార్టుమెంటు
తూర్పు సర్కిల్, గుంటూరు (ఆంధ్రప్రదేశ్)

టెండరు నోటీసు

1 ఈ దిగువ పనికి ఎల్. ఎస్. కాంట్రాక్టుమీద సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు పబ్లిక్ హెల్తు, తూర్పు సర్కిల్, అరండల్ పేట, 3 వ లైను గుంటూరు-522002 వారిచే నిర్ణయించబడిన తేదీలో 1, 2 మరియు 3 వ క్లాసులో రిజిష్టరు కాబడిన కాంట్రాక్టు దారులనుండి కోరబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము: టెండరుతో జతపరచ వలసినది @1½%	ధరావత్తు సొమ్ము: అగ్రిమెంటు సమయములో బ్యాంక్ గ్యారంటీ రూపమున చెల్లించవలసినది @1%	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి గడువు	టెండరు షెడ్యూళ్లు అమ్మకం ప్రారంభించు తేది	టెండరు షెడ్యూళ్ళ అమ్మకం ఆఖరు తేది	టెండరు దాఖలు చేయుటకు ఆఖరు తేది సమయం	టెండరు తెరచు తేది సమయం
1.	రాయదుర్గ మంచినీటి పథకమునకు ఒక లక్షగాలన్ల కెపాసిటీ 454600 లీటర్లు గ్రౌండులెవల్ మాసనరి రిజర్వాయరు పటిష్టత త్రవ్వకము మున్నగు పనులతోసహా కట్టుట	రు. 1650/-	రు. 1100/-	రు. 35 00	9 నెలలు	29-8-77	3-9-77	20-9-77 మధ్యాహ్నం 3 గంటల వరకు	20-9-77 మధ్యాహ్నం 3-30 గం॥

2 టెండరు డాక్యుమెంట్లు దరఖాస్తుపై సూపరింటెండింగు ఇంజనీర్ (పబ్లిక్ హెల్తు) తూర్పుసర్కిల్ అరండల్ పేట, 3 వ లైను, గుంటూరు 522002 వారి నుండి పొందవచ్చును షెడ్యూలు ఖరీదుపై నుదహరించిన ప్రకారము [తిరిగి యివ్వబడదు] ఏ ట్రెజరీ స్టేట్‌బ్యాంకు, రిజర్వు బ్యాంకులో లేదా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (పబ్లిక్ హెల్తు) కర్నూలు, "082 పబ్లిక్ హెల్తు శానిటేషన్ మరియు వాటరు సప్లయి - అదర్ రిసీప్ట్సు" హెడ్డు క్రింద చెల్లించి సదరు ట్రెజరీ చలాను దరఖాస్తుతో జతపరచి పంపవలెను మనియార్డర్లు, చెక్కులు అంగీకరింపబడవు టెండరు షెడ్యూలు ఖరీదు పోస్టల్ ఆర్డరు రూపమునగాని బ్యాంకు డ్రాఫ్టు రూపకంగానయినా చెల్లించవలెను నిర్ణయించిన తేదీతర్వాత షెడ్యూలుకుగాను చేరు దరఖాస్తులు సాధారణముగా పరిశీలించబడము జరుగదు

3 టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడును దాని కారణముచేగాని, తదితర ఆలస్యములకు లేదా డాక్యుమెంట్లు దరఖాస్తుదారులకు సకాలములో చేరక పోయినయెడలను డిపార్టుమెంటు బాధ్యత వహించదు అందువల్ల టెండరు పెట్టదలచినవారు తమ దరఖాస్తులను తగినంత ముందుగా పంపవలెను.

4 టెండరు డిపార్టుమెంటువారు సప్లయిచేసిన నిర్ణీత ఫారములలోనే దాఖలు చేయవలెను టెండరు సీలువేసిన కవరులో పెట్టి కవరుపైన పనిపేరు, టెండరుతెరచు తేదీ తెలుపుతూ "టెండరు" అని విపులముగా వ్రాయవలెను.

5. మనియార్డర్లు, చెక్కులు ధరావత్తు సొమ్ముక్రింద అంగీకరించబడవు ధరావత్తు సొమ్ము ట్రెజరీ చలాను రూపమునగాని లేక డిమాండు డ్రాఫ్టు రూపమునగాని లేక పోస్టల్ ఆర్డరు రూపమునగాని చెల్లించి సదరు టెండరుకు జతపరచవలెను.

6 గవర్నమెంటు ఆర్డరు నెం 1077 పి డబ్ల్యు డి ది 10-7-1967 ప్రకారము కాంట్రాక్టరుగా రిజిష్టరు అయిన టెండరుదారులు సదరు ఆర్డరు నకలును తమ టెండరు షెడ్యూలుకొరకై పంపు అర్జీకి జతపరచి పంపవలెను.

7 దిగువ టెండరు నోటీసులో నిర్ణయించబడిన షరతుల ప్రకారము తృప్తికరముగా పనిచేయుటకుగాను పై నుదహరించిన సొమ్ముగాక 7½% [మొత్తము పనివిలువ మీద] తదుపరి ధరావత్తు సొమ్ముక్రింద నిర్ణయించబడిన టెండరుదారుల వరుస బిలులనుండి మినహాయింపు చేయబడును

8 ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు టెండరు భాగంగాగాని, పూర్తిగాని అంగీకరించుటకు గుంటూరు పబ్లిక్‌హెల్తు సూపరింటెండింగ్ ఇంజనీరువారికి హక్కు కలదు.

(సం) వి. ప్రేమానంద్,
సూపరింటెండింగ్ ఇంజనీరు పబ్లిక్ హెల్తు
తూర్పు సర్కిల్, గుంటూరు

DIPR 762/77

బహుళజాతి కార్పొరేషన్ దోపిడీకి మచ్చుతునక కోకా-కోలా

లోక్‌సభలో పరిశ్రమల మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ఒక వర్ధమాన దేశంలో తక్కువ ప్రాధాన్యత - ఎక్కువ లాభం గల రంగంలో ఒక బహుళజాతి కార్పొరేషన్ ప్రవేశిస్తే అది ఎంతటి స్థానానికి చేరుకుంటుందో, ప్రభుత్వం అవసరమైనంతగా లేకపోతే బలహీనంగావున్న స్వదేశ పరిశ్రమను ఎలా కాలరాస్తుందో చెప్పేందుకు గత 25 సంవత్సరాలుగా మన దేశంలో నడిచిన కోకా-కోలా "గొప్ప ఉదాహరణ" అని పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

తన ఫ్యాక్టరీలను మూసివేసి 150 మంది కార్మికులను నిరుద్యోగులను చేసిన కోకా-కోలా వ్యవహారాలపై శ్రీ జ్యోతిర్మయిబాసు అర్జునసింగ్ బదౌరియాలు ఇచ్చిన సావధాన తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు.

పానీయాలను స్వదేశీ విజ్ఞానం ప్రాతిపదికపై తయారు చేయాలన్న విధానానికి జనతా ప్రభుత్వం కట్టుబడి వుందని ఈ ఖాతా కింద విదేశీ మారక ద్రవ్యం బయటకు పోరాదని శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు.

దేశంలోని కంపెనీలకు హాని కలిగించే రీతిగా ఈ రంగంలో బహుళజాతి కార్పొరేషన్‌ను అనుమతించటం వాంఛనీయంకాదని ప్రభుత్వం భావించిందన్నారు.

50వ దశకం ప్రారంభంలో భారతదేశానికి వచ్చినకోకాకోలా బొంబాయి కలకత్తా, ఢిల్లీ కాన్పూర్‌లలో 8 లక్షల-కాన్సన్ట్రేట్ దిగుమతి ప్రాతిపదికపై నాలుగు బాట్లింగ్ కంపెనీలను ప్రారంభించింది ప్రారంభ పెట్టుబడి రు 6 లక్షల 60వేలు.

1958/74 కాలందొరిగుమతులు లాభాలు, సర్వీసు ఛార్జీల వగైరా క్రింద రు 6 కోట్ల 87 లక్షలను విదేశీ మారకం రూపంలో తరలించుక వెళ్ళింది అదేకాలానికి మరో రు 3 కోట్ల 69 లక్షలు చెల్లించాలని కోరుకొంది. అంటే మొత్తం రు 10 కోట్లు

400 శాతంవరకూ లాభంవేసుకొని కాన్సన్ట్రేటును భారతీయ వ్యాపారులకు అమ్మింది. ఇందులో చాలా భాగం రహస్య రాయల్టీ రూపంలో వుంది కోకా-కోలా వంటి విదేశీ బ్రాండ్ పేర్ల వినియోగం కొనసాగింపుపై, దరఖాస్తులను పరిశీలిస్తున్న రిజర్వ్ బ్యాంకు ముందు ఇప్పుడీ విషయం వుందని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

స్వదేశీ పరిజ్ఞానం

మైసూరులోని ఆహార సాంకేతిక విజ్ఞాన పరిశోధనా సంస్థ రూపొందించిన కాన్సన్ట్రేట్ వాణిజ్య ప్రయోగానికి తక్షణం సిద్ధంగా వుందని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు. భారతీయ పానీయాల ఉత్పత్తిదారులు దీన్ని వినియోగించుకోగలరని తాను విశ్వసిస్తున్నానన్నారు.

హైదరాబాద్‌లోని జాతీయ పోషకాహార పరిశోధన సంస్థ కోకాకోలా కాన్సన్ట్రేటును విశ్లేషించి మత్తు ప్రభావమేగాక, అది అసలు పెరుగుతున్న పిల్లల ఆరోగ్యానికి హానికరమని అభిప్రాయపడిన విషయాన్ని శ్రీ ఫెర్నాండెజ్ అంగీకరిస్తూ ఈ విషయాన్ని తన సహచరుడు శ్రీ రాజ్ నారాయణ్ పరిశీలింతగలరన్నారు.

కోకా కోలాకు చెందిన విల్లియం అనే వ్యక్తి టూరిస్టు వీసాపై 1975 జూన్ లో భారతదేశం వచ్చారని, జనతా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆయన ఇక్కడే వుండటం విదేశాంగ మంత్రిత్వ శాఖ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ పెద్ద మనిషి రెండు నెలల కితం ఇక్కడ నుండి వెళ్ళిపోయి కోకా కోలా వ్యవహారాలు చూడటానికి తిరిగి భారతదేశం రావడానికి అనుమతించవలసిందిగా కోరారు ప్రస్తుతం దేశంలో కోకా కోలా కార్యకలాపాలే లేనందున ఆయన తిరిగి రావడానికి అనుమతి ఇవ్వడం జరగదు అని పరిశ్రమల మంత్రి స్పష్టీకరించారు.

బ్రహ్మచారికి యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

స్వామి ధీరేంద్ర బ్రహ్మచారికి ఢిల్లీ హైకోర్టు నేడు షరతులతో కూడిన యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేసింది. అయనపై పెట్టిన కేసుల సందర్భంగా ప్రశ్నించేందుకు ఎప్పుడు అవసరమైతే అప్పుడు హాజరుకావాలని తెలిపింది. పోలీసులు ఒకవేళ బ్రహ్మచారిని అరెస్టు చేసినచో, ఆయన రు. 10 వేలకు బాండు యింకా రెండు మొత్తాలకు హామీలుయిచ్చి విడుదల కావచ్చని తెలిపింది.

న్యూఢిల్లీలోని తన పరిశోధన సంస్థకు మంజూరుచేసిన డబ్బులో రు 25 లక్షలు దుర్వినియోగం చేశారని ఆరోపణపై కోర్టులో కేసు పెట్టారు.

రాష్ట్రపతి స్వాతంత్ర్యదినోత్సవ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 14వ తేదీ రాత్రి 8 10 గంటలకు రాష్ట్రపతి శ్రీ ఎన్ సంజీవరెడ్డి జాతి నుద్దేశించి ఆకాశవాణిలో ప్రసంగిస్తారు

ఈ సందేశాన్ని ఆకాశవాణి అన్ని కేంద్రాలు రిలే చేస్తాయి

బోనస్ సమస్యపై వెంటనే ప్రకటనకు డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 8

కార్మికుల బోనస్ సమస్యను వెంటనే పరిష్కరించి, ఆ నిర్ణయాన్ని త్వరితంగా ప్రకటించాలని నేడు లోకసభలో కోరడం జరిగింది

ఈ విషయాన్ని 377 నిబంధన క్రింద మార్క్సిస్టు సభ్యులు శ్రీ దినేన్ భట్టాచార్య, కాంగ్రెస్ సభ్యులు శ్రీ వాయలార్ రవి సభలో లేవనెత్తుతూ 'ఓనం', 'దుర్గపూజ' లాంటి పండుగలు త్వరలో రానున్న దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరారు.

ఈ సమస్యపై వెంటనే నిర్ణయాన్ని ప్రకటించకపోతే కార్మికులు సహించి వూరుకోరని, ఆందోళనలకు పూనుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని శ్రీ భట్టాచార్య అన్నారు

శ్రీ వాయలార్‌రవి మాట్లాడుతూ ఈ విషయమై ప్రధానిని, కార్మిక మంత్రిని కలుసుకోవడానికి తన రాష్ట్రం నుండి అఖిలపక్ష ప్రతినిధివర్గం వచ్చిందని తెలిపారు.

నేడు బడ్జెట్ సమావేశం ఆఖరు రోజు కావడంచేత 377 నిబంధన కింద ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను సభలో లేవనెత్తడానికి అనేకమంది సభ్యులను స్పీకర్ శ్రీ కె ఎస్. హెగ్డే అనుమతించారు

కలకత్తారేవుకు సంబంధించిన అంశాన్ని మార్క్సిస్టు సభ్యులు శ్రీ కె పి. హల్దార్ లేవనెత్తారు. గంగానది నుండి హుగ్లీకి కనీసం 40 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించడానికి అనుమతినివ్వనిచో ఈ రేవు రక్షించబడదని అన్నారు ఫరక్కాపై జరిగే ఏ ఒప్పందానికైనా ఈ సమస్యను దృష్టిలో వుంచుకోవాలని కోరారు

కర్నాటకకు ఇచ్చిన కరువు సహాయక నిధులు ఎలా ఖర్చుచేసేంది విచారణ జరపాలని జనతా సభ్యులు శ్రీ సంజీవగౌడ డిమాండ్ చేశారు ఆ సొమ్ము సక్రమంగా ఖర్చుచేయలేదని ఫిర్యాదు చేశారు.

మహారాష్ట్ర, కర్నాటక సరిహద్దు వివాదాన్ని త్వరగా పరిష్కరించాలని పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ సభ్యులు శ్రీ కేశవరావ్‌ధోంగ్డే కోరారు.

చిన్న భవనానికి రాష్ట్రపతి నివాసం మార్పు?

న్యూఢిల్లీ, ఆగస్టు 8

రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి తన నివాసాన్ని రాష్ట్రపతి భవనంనుండి చిన్న భవనానికి మార్చవచ్చునని తెలుస్తున్నది

అత్యున్నత పదవుల్లో వున్నవారు నిరాడంబరత విషయంలో ప్రజలకు ఆదర్శంగా వుండాలని ఆయన అభిప్రాయ పడుతున్నందున నివాసగృహం మార్చాలన్న ఆలోచన వచ్చింది.

అయితే ఈ విషయంపై తుదినిర్ణయం తీసుకోలేదని అభిజ్ఞవర్గాలు తెలిపాయి అంగరక్షకుల భవితవ్యం సిబ్బంది సంఖ్య, రాష్ట్రపతి సెక్రటేరియట్, రాష్ట్రపతి భవనాన్ని ప్రత్యామ్నాయంగా ఎలా వినియోగించాలి అన్న విషయాలు ప్రస్తుతం పరిశీలనలో వున్నాయి విదేశాలనుండి వచ్చే అధినేతలను ఎక్కడ వుంచాలి అన్న విషయాన్ని కూడా పరిశీలించవలసి వుంది.

ఈ విషయంపై త్వరలో నిర్ణయం తీసుకోబడుతుందని అభిజ్ఞవర్గాల కథనం

త్వరలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ

25 మందికి స్థానం

న్యూఢిల్లీ ఆగస్టు 8

ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ త్వరలో తన మంత్రివర్గాన్ని విస్తరించనున్నారు మొత్తం 25 మంది జూనియర్ మంత్రులను చేర్చుకొనవచ్చునని తెలుస్తున్నది ఇందులో 20 మందిని స్టేట్ మంత్రులుగా, అయిదుగురిని 'డిప్యూటీ మంత్రులుగా నియమించవచ్చునని తెలుస్తున్నది.

ప్రస్తుతం శ్రీ దేశాయ్ మంత్రివర్గంలో 19 మంది కాబినెట్ మంత్రులు వున్నారు

మంత్రివర్గ విస్తరణ సందర్భంగా కొంతమంది మంత్రుల శాఖలను కూడా ప్రధాని మార్చవచ్చునని తెలుస్తున్నది.

సాంఘిక కార్యకర్తల అసోసియేషన్

హైదరాబాద్, ఆగస్టు 8

హైదరాబాద్‌లోని సుల్తాన్ బజారు ప్రాంతంలో అక్షరాస్యత, సాంస్కృతిక రంగాలలో పనిచేసే 18 సంస్థలు జూలై 31న సమావేశమై సుల్తాన్‌బజార్ సాంఘిక కార్యకర్తల అసోసియేషన్ ఏర్పరచాలని నిర్ణయించారు.

సమావేశ ప్రారంభంలో శ్రీ వై వెంకటేశ్వరరావు మృతికి రెండు నిమిషాలపాటు మౌనం పాటించబడింది

అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ కె యస్. విశ్వానందరావు, శ్రీ కె. న్నయ్య ఎన్నికయ్యారు

ఖాళీమీసా వారంట్లు

లోక్‌సభలో చరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

1975 జూన్ 26న తాను సంతకం చేసిన ఖాళీ మీసా వారంట్ ఉండే అవకాశాన్ని ఢిల్లీ పూర్వపు డిప్యూటీ కమిషనర్ ఒప్పుకున్నట్లు హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

అయితే పూర్తిగా ధృవీకరించి చెప్పడానికి అసలు కాయితం ఇతర పత్రాలను చూడవలసి వుంటుందని నాటి డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నట్లు మంత్రి తెలిపారు.

ఆ డిప్యూటీ కమిషనర్ సంతకంచేసినట్లు చెప్పబడుతున్న ఖాళీ మీసా వారంట్ ఫొటో స్టాట్ కాపీని ఢిల్లీ పత్రిక ప్రచురించడంపై చరణ్ సింగ్ ఒక ప్రకటన చేశారు నిర్బంధించవలసిన వ్యక్తి వివరాలు లేని పత్రం ప్రచురణ ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు

డిప్యూటీ కమిషనర్ సంజాయిషీ మేరకు - ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ 1975 జూన్ 25న ఒక సమావేశం ఏర్పాటుచేశారు ప్రతిపక్ష సీనియర్ నాయకులను చాలా మందిని యాంత్రికంగా తక్షణం మీసా క్రింద అరెస్టు చేయాలని ఉత్తర్వు లిచ్చారు. పోలీసు చీఫ్ జాబితాల మేరకు డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులివ్వాలని ఆదేశించారు.

వారంటుల జారీ అరెస్టులు త్వరత్వరగా జరగాలని లెఫ్టినెంట్ గవర్నర్ నుండి ప్రధాన కార్యాలయం నుండి నిరంతరం ఒత్తిడి ఉండి ప్రతి డిటెన్షన్‌ను తాను వ్యక్తిగతంగా ఆమోదించినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. అయితే కొన్ని కేసుల్లో వారంట్ పత్రాలపై తాను సంతకాలు చేయగా పేర్లు వివరాలురాసేందుకు ఇతర వ్యక్తుల కిచ్చారని చెప్పారు.

1975 జూన్ 26వ తేదీన 69 వారంటులు జారీ చేశారు ఇది చాలా తీవ్ర సమస్య అనీ, దర్యాప్తు అవసరమనీ చరణ్ సింగ్ అన్నారు షా కమిషన్ ముందు ఈ వివరాలుంచాలని ఢిల్లీపాలక యంత్రాంగాన్ని అడగనున్నామనీ, షా కమిషన్ కోరితే మరింత వివరంగా దర్యాప్తు సాగిస్తామనీ చెప్పారు.

తెలియ చేశారు.

శ్రీ కన్వర్‌లాల్ గుప్తా లేవనెత్తిన ఈ విషయంపై మంత్రి ప్రకటన చేస్తూ జూన్ 22న ప్రశ్నకు అత్యవసర పరిస్థితికాలంలో ఏ ప్రదేశాల్లో జైళ్ళలో లాఠీఛార్జి జరిగిందన్న విషయమై సమాచారం కోరబడిందని తెలిపారు.

తన సమాధానంలో అత్యవసర పరిస్థితి కాలంలో జైళ్ళలో లాఠీఛార్జీ జరిపిన విషయమై 15 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలనుండి సమాచారం కొరకు ఎదురు చూస్తున్నట్లు 16 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు ఆ కాలంలో జైళ్ళలో లాఠీఛార్జీలు జరగలేదని సమాచారం పంపాయని తెలియ చేసినట్లు శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

కేంద్ర పాలితమైన ఢిల్లీ రెండో కేటగిరిలో వుందని అన్నారు.

జూన్ 28న శ్రీ కన్వర్‌లాల్‌గుప్తా వ్రాసిన లేఖలో అత్యవసర పరిస్థితి కాలంలో తాను ఢిల్లీలోని తిహార్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో వున్నట్లు, అక్కడ లాఠీఛార్జి జరిగింది తాను స్వయంగా చూశానని తెలిపారు. అదే జైలులో శ్రీ చరణ్‌సింగ్‌కూడా వుండడం వలన ఆయనను కూడా ఈ విషయం తెలిసి వుండాలని పేర్కొన్నారు.

తిహార్ జైల్లో లాఠీఛార్జీపై న్యాయ విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

అత్యవసర పరిస్థితి కాలంలో ఢిల్లీలోని తిహార్ జైల్లో జరిగిన లాఠీఛార్జీపై న్యాయ విచారణ జరిపించ దలచినట్లు నేడు లోక్‌సభలో హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్

గుంటూరు ఆసుపత్రి మాజీ మెడికల్ అధికారి బరతరఫ్

హైదరాబాద్, ఆగస్టు 8

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మాజీ మెడికల్ అధికారి డా॥ సి. రాధాకృష్ణారెడ్డిని రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్‌తో సంప్రదించి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ డిస్‌మిస్ చేశారు. ఈ చర్య వెంటనే అమలులోకి వస్తుంది ఆయన ఒక క్రిమినల్ కేసులో శిక్షింపబడినందున ఈ చర్య తీసుకున్నారు.

డా॥ రాధాకృష్ణారెడ్డికి 120 (బి), 167, 197, 218 ఐ. పి. సి. చట్టంక్రింద శిక్ష వెయ్యబడింది.

డా॥ రాధాకృష్ణారెడ్డి క్రిమినల్ కేసులో శిక్షింపబడినందువల్ల ఆయనను సర్వీసునుండి అనర్హుడిగా పరిగణించి డిస్‌మిస్ చెయ్యడం జరిగిందని ఉత్తర్వులో గవర్నర్ పేర్కొన్నారు. (పి. వి.)

మకారియోస్ అంత్యక్రియలు

నికోసియా ఆగస్టు 8

బుధవారం మరణించిన సైప్రస్ స్వాతంత్ర్య నిర్మాత ఆర్చిబిషప్ మకారియోసను నేడిక్కడ ఖననం చేశారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ప్రాంతీయ భాషల్లో బోధన

—ప్రధాని మొరార్జీదేశాయ్ సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 8

వ్యవసాయ విశ్వ విద్యాలయాల్లో ప్రాంతీయ భాషలను బోధనా భాషగా ప్రవేశ పెట్టాలని ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సూచించారు

దేశంలో వ్యవసాయ అభివృద్ధికిగాను ప్రజల భాషలో బోధన వుండటం అవసరమని అన్నారు ఇందుకు అనుగుణంగా వ్యవసాయ విశ్వ విద్యాలయాలు తమ కార్యకలాపాలను మార్చుకోవాలని చెప్పారు.

తనను కలుసుకున్న వ్యవసాయ విశ్వ విద్యాలయాల వైస్ చాన్సలర్లనుద్దేశించి శ్రీ దేశాయ్ ప్రసంగించారు

వ్యవసాయ కుటుంబాల నుండి వచ్చే విద్యార్థులకు ఆచరణ విషయంలో ప్రాధాన్యత యివ్వాలని అన్నారు ఆవిధంగా చేస్తే వారు తిరిగి తమ పొలాలకు వెళ్ళి ఉత్పత్తిని పెంచగలరని చెప్పారు.

వ్యవసాయం విద్యలపై దేశ భవిష్యం ఆధారపడివుంది, అందుచేత ఈ లక్ష్యానికి అనుగుణంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు మారాలి అన్నారు.

రైతులకు నూతన సాంకేతిక పద్ధతులను తెలియచేసి దిగుబడి పెరిగేట్లు వ్యవసాయ క్షేత్రాలను ప్రదర్శన క్షేత్రాలుగామార్చాలని అన్నారు. వీటిలో ప్రతిగ్రామానికి చెందిన నలుగురు లేదా అయిదుగురు రైతులకు నూతన సాంకేతిక పద్ధతులలో శిక్షణ యివ్వాలని చెప్పారు.

దాని ప్రభావం బహుముఖంగా వుండగలదని చెప్పారు

విశ్వవిద్యాలయాలు బోధనా పద్ధతులను మార్చాలని, థియరీకంటే ప్రాక్టికల్‌కు ప్రాధాన్యతయిస్తే విద్యార్థులు తాము నేర్చుకున్నదాన్ని అమలుపెట్టగలరన్నారు

ఉత్పత్తిని పెంచటానికి ప్రోత్సాహం చేందుకు సన్నకారు, మధ్యతరగతి రైతులకు ప్రత్యేక బహుమతులు ఏర్పాటుచేయడం పట్ల సుముఖత వ్యక్తంచేశారు

తక్కువ వ్యయంతో అధికోత్పత్తిని సాధించే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలన్నారు

ప్రకృతిని జయించటానికి ప్రయత్నించే బదులు దానితో సర్దుబాటుకు ప్రయత్నించాలని వ్యవసాయ శాస్త్రజ్ఞులకు ఆయన సూచించారు.

అవనిగడ్డలో డిగ్రీ కళాశాలకు ప్రారంభోత్సవం

మంత్రి శ్రీ బాట్టంచే

అవనిగడ్డ, ఆగస్టు 8

కృష్ణాజిల్లా, అవనిగడ్డలో రాష్ట్ర సాంకేతిక విద్యా మంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి ఈ నెల 4న డిగ్రీ కళాశాలకు ప్రారంభోత్సవం చేశారు

రాష్ట్రంలో విద్యారంగం ఎంతో అభివృద్ధి చెందిందని. ఈ ఏడాది విద్యకు రు. 160 కోట్లు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యా ప్రమాణం పెరిగిందేగాని తగ్గలేదని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ యం ఆర్. అప్పారావు అవనిగడ్డలో డిగ్రీ కళాశాలకు కృషిచేసిన విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావును అభినందిస్తూ ఉన్నత విద్యనభ్యసించేందుకు వీలుగా యూనివర్సిటీలో ప్రవేశపరీక్ష ఉత్తీర్ణులయ్యే పథకం అమలు జరుపుతున్నామని తెలిపారు

విద్యాసంస్థల్లో సీట్ల కొరత హెచ్చుగా వుందన్నారు.

ఇంకా శ్రీయుతులు యస్. దాస్‌దేవిడ్ [చిలకలూరిపేట] విధానసభ్యులు శ్రీ కనుమూరి సోమేశ్వరరావు, శాసన మండలి సభ్యులు శ్రీ కమ్మిలి అప్పారావు, బందరు కె సి సి. బ్యాంకు చైర్మన్ శ్రీ ఘంటా కృష్ణమూర్తి, శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి వేమూరి శ్రీ నారాయణమూర్తి శ్రీ కాశీనాథుని పూర్ణమల్లిఖార్జునరావులు మాట్లాడారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ మండలి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ యిక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కాలేజి డిగ్రీ కాలేజీ కమిటీ అధ్యక్షులు శ్రీ సనకా నాగపయ్య స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ పెద్ది శ్రీనివాసరావు కమిటీ నివేదిక చదివారు ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణారావు కళాశాల నివేదికను చదివారు. కమిటీ కార్యదర్శి శ్రీ కంఠంనేని వెంకటేశ్వరరావు, సభ్యుడు శ్రీ భోగాది అవనరావు, మంత్రికి స్వాగత పత్రాలు సమర్పించారు

ఈ ఉత్సవంలో డి ఇ ఓ శ్రీరామచంద్రన్ పిళ్ళై గుంటూరు జిల్లా డి.ఇ ఓ శ్రీ ఇస్కో వసంతకుమార్, శ్రీ అన్నవరెడ్డి సత్యనారాయణ, శ్రీ కోట కేశవ పెరుమాళ్ళు శ్రీ ఇ. వి. సుబ్బారావులు పాల్గొన్నారు.

కాలేజీ కమిటీ కార్యదర్శి శ్రీ యం. రామారావు వందన సమర్పణ చేశారు.

హౌసింగ్ బోర్డుచే విజయవాడలో వందఇళ్ళ నిర్మాణం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 8

మధ్యతరగతి, అల్పాదాయ కుటుంబాలకు వంద యిళ్ళు నిర్మించటానికి విజయవాడలో 48 ఎకరాలు సేకరిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో ఆయన యిందుకు సంబంధించిన వివరాలు తెలిపారు

బెంజికంపెనీ సమీపాన యీ స్థలాన్ని సేకరిస్తున్నారు. రాష్ట్ర హౌసింగ్‌బోర్డు యీ గృహాలను నిర్మిస్తుంది 60 శాతం గృహాలను అల్పాదాయ వర్గాలకు బలహీన వర్గాలవారికి 40 శాతం మధ్య తరగతులకు కేటాయిస్తారు

విజయవాడలో హౌసింగ్‌బోర్డు కార్యకలాపాలు లేకపోవటాన్ని పత్రికా విలేకరులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. సహకార సొసైటీల పేరుతో కొన్ని ప్రాంతాలలో అనేకసంవత్సరాల క్రితం సేకరింపబడిన స్థలంలో నిర్మాణం కూడ జరగటం లేదు.

సహకార గృహ నిర్మాణ సంఘాల సమస్యలను పరిష్కరించటానికి యీనెల 11 12 తేదీలలో హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరగనున్నట్లు మంత్రి తెలిపారు.

మరో 3100 గ్రామాల్లో పోస్టాఫీసులు

న్యూఢిల్లీ ఆగస్టు 8

దేశంలో ప్రస్తుత సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో మరో 3100 పోస్టాఫీసులు తెరవడానికి, మరో 50 వేల గ్రామాలకు సంచార పోస్టాఫీసు సౌకర్యాలు కల్పించేయడానికి జనతా ప్రభుత్వం పూనుకుంటుందని నేడు పార్లమెంటు ఉభయ సభల్లో కమ్యూనికేషన్ల శాఖమంత్రి బ్రిజ్‌లాల్‌వర్మ ప్రకటించారు.

ఈ సంవత్సరం ఆఖరుకు దాదాపు అన్ని గ్రామాలకు ప్రతిరోజూ ఉత్తరాల బట్వాడా పథకం విస్తరింపచేయగలమని భావిస్తున్నట్లు తెలిపారు.

ఈ సంవత్సరంలోనే మరొక లక్ష గ్రామాల్లో పోస్టుబాక్సులు ఏర్పాటుచేసే పథకం రూపొందించ బడిందని, ప్రస్తుతం అలాంటి పోస్టుబాక్సులు దాదాపు 2 లక్షల గ్రామాల్లో వున్నాయని తెలిపారు

తన మంత్రిత్వశాఖ తలపెట్టిన స్థూలంగా విధాన సంబంధమైన మార్పులను ఆయన వివరిస్తూ ఇకముందు గ్రామీణ ప్రాంతాల్లో టెలి కమ్యూనికేషన్ సదుపాయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించిందని తెలిపారు.

ఇంతకుముందున్న విధానం ప్రకారం 10 వేల జనాభా వున్న అన్ని జిల్లా, సబ్ డివిజనల్, తాసిల్, బ్లాకు ప్రధాన కేంద్రాలకు టెలిగ్రాఫ్, టెలిఫోన్ సదుపాయాలు కల్పించబడ్డాయని, ఈ కొత్త విధానం ప్రకారం 5 వేల జనాభా వున్న గ్రామీణ ప్రాంతాలకు, 2500 మంది జనాభా వున్న వెనుకబడిన ప్రదేశాలకు పబ్లిక్‌కాల్ ఆఫీసులు, టెలిగ్రాఫ్ ఆఫీసులు తెరవబడతాయని మంత్రి చెప్పారు.

ముఠా కార్మికుల, వర్తకుల చర్చలు వాయిదా

కొనసాగుతున్న సమ్మె

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఆగస్టు 8

ముఠా కార్మికుల వర్తక ప్రతినిధుల మధ్య నేడు జరిగిన చర్చలు తిరిగిరేపటికి వాయిదా పడ్డాయి.

జిల్లా లేబర్ ఆఫీసర్ శ్రీ డి జోగిరెడ్డి సమక్షంలో నేటి మధ్యాహ్నం 12 గంటల నుండి ఏ కొంత లేకుండా ఎనిమిది గంటల పాటు చర్చలు జరిగాయి తిరిగి రేపు మధ్యాహ్నంఒంటి గంటకు వాయిదా పడ్డాయి

సమ్మె నేడు విజయవంతంగా కొనసాగింది సరుకుల ఎగుమతి దిగుమతులు స్తంభించడంతో నిత్యావసర వస్తువుల ధరలు కొద్ది కొద్దిగా పెరుగుతున్నాయి

సమ్మెకు సంఘీభావంగా మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యానగల పట్టణయువజనసంఘం ఆధ్వర్యాన నేటి ఉదయం ప్రదర్శన జరిగింది. ప్రదర్శన అనంతరం శ్రీ కోనాడ రామమోహనరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది శ్రీ పి దివాకర్, శ్రీ జల్లిపల్లి శ్రీరాములు శ్రీ టి. సుబ్బారెడ్డి శ్రీ ఉప్పలపాటి వెంకట సుబ్బారాజు శ్రీ కె కోటయ్యలు యీ సభలో ప్రసంగించారు

కమ్యూనిస్టు సమితి పిలుపు

పట్టణ కమ్యూనిస్టు సమితి, శాఖాకార్యదర్శుల, ప్రజాసంఘాల బాధ్యుల విస్తృత సమావేశం శ్రీ వేమూరి నాగేశ్వరరావు అధ్యక్షతన నిన్న జరిగింది.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, ముఠా కార్మికుల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు ముఠా కార్మికుల ఐక్య పోరాటాన్ని వివరించారు

సామిల్ అండ్ టింబర్ డిపో వర్కర్సు యూనియన్ అధ్యక్షుడు శ్రీ పోలుకొండ సుబ్బారావు అధ్యక్షతన సమావేశమై రేపు జరుగు ప్రదర్శనలో పాల్గొనాలని నిర్ణయించింది

సమ్మెకు సంఘీభావంగా నేటి సాయంత్రం పాతబస్తీలో బహిరంగసభ జరిగింది శ్రీ బొల్లి చిన్నయ సభకు అధ్యక్షత వహించారు కార్మికుల సంఘీభావాన్ని ప్రకటిస్తూ పబ్లిక్ టాకీ, వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కె వెంకట నారాయణ, పట్టణ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ నాగరవి ప్రసంగించారు.

ముఠా కార్మికుల సమ్మెకు బ్యాంకుఉద్యోగులతోడ్పాటు

నేడిక్కడ జరిగిన బ్యాంకు ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం ముఠా కార్మికుల సమ్మెకు తోడ్పాటును ప్రకటించింది.

కార్మికుల న్యాయమైన కోర్కెలను ఆమోదించడం ద్వారా ఆందోళన విరమింపజేయడానికి చూడాలని యాజమాన్యాలకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

హైదరాబాదులో పాటియాలా బ్యాంక్ బ్రాంచి ఏర్పాటు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు ఆగస్టు 8

రాష్ట్రంలో పాటియాలా స్టేట్ బ్యాంక్ మొదటి బ్రాంచిని యిక్కడి ఆబిడ్సురోడ్‌లో శ్రీ జి పుల్లారెడ్డి భవనం మొదటి అంతస్తులో నేటి ఉదయం తెరిచారు. ఇది స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ దేశం మొత్తంమీద యిది 270 వ శాఖ.

ఈ శాఖకు ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ బి. పి. ఆర్. విఠల్ ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు పరపతి సౌకర్యాలను ముమ్మరంగా విస్తరింపాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

పంజాబు గ్రామీణ ప్రాంతాలలో ఈ బ్యాంకుకుగల అనుభవాన్ని మెచ్చుకుంటూ, పంజాబు, ఆంధ్ర ప్రదేశ్ సమస్యలలో సామ్యమున్నదని ఆయన అన్నారు.

దక్షిణ భారత ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందిన ఈ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి విరివిగా పరపతి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతో వుందన్నారు బ్యాంకులకు అనుబంధంగా రాష్ట్ర ఆర్థిక శాఖలో "వ్యవస్థాగత ఆర్థిక విభాగం" పనిచేస్తున్నదని ఆయన అన్నారు.

జిల్లా స్థాయిలో విస్తరించబడిన కార్యక్రమాలకు ప్రాధాన్యత యివ్వడంతో పాటు పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలకు ఆర్థిక సహాయం చేసే పథకాలను రాష్ట్ర స్థాయి కమిటీలు రూపొందిస్తున్నాయన్నారు.

బ్యాంకు స్వర్ణోత్సవ సంవత్సరంలో ప్రవేశిస్తున్నందుకు అభినందిస్తూ శ్రీవిఠల్, రాజధాని నగరమైన హైదరాబాదులో 38 వివిధ బ్యాంకులకు చెందిన 260 శాఖలున్నాయన్నారు.

అతిథులకు స్వాగతం చెపుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్ ఎస్. సాహ్నీ, ఈ బ్యాంకును 1917 లో పాటియాలా మాజీ రాజా భూపేంద్రసింగ్ ఏర్పాటుచేశారనీ, గత సంవత్సరం వరకు యిది రు. 146 కోట్ల డిపాజిట్లను సమీకరించిందనీ, రు. 112 కోట్లు అప్పులుగా యిచ్చిందని అన్నారు బ్యాంకు రీజినల్ మేనేజరు శ్రీ ప్రభుదయాళ్ బ్యాంకు ఉద్యోగులను పరిచయం చేశారు. బ్రాంచి మేనేజర్ శ్రీ ఆర్. ఎ. అరోరా వందన సమర్పణ చేశారు.

తిరువూరు తాలూకాకు సాగర్‌నీటికై రు. 1 కోటి వ్యయం: మంత్రి చనుమోలు వెంకట్రావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 8

తిరువూరు తాలూకాకు సాగర్ నీరు తీసుకురావటానికి యీ సంవత్సరం ఒక కోటి రూపాయలు వ్యయం చేయనున్నారు. రోడ్లు, భవనాలశాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు నేడిక్కడ యీ విషయాన్ని వెల్లడించారు. ధనం కేటాయించబడిందని, దానిని యీ సంవత్సరమే వ్యయం చేస్తారని తెలిపారు.

రాష్ట్రంలో ఒక జిల్లా నుండి మరో జిల్లాకు విమాన ప్రయాణ సౌకర్యం

ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు విమానాలను ప్రయాణ సౌకర్యంకై నడపాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన కొంతమంది పైలెట్లు ఒక ప్రైవేట్ కంపెనీని స్థాపించారు ఈ కంపెనీద్వారా విమానాలను వాణిజ్య పరంగా నడపాలని ప్రయత్నిస్తున్నారు ఇందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతికై దరఖాస్తు పంపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా దరఖాస్తును పంపారు. రాష్ట్ర మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు యిష్టాగోష్ఠిగా యీవిషయాన్ని వెల్లడించారు

ఆంధ్ర ప్రదేశ్‌లో రాజమండ్రి, కడప మొదలగు చోట్ల విమానాలు దిగటానికి అవసరమైన ఎయిర్ స్ట్రిప్‌లు వున్నాయి. వీటిని వినియోగించుకొని ప్రయాణీకుల సర్వీసు నడపాలని ప్రయత్నం జరుగుతున్నది.

శ్రీ గార్గ్ ప్రభృతులపై దాడికి శ్రీ రాజేశ్వరరావు ఖండన

న్యూఢిల్లీ ఆగస్టు 8

సుప్రీం కోర్టు న్యాయవాది కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఆర్. కె. గర్గ్ ప్రభృతులపై భూస్వాముల దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నిన్న యిక్కడ ఖండించారు.

ఉత్తర ప్రదేశ్‌లో హరద్వార్ వద్ద మున్న శ్రీ గర్గ్‌తో పాటు శ్రీయుతులు ప్రధాన్ బ్రహ్మానంద్ రాధేశ్యామ్, జబీర్‌సింగ్, ప్రొఫెసర్ శ్యామ్‌సింగ్ నహాన్ ఇంకా రుహాల్కి గ్రామ వ్యవసాయ కార్మికుల పై భూస్వాములు దాడిచేసి కొట్టిన విషయం విదితమే

"వ్యవసాయ కార్మికులకు సంబంధించిన భూములను తిరిగి లాక్కోవాలని భూస్వాములు చూస్తున్నారు ఆ భూముల్లోని వరి, చెరకు పంటలను నాశనం చేశారు" అని శ్రీ రాజేశ్వరరావు ఒక ప్రకటనలో వెల్లడించారు.

వ్యవసాయ కార్మికుల డిమాండ్లను కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తోంది రుహాల్కి గ్రామంలో హరిజనులను భూస్వాములు బలవంతంగా వెళ్ళగొట్టి గుంజుకున్న భూములను తిరిగి హరిజనులకే ఇవ్వాలి బలవంతంగా వెళ్ళగొట్టిన సమయంలో హరిజనుల వరి చెరుకుపంటలకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలి, హరిజనులపై అత్యాచారాలు సాగించడానికి సిద్ధంగా ఉన్న వారి మోహరింపును దెబ్బతీయాలి దేశ మంతటా భూస్వాముల్లో కొత్తగా వచ్చిన ఈ బరితెగింపును నిర్మూలించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. దాడిదార్లను శిక్షించాలి

ఎన్నికల ఫలితాల మలుపుగా జరిగినదికాదు జనతాపార్టీ అధికారంలోకి రావడంతో భూస్వాములు, స్వార్థపర వర్గాలకు గుండె నిబ్బరం పెరిగింది హరిజనులు వెనుకబడిన వర్గాల భూముల్ని విడిపించి వెనక్కి లాక్కోవడం ప్రారంభించారు "మా ప్రభుత్వం వచ్చింది. మా కిష్టం వచ్చినట్లు చేస్తాం" అని ప్రచారం చేసుకుంటున్నారు భూగరిష్ఠ పరిమితి, ప్రభుత్వ భూముల పంపకం, వెట్టిచాకిరి రద్దు రుణాల రద్దులాంటి చర్యలన్నీ ఎప్పుడో పోయాయంటున్నారు ఇప్పుడిక తమ ఇష్టారాజ్యమని చెప్పుకున్నారు

ఇలాంటి పాశవికమైన దాడులు ఉత్తర ప్రదేశ్ బీహార్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో జరిగాయి అమానుషమైన ఈ అత్యాచారాలు ప్రతిపాదకులకీ కనువిప్పులవుతాయని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

గ్రామీణ పేదలపై ఇలాంటి అత్యాచారాలు దాడులు జరిగినపుడు వాటిని అణిచివేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం కావడం దురదృష్టకరమని, దీనినొక జాతీయ సమస్యగా చేపట్టి రక్తదాహంతో పెచ్చరిల్లిన భూస్వాములు, స్వార్థపరవర్గాల దాడులనుండి గ్రామీణ పేదలకు రక్షణ కల్పించేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై జాతీయ ప్రజాతంత్ర పార్టీలు కార్మిక ప్రజాసంఘాలు సమైక్యంగా ఒత్తిడి చేయాలని శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టుపార్టీ శాఖలన్నీ దీనిని ప్రధాన సమస్యగా తీసుకుని, ఈ ప్రతిఘటనను అంతటా అఖిల భారత వ్యాప్తి ఉద్యమంగా సాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

సభలు–సమావేశాలు

తూర్పు గోదావరి జిల్లా యువజన సమాఖ్య కార్యవర్గ విస్తృత సమావేశం రాజమండ్రి ఆఫీసులో ఈనెల 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది

• • •

పిఠాపురం తాలూకా యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం ఈ 13వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఉప్పాడ కొత్తపల్లిలో జరుగుతుంది.

• • •

ముమ్మిడివరం తాలూకా యువజన విద్యార్థి సమాఖ్య కార్యకర్తల సమావేశం ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ముమ్మిడివరంలో జరుగుతుంది

• • •

అమలాపురం తాలూకా యువజన విద్యార్థి సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం అమలాపురంలో ఈ నెల తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.

• • •

రాజోలు తాలూకా యువజన – విద్యార్థి సమాఖ్య కార్యకర్తల సమావేశం ఈ 16వ తేదీన రాజోలులో మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.

• • •

ఖమ్మంజిల్లా విద్యార్థి ఫెడరేషన్ సమావేశం యీనెల 14వ తేదీ ఉదయం 12 గంటల నుండి ఖమ్మం [illegible]భవన్‌లో జరుగుతుంది.

• • •

విశాఖపట్నం జిల్లా కమ్యూనిస్టు సమావేశం ఈనెల 11 12 తేదీల్లో జరుగును. 11న మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమగును,

సభ్యులు తమ తమ ఏరియాల పార్టీ రిపోర్టులు, ఫారాలు వెంట తీసుకొని రావాలి.

గుంటూరుజిల్లా మెట్ట ప్రాంతాల్లో తీవ్ర అనావృష్టి

50 శాతంకూడా నాట్లుపడని స్థితి

గుంటూరు, ఆగస్టు 8

గుంటూరు జిల్లా సత్తెనపల్లి, పల్నాడు నరసరావుపేట వినుకొండ తాలూకాల్లోని మెట్ట ప్రాంతాల్లో 50 శాతం కూడా వరినాట్లు పడలేదు

నాగార్జునసాగర్ ఆయకట్టు క్రిందనున్న ఈ ప్రాంతంలో అనావృష్టి వలన నాట్లు పడలేదని అధికారవర్గాలు తెలిపాయి

వర్షాలు లేకపోవడంచేతగుంటూరుజిల్లాలో ముఖ్యమైన వాణిజ్యపంటలైన ప్రత్తి మిర్చి నాట్లు విపరీతమైన ఆలస్యం జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు

కితం సంవత్సరం ఈ సమయానికి 203 మిల్లీ మీటర్ల వర్షపాతం వుండగా ఈ సంవత్సరం 170 మిల్లీమీటర్ల మాత్రమే వర్షం పడింది.

కృష్ణా పశ్చిమ డెల్టాలో 90 శాతం వరినాట్లు జిల్లా కలెక్టర్ వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు ఆగస్టు 8

కృష్ణా పశ్చిమ డెల్టా ఆయకట్టుకు చెందిన పొలాలలో 90 శాతం వరినాట్లు పూర్తి అయినవని, నాగార్జునసాగర్ పొలాలలో వర్షాలు లేనందున వ్యవసాయ పనులు ప్రారంభించలేదని గుంటూరు కలెక్టరు శ్రీ మోహన్‌కందా విలేకరులకు తెలియచేశారు

కాలువ చివరి భూములకు ముందుగా నీరు విడుదలకు అవకాశాలు ఏర్పాటుచేసినందున అధికనష్టం కలగదని ఆశాభావం ప్రకటించారు.

ఈ కరువుమూలంగా గత సంవత్సరం 3 86 లక్షల ఎకరాలలో వరినాట్లు అయినవని, ఈ సంవత్సరం 5 లక్షల ఎకరాలలో వరినాట్లు ఈ జిల్లాలో అయినవని జిల్లాకలెక్టరు వివరించారు

గత సంవత్సరం 2(3 మిల్లీ వర్షపాతం పడగా ఈ సంవత్సరం మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే అని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు

పొలాలలో ఎలుకల నివారణ కార్యక్రమాలతోపాటు తెగుళ్ళను కార్యక్రమాలను కూడ చేపట్టినట్లు కలెక్టరు వివరించారు.

బూర్గుంపహాడ్‌లో మెయిన్ బజార్లలో పేరుకుపోతున్న చెత్తా చెదారం

పందలపాక స్పిన్నింగ్ మిల్లును ప్రభుత్వం వెంటనే తెరిపించాలి

ఎ.పి.టి.యు.సి. కార్యదర్శివర్గం డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)
హైదరాబాద్ ఆగస్టు 8

తూర్పుగోదావరిజిల్లా పందలపాకలో గల రామచంద్ర స్పిన్నింగ్ మిల్లును మూసివేసి వందలాది కార్మికులను నిరుద్యోగులుగా చేసి వారి కుటుంబాలను ఆకలి బాధలకు గురి చేస్తున్న మిల్లు మేనేజ్‌మెంట్ పైన ఎ. పి. టి. యు సి కార్యవర్గం తీవ్రంగా ఖండించింది. దీర్ఘకాలంగా మిల్లును మూసివేసిన యాజమాన్యంపై ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోకపోవడం శోచనీయమైన విషయమని కార్యదర్శివర్గం పేర్కొంది.

రామచంద్ర స్పిన్నింగ్ మిల్లు కార్మికులు సుమారు 15 రోజులుగా దృఢదీక్షతో నిరాహార దీక్షలను జరుపుతున్నారు, రామచంద్ర స్పిన్నింగ్ మిల్లు కార్మికుల ఈ పోరాటాన్ని ఎ పి టి. యు సి పూర్తిగా బలపరుస్తోంది. ఈ మిల్లు కార్మికుల పోరాటంపట్ల సౌహార్ద్ర సూచకంగా వివిధ వృత్తుల కార్మికులు సామూహిక నిరాహార దీక్షలో పాల్గొంటున్నారు. వారి సౌహార్ద్రతకు ఎ. పి. టి. యు సి. జేజేలు పలుకుతోంది.

మన రాష్ట్రంలో యితర నూలు మిల్లుల్లో యిచ్చే వేతనాలతో పోల్చి చూసినప్పుడు రామచంద్ర స్పిన్నింగ్ మిల్ కార్మికుల వేతనాలు దాదాపు చెరిసగంగా వున్నాయి. ఇంత హీనమైన వేతనాలిస్తూ కూడా మిల్లును మూసివేసిన మేనేజ్‌మెంట్ చర్య అతిదారుణమైన దనడంలో ఎటి సందేహంలేదు. అలాంటి మేనేజ్‌మెంట్ చేతుల్లోనుండి ఈ మిల్లును విముక్తిచేసి ప్రభుత్వం వశపరచుకొని మిల్లును తిప్పాలని, కార్మికులకు వెంటనే పని కల్పించాలని ఎ.పి.టి యు సి కార్యదర్శివర్గం ప్రభుత్వాన్ని కోరుతోంది

దీర్ఘకాలంగా నిరుద్యోగులుగా వుండి కష్టంతో బాధపడుతూ పోరాటానికి పూనుకున్న పందలపాక కార్మికులకు రాష్ట్రంలోని యూనియన్‌లు తమ అండదండలు అందజేయాలని కార్యదర్శివర్గం విజ్ఞప్తి చేస్తోంది

వివిధ యూనియన్‌లు పందలపాక కార్మికుల పోరాటాన్ని బలపరుస్తూ వెంటనే మిల్లును స్వాధీన పరచుకోమని ప్రభుత్వంపై వత్తిడి తెస్తూ తీర్మానాలద్వారా వుత్తరాలు టెలిగ్రాములద్వారా తెలియజేయాలని కార్యదర్శివర్గం కోరుతోంది. పోరాడుతున్న కార్మికులకు ఆర్థికంగా తోడ్పడాలని కార్యదర్శివర్గం విజ్ఞప్తి చేస్తోంది

ప్రధానమంత్రికి తార్కుండే కమిటీ మెమొరాండం

న్యూఢిల్లీ ఆగస్టు 8

నక్సలైట్లపై అత్యాచారాలకు సంబంధించిన ఆరోపణలపై విచారణ జరుపుతున్న భార్గవకమిషన్ ముందు సాక్ష్యమిచ్చేవారిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంబెదిరిస్తున్నదీ లేనిదీ ప్రాణాలను ప్రమాదం చేయడానికి ప్రయత్నిస్తున్నదీ లేనిదీ తెలుసుకునేందుకు [illegible] ద్వారా ప్రయత్నించాలని శ్రీ తార్కుండే నాయకత్వానగల పౌర హక్కుల కమిటీ కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌కి ఒక మెమొరాండం సమర్పిస్తూ నక్సలైట్లను చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపినట్లు చెప్పబడుతున్న పోలీసు అధికారులు యింకా తమ పదవులలో కొనసాగడం జస్టిస్ భార్గవ విచారణకు అవరోధాలను కల్పిస్తుందని పౌరహక్కుల కమిటీ తెలిపింది

నక్సలైటుపై అత్యాచారాలు జరిపినట్లు చెప్పబడుతున్న పోలీస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతపదవులలో నియమించడం ప్రారంభించిందని, దీనివల్ల వారు సాక్ష్యులను బెదిరించడానికి వీలు కలుగుతుందని తార్కుండే కమిటీ పేర్కొంది

ఇద్దరు సాక్షులను వుద్యోగాలతోపాటు రు 20 వేలు లంచం ఆశ చూపారని కాని వారు నిరాకరించారని కమిటీ తెలిపింది,

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో వున్నంతకాలంలో భార్గవ కమిషన్‌కు వాస్తవాలు ఎలా తెలుస్తాయని తార్కుండే కమిటీ ఆశ్చర్యం ప్రకటించింది

నలుగురు నక్సలైట్లను ఒక చెట్టుకు వేలాడదీసి 'కాల్చి చంపుతుండగా చూసిన ఒక సాక్షి శ్రీ విశ్వపతి వాఙ్మూలం పూర్తి పాఠాన్ని తార్కుండే కమిటీ తరపున శ్రీ అరుణ్ షౌరీ ప్రధానికి సమర్పించారు

మొరార్జీ ఆరోపణ: బన్సీలాల్ తిరస్కృతి

న్యూఢిల్లీ ఆగస్టు 8

జీవించి వుండగా శ్రీ మొరార్జీ దేశాయ్ జైలు నుండి బయటకు రావటాన్ని అనుమతించబోనని తానెన్నడూ ప్రకటించలేదని మాజీ రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్ నేడు రాజ్యసభలో తెలియజేశారు

వ్యక్తిగత వివరణ నిబంధన కింద ఆయన ఒక ప్రకటనచేస్తూ ఈ మేరకు నేను ఒక ప్రకటన చేసినట్లుగా నాపై ఒక ఆరోపణ చేయబడింది అటువంటి ప్రకటనను నేనెప్పుడు చేయలేదు" అని చెప్పారు

కేంద్రహోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌పై అభిశంసన తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ చేసిన ప్రసంగంలో నాకే అధికారముంటే మొరార్జీ దేశాయ్‌ని సజీవంగా జైలు నుండి విడుదల చేయను" అని పార్లమెంటు సభ్యుల బృందంతో శ్రీ బన్సీలాల్ అన్నాడని పేర్కొన్న విషయం పాఠకులకు విదితమే

తానెప్పుడూ ఆ విధంగా అనలేదని శ్రీ బన్సీలాల్ నేడు తెలిపారు.

మార్క్సిస్టులచే ఐ. ఎన్. టి. యు. సి. నాయకుని హత్య

తిరువనంతపురం, ఆగస్టు 8

ప్రముఖ ఐ యన్ టి యు సి, కాంగ్రెసు నాయకుడు అయిన శ్రీ శంకరన్‌ను త్రిచూర్ జిల్లా చియ్యారం వద్ద మార్క్సిస్టు పార్టీ గూండాలు జులై 30వ తేదీన హత్య చేశారు

శ్రీ శంకరన్ చియ్యారం కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు. శ్రీ శంకరన్ వయస్సు 50 సంవత్సరాలు

గత కొంత కాలంగా చియ్యారంలో మార్క్సిస్టులు జరుపుతున్న దురాగతాలపై జిల్లాపోలీసుసూపరింటెండెంట్‌కు ఒకపిటిషను సమర్పించి తిరిగి వస్తుండగా పట్టపగలే మార్క్సిస్టు గూండాలు ఆయనపై దాడిచేసి హత్యచేశారు. మార్క్సిస్టుపార్టీకి చెందిన కార్తికేయన్, బాబు పబ్లిక్ రోడ్డుపై ఆయనను పట్టుకుని హత్యచేశారు

ఈ హత్య చేయటానికి ముందుగా దుండగులు బాలన్, శవిమంగలం అనే కాంగ్రెసు కార్యకర్తలపై దాడిచేశారు. బాలన్‌ను జిల్లా ఆస్పత్రిలో చేర్చారు

శ్రీ శంకరన్ హత్యను, మార్క్సిస్టు పార్టీ జరుపుతున్న రాజకీయ హత్యలను తీవ్రంగా గర్హించబడ్డాయి కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సి చాకో హత్యా రాజకీయాలను విసర్జించవలసిందిగా మార్క్సిస్టుపార్టీని కోరారు. గత నాలుగు మాసాలలో 7 గురు కాంగ్రెసు కార్యకర్తలను మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలు హత్య చేశారు ఐక్యసంఘటన పార్టీలకు చెందిన కార్యకర్తలను కూడా హత్యచేశారు

పోలీసులు సక్రమంగా వ్యవహరించి వున్నట్లయితే ఈ హత్య నివారించబడి వుండేదని శ్రీ చాకో, కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ కె పి. ప్రభాకరన్‌లు తెలిపారు

ఈ హత్య జరగటానికి మాసం రోజుల ముందు శ్రీ శంకరన్‌పై ప్రస్తుత హంతకులలో ఒకరైన కార్తికేయన్ దాడిచేశారు. వెంటనే పోలీసు సబ్ఇన్‌స్పెక్టర్‌కు యీ విషయంపై ఫిర్యాదు చేయటం జరిగింది. అయితే ఎటువంటి చర్యలు తీసుకోబడలేదు ఆ తరువాత ప్రజలు ఊరేగింపుగా వెళ్ళి ఆర్ డి ఒకు మెమొరాండం సమర్పించారని శ్రీ ప్రభాకరన్ తెలిపారు.

ముగ్గురు విద్యార్థులకు కత్తిపోట్లు

ఇదిలా వుండగా క్విలన్ జిల్లా కారికోడే కళాశాల వద్ద ముగ్గురు విద్యార్థులు కత్తిపోట్లకు గురయ్యారు కళాశాల క్యాంటీన్‌కు సంబంధించిన వివాదాన్ని పురస్కరించుకొని యసి యఫ్ టకి చెందిన ఒక విద్యార్థి ముగ్గురు విద్యార్థులను కత్తితో పొడిచినట్లు తెలిసింది.

(సి యన్ యస్.)

ఉత్తరభారతంలో వరదల ఉధృతి తగ్గని స్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ఢిల్లీ, హరియానా, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒరిస్సా, రాజస్థాన్‌లలో వరద పరిస్థితిలో చెప్పుకోతగిన మార్పు కనిపించడంలేదు.

ఢిల్లీ, హరియానా, సరిహద్దుసమీపాన ధాన్సా గట్టుకువెళ్ళే రోడ్డుపై మోకాళ్ళి గండ్లు పడటంతో ఢిల్లీ పాలనాయంత్రాంగం అతికష్టమైన మార్గాన్ని చెక్కు చెదరకుండా వుంచేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నది

ఆ కట్టను పటిష్టం చేయడానికి సైనిక బలగాల సహాయాన్ని కూడా కోరడం జరిగింది,

లెఫ్టినెంట్ గవర్నర్ కోరికపై రెండు హెలికాప్టర్లను వైమానికబలం ఢిల్లీ పాలనా యంత్రాంగం స్వాధీనంలో వుంచింది. ధాన్సాకు వెళ్లేరోడ్డు తెగిపోతే వైమానిక దళ సిబ్బంది ఇసాపూర్‌లోని హెలిపాడ్ మీద దిగి, అక్కడనుండి మోటార్లు వెళ్ళేమార్గములో ధాన్సాకు వెళ్ళడానికి అవకాశంవుంది

వరదల పరిస్థితిని గురించి ఢిల్లీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ కేదార్‌నాధ్ సహానీ పత్రికల వారికి తెలియచేస్తూ "మేము నజఫ్‌ఘర్ రోడ్డును కాపాడటానికి ప్రయత్నిస్తున్నాము" అని అన్నారు.

గట్టుకు ఏదైనా ప్రమాదం వుందా అని ప్రశ్నించగా 'గట్టు ఇంతవరకు నిలబడి వుంది అలాగే వుంటుందని ఆశిస్తున్నాం అని ఆయన సమాధానం చెప్పారు.

ధాన్సాకు వయానజఫ్‌ఘర్ వెళ్ళేరోడ్డు కలిలో కొన్ని ప్రదేశాలు కనీసం అరమీటరు నీటిలో మునిగివున్నాయని, నిన్నటికంటే ఆ ప్రాంతంలో నీటి మట్టం పెరిగిందని, మునిగిపోయిన ఈ ప్రదేశాలకు జీపులో వెళ్ళే అవకాశం లేదని ఆయన చెప్పారు.

నజఫ్‌ఘర్ కాల్వకు పడిన గండ్ల మూలకంగా వాయువ్య ఢిల్లీలోని నివాస గృహాలకు ప్రమాదం ఏర్పడిందని సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళడానికి అక్కడి ప్రజలు సిద్ధంగా వుండాలని హెచ్చరించడం జరిగిందని శ్రీ సహానీ చెప్పారు.

బడ్జెట్ ప్రతిపాదనలను చర్చించడానికి నిన్న యిక్కడ సమావేశమైన ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ వరద పరిస్థితి దృష్ట్యా ఆగస్టు 16 వరకు వాయిదా పడింది.

బొంబాయిలో క్విట్ ఇండియా దినోత్సవం

బొంబాయి, ఆగస్టు 9

దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించి సామాజికార్థిక న్యాయాన్ని నెలకొల్పేందుకు కృషిచేయాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతరావుపాటిల్ నేడిక్కడ అన్నారు.

"క్విట్ ఇండియా"దినోత్సవసందర్భంగా సెంట్రల్ బొంబాయిలోని క్రాంతిమైదాన్‌లో 25 వేల మంది కాంగ్రెసు కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు హాజరైన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

మహారాష్ట్ర పి సి సి అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రి శ్రీ ఎస్. యం. టిడ్కే ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రజాస్వామ్య పోషణకు కట్టుబడి వుందని చెప్పారు.

రాష్ట్రంలో 7.44లక్షల మంది నిరుద్యోగులు

జూన్ మాసాంతం నాటికి

హైదరాబాద్. ఆగస్టు 9

ఉపాధి సౌకర్యాన్ని కోరుతూ రాష్ట్రంలోని ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజిలలో పేర్లు నమోదు చేసుకున్న వారి సంఖ్య పెరుగుతూనే వుంది ఈ సంవత్సరం మే మాసాంతంలో వీరి సంఖ్య 7 38 లక్షలు కాగా జూన్ మాసాంతానికి 7 44 లక్షలకు పెరిగింది

మే నెలలో 25553 మంది అభ్యర్థులు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలలో పేర్లను నమోదు చేసుకొనగా జూన్ మాసంలో 39592 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు,

మొత్తం 7 44 లక్షల మంది నిరుద్యోగులలో 268370 మంది మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులైన వారు. 54530 మంది గ్రాడ్యుయేట్లు. 2631 మంది మెడికల్ గ్రాడ్యుయేట్లు 2209 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు 11648 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు వున్నారు. వీరిలో 85 82 మంది మహిళలు, 70262 మంది షెడ్యూలు కులాలకు చెందిన వారు, 7289 మంది షెడ్యూలు తెగలకు చెందినవారు వున్నారు

జూన్ మాసంలో యంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిల ద్వారా 3619 మందికి ఉపాధి కల్పించబడింది,

తీవ్ర దుర్భిక్షం

(1వ పేజీ తరువాయి)

వరిషత్, పంచాయతీ సమితులు ప్రారంభించి పూర్తి చేయని రోడ్లను వెంటనే పూర్తిచేయటంతోబాటు యీ నాటికి రోడ్ల వసతిలేని గ్రామాలకు రోడ్లువేసే పనులు ప్రారంభించాలని కార్యదర్శివర్గంప్రభుత్వానికి సూచించింది

అలానే దిండి ప్రాజెక్టు డామ్‌పై మూడు అడుగుల షటర్స్ నిర్మించటం ద్వారా ఇప్పుడున్న ఆయకటుకు భద్రత కల్పించటంతోబాటు మరో 5 వేల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించే అవకాశం వున్నందున ఆ పథకాన్ని వెంటనే చేపట్టాలి

జిల్లాలోని అన్ని పంచాయతీ సమితిలలో కుంటలు, చెరువుల మరమ్మత్తులను పూర్తి చేయాలి శాశ్వత కరవు నివారణలో భాగంగా ప్రతి ఐదు ఎకరాల రైతుకు ఒక బావిని త్రవ్వించి విద్యుత్ సదుపాయం కలిగించేందుకు దీర్ఘకాల రుణాలను యివ్వాలి.

బావులకు పూడిక తీయించేందుకు పశువుల మేత కొనుగోలుకు అప్పులివ్వాలి

సాగర్ రిజర్వాయర్. అలాగే ఎడమ కాలువ పొడవునా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు అమోదించి మెట్ట ప్రాంతాలకి నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలి" అని కా[illegible]దర్శివర్గం సూచించింది.

సిద్దిపేటతాలూకాలో

మెదక్ జిల్లా సిద్దిపేట తాలూకాలో కూడా యింతవరకు వర్షాలుపడలేదు

వర్షాలు వస్తాయనే ఆశతో వేసుకున్న నారు ముదిరిపోయి ఎండిపోతున్నది. ఇన్నటి వరకు ఒకమాదిరిగా వున్న పునాస పంటలు కూడా అనావృష్టివల్ల ఎండిపోతున్నాయి

ఈ పరిస్థితిని చూసి గ్రామాలలో రైతాంగం ఆందోళన చెందుతున్నది మరో వైపున యీ కాలంలో చేతినిండా పనిదొరికి జీవనం గడిపే వ్యవసాయకార్మికులు పనులు లేక పస్తులుండవలసి వస్తున్నది

కొన్ని గ్రామాలలో బావులు ఎండిపోయి మంచినీరుకూడా దొరకని పరిస్థితి ఏర్పడింది, కుంటలలో కూడ నీరులేనందున పశువులకు కూడ నీరులేకుండా పోయింది

కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు, వ్యవసాయ కార్మికులు భయపడుతుండగా మరోవైపున నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి.

సహాయచర్యలకై డిమాండ్

ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే కదిలి రక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యం సిరాజుద్దీన్ ఒక ప్రకటనలో కోరారు

నిత్య జీవితావసర వస్తువులను ప్రభుత్వం పంపిణీ చేసే విధానాన్ని చేపట్టాలని, కరువు పరిస్థితులను అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళాలని శ్రీ సిరాజుద్దీన్ సూచించారు.

పొదిలి తాలూకాలో

ప్రకాశం జిల్లా పొదిలి తాలూకాలో వర్షాకాలం ప్రారంభమైనప్పటికి యింకా విపరీతంగా ఎండలు కాస్తూనే వున్నాయి

వర్షాలు యింత వరకు పడనందున జూన్‌లో వేయవలసిన పంటలు యింత వరకు వేయలేదు. నీటి ఎద్దడి ఏర్పడింది.

వ్యవసాయ కార్మికులకు పనులు లేవు.

1970–71 సంవత్సరాలలో కరువుకు, 1974 లో తుఫాన్ వరదబీభత్సాలకుగురైన ఈతాలూకాలోతిరిగియీనాడుకరువుపరిస్థితులు ఏర్పడినప్పటికి అధికారులు నిర్బంధంగా భూమిశిస్తు వసూళ్ళను చేపట్టారు.

శ్రీ కాశిరెడ్డి డిమాండ్

ఈ పరిస్థితులలో ప్రభుత్వం తక్షణమే శాశ్వత కరువునివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గసభ్యులు, పొదిలి సమితి మాజీ అధ్యక్షులు శ్రీ యస్. కాశిరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

తక్షణమే శిస్తువసూళ్ళను నిలుపుచేయటంతోబాటు వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించాలని, [illegible] 1974 లో వరదలవల్ల తెగిపోయిన చెరువులు, అనకట్టలు, దొరువు మరమ్మత్తు చేయాలని మైనర్ ఇరిగేషన్ పనులు చేపట్టాలని శ్రీ కాశిరెడ్డి సూచించారు.

నీటి ఎద్దడి ఏర్పడిన పొదిలి, మజరా విశ్వనాథపురం, చిరుమామిళ్ళ మొదలగు గ్రామాలలో నీటి సరఫరాను చేపట్టాలి, సాగర్ కుడి కాలువను పొదిలి, కనిగిరి, కందుకూరు తాలూకాలలో పారుటకు వీలుగా కాలువల త్రవ్వకాలు మొదలుపెట్టాలని శ్రీ కాశిరెడ్డి కోరారు. కనీస అవసరాల కార్యక్రమం క్రింద పొదిలి తాలూకాలో కూడ విద్యుత్ క్లస్టర్ పథకాన్ని అమలు చేయాలన్నారు.

దరిశి తాలూకాలో

ప్రకాశం జిల్లా దరిశి తాలూకాలో తీవ్రమైన వర్షాభావం యేర్పడి వున్నది. ఈ తాలూకాలో ప్రతి సంవత్సరము మృగశిర, ఆరుద్ర కార్తెలలో ఆముదాలు, ప్రత్తి, వేరుశనగ జొన్న, సజ్జ కొర్ర వగైరా పైర్లు వేస్తుంటారు. ఈ సంవత్సరము ఆశ్లేష కార్తె వెళ్ళిపోవచ్చుచున్నా వర్షాలు లేనందున యింతవరకు పైర్లు వేయలేదు. కొద్ది గ్రామాలలో కొద్దిపాటి వర్షాలకు వేసిన పైర్లు కూడా తీవ్రమైన గాలులకు పైర్లు యెండిపోయి చెడిపోవుచున్నవి తాలూకాలో యే ఒక్క చెరువులో గూడ చుక్కనీరు లేనందున వరినార్లు పోయలేదు

పశువులకు మేత పూర్తిగా దొరుకుట లేదు. దొడ్లలోని యెండుమేత పూర్తిగా అయిపోయినది. బండి మేత రెండువందల రూపాయలకు గూడా దొరికే పరిస్థితిలేదు కూలీలకు పనులులేక వలసలు వెళ్లుచున్నారు. వర్షాలు లేకపోవుటతో వ్యాపారస్తులు అప్పు లిచ్చుటకు భయపడుతున్నారు, చాలా గ్రామాలలో త్రాగుటకు మంచినీళ్లు గూడా దొరుకుట లేదు.

పరిస్థితులు యింత తీవ్రంగా వుంటె రెవిన్యూ అధికార్లు మాత్రం శిస్తువసూళ్ళకై తీవ్రంగా రైతాంగంపై వత్తిడి చేస్తున్నారు. రైతాంగం చేతిలో నయాపైసలేక వర్షాలు లేనందున తీవ్రంగా ఆందోళన చెందుతుండగా, రెవిన్యూఅధికారు గ్రామాల్లో శిస్తుల వసూళ్ళకు జప్తులు చేయుచున్నారు ఎద్దులను, బండ్లనుకూడా జప్తులు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆగస్టు నెలలో లక్ష రూపాయిల శిస్తు లక్ష రూపాయల లోన్సు దరిశి తాలూకాలో వసూలు చేయాలని పైఅధికార్లు వత్తిడి చేస్తున్నట్లు తెలియుచున్నది.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి విజ్ఞప్తి

నిర్బంధ శిస్తు వసూళ్ళను, జప్తులను వెంటనే ఆపుచేయాలని తిండి గింజలు, నిత్యావసర వస్తువులు చౌక డిపోల ద్వారా సప్లయి చేయాలని చౌక డిపోలు అధికం చేయాలని, పశువులకు మేత సప్లయి, రైతాంగానికి విరివిగా అప్పులు శాంక్షన్ చేయాలని తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ యం శరభారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చేనేత పరిశ్రమ దుస్థితిపై మంత్రి ధారియాతో చర్చలు

అఖిలభారత చేనేత కార్మిక సమాఖ్య ప్రతినిధివర్గంచే

న్యూఢిల్లీ, ఆగస్టు 9

చేనేత పరిశ్రమలో నెలకొనివున్న తీవ్ర సంక్షోభంపై చర్చలు జరిపేందుకు గాను అఖిలభారత చేనేత కార్మిక సమాఖ్యకు చెందిన ఏడుగురి ప్రతినిధి వర్గం నిన్న ఇక్కడ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మోహన్‌ధారియాను కలుసుకున్నది.

చౌక ధరలో నూలు సరఫరా చెయ్యాలని పేరుకుపోయిన్న వస్త్రాల నిల్వలను కొనుగోలు చెయ్యాలని, ప్రాంతాల ప్రాతిపదికగా కనీస వేతనాలను నిర్ణయించాలని, చేనేత పరిశ్రమకు నిధులు విడుదల చెయ్యాలని ప్రతినిధివర్గం డిమాండ్ చేసింది ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ కె ఎస్ ఆనందన్, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ, కార్యదర్శులు శ్రీ ఎ. బి బర్ధన్, శ్రీ యన్. హెచ్. అన్సారి, కార్యవర్గ సభ్యులు శ్రీ కె ఎం. భాస్కర్, శ్రీ లోకనాథ్‌కుమార్, శ్రీ ఎం. వీరయ్య, శ్రీ కె ఎ. రాజన్ [ఎం పి] ప్రతినిధివర్గంలో వున్నారు

కేంద్ర చేనేత సహకార సంఘాలకు చౌక ధరకు నూలు సరఫరా చెయ్యవలసిందిగా మిల్లులకు ఆదేశిస్తానని చేనేత పరిశ్రమకు నిధులు కూడా విడుదల చేస్తామని మంత్రి శ్రీ మోహన్‌ధారియా హామీ యిచ్చారు. [సి. ఎస్. ఎస్.]

137 మంది చేనేత కార్మికుల అరెస్టు

తెనాలి, ఆగస్టు 9

సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు పికెటింగ్ జరుపుతున్న 137 మంది చేనేత కార్మికులను నిన్న అరెస్టు చేశారు.

గుంటూరు జిల్లా చేనేత కార్మికులు ప్రకటించిన యీ ఆందోళనం నిన్నటితో 8వరోజుకు చేరుకుంది.

చేనేత మార్కెట్‌లో ఏర్పడిన సంక్షోభం వల్ల నిరుద్యోగ సమస్య ఎదురైంది ఇంకా వివిధ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ వీరు పికెటింగ్ చేస్తున్నారు.

అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరచగా 5 రోజుల జైలుశిక్ష విధించారు. ఇంతవరకు 287 మందిని అరెస్టు చేశారు.

ఇంజనీర్ ఇంటిపై నక్సలైట్ల దాడి

నగలు, నగదు అపహరణ

ఆగస్టు 9

శ్రీకాకుళంజిల్లాలోని హిర మండలం వంశధార ప్రాజెక్టుకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గృహంపై ఆగస్టు 6 వ తేదీ రాత్రి 12 మంది నక్సలైట్లు దాడి జరిపారు. వీరు తమ దాడిలో రు. 37,500 బంగారు నగలు, దాదాపు రు. 10 వేల నగదును అపహరించుకుపోయినట్లుపోలీసు వర్గాలు నిన్న తెలిపాయి.

పోలీసుల కథనం ప్రకారం నక్సలైట్లు ఇంజనీరు ఇంటిలో చొరబడి ఆయన పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకొని తీవ్రంగా కొట్టారు. ఇద్దరు నక్సలైట్లు బయట రక్షణ కొరకు నిలబడివున్నారు మిక్కిన వారు ఇంటిలో పడకగదిలోకివెళ్ళి అధికారి భార్యవద్దనున్న నగలను దోచుకుని వెళ్ళారు,

ఈ సందర్భంగా ఒక నక్సలైట్ నాటు బాంబును పేల్చారు వీరంతా 25 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగివున్నారని తెలుగు, ఒరియా భాష మాట్లాడుచున్నారని తెలిపారు

జోహాన్స్‌బర్గ్ ఆగస్టు 9

దక్షిణాఫ్రికా పోలీసులు నిన్న సౌవెటోలో మరో 13 మంది రంగుజాతి యువకులను అరెస్టుచేశారు.

హిందూస్తాన్ లివర్‌చే రు. 13 కోట్ల డివిడెండ్ల తరలింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

1967 నుండి 1976 వరకు హిందూస్తాన్ లివర్ కంపెనీ తన మాతృ సంస్థ అయిన యూనిలివర్‌కు డివిడెండ్ల రూపంలో రు. 13 42 97 440 లను భారత్‌నుండి తరలించింది

1967 లో రు. 1 03 89,900 లు, 1968 లో రు. 1 03 89 900లు 1969 లో రు 1.18 74,171 లు, 1970 లో రు. 1,29 87 375 లు, 1971 లో రు. 1 29, 87, 37 లు 1972 లో రు 1 46 01 889 లు, 1973 లో రు 1.40 01 889 లు, 1974 లో రు. 1 00 38 798 లు, 1975 లో 71.33,630లు, 1976 లో రు. 2 92 92,513 లు డివిడెండ్ల రూపంలో తరలించింది.

ఈ నెల 5న కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పి కె. కొడియన్ ప్రశ్నకు సమాధానంగా లోక్‌సభలో ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. యం. పటేల్ పై వివరాలను తెలియచేశారు

రెండు సంవత్సరాలలోపుగా 1979 జులై 5 వ తేదీనాటికి విదేశీ ఈక్విటీ పెట్టుబడులను 40 శాతానికి తగ్గించవలసిందిగా రిజర్వు బ్యాంకు ఈ కంపెనీని కోరింది ఇలా వుండగా విదేశీ వాటాను 65 6 శాతానికి తగ్గించేందుకు దోహదపడే విధంగా అదనపు పెట్టుబడులు పెట్టేందుకు ఈ కంపెనీకి రిజర్వు బ్యాంకు తన అమోదాన్ని తెలిపింది

ఉత్పత్తికి అనుమతించబడిన శక్తికి పరిపడే విధంగా హిందూస్తాన్ లివర్ కంపెనీ వనస్పతి, పరిశ్రమలకు విధిగా కావలసినూనె, బాలల ఆహారాన్ని ఉత్పత్తి చేయటంలేదని శ్రీ రాజన్ అడిగిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ వాణిజ్య పౌర సరఫరాల మంత్రి శ్రీ మోహన్ ధారియా తెలియ చేశారు

ఈ కంపెనీకి వనస్పతికి సంబంధించి వార్షిక ఉత్పాదకశక్తి 1 35 లక్షల టన్నులుకాగా 1975లో 67,741 టన్నులను 1976 లో 74 7/3 టన్నులను, 1977 జనవరి నుండి జూన్ వరకు 46,699 టన్నులను ఉత్పత్తి చేసింది.

బాలల ఆహారం వార్షిక ఉత్పత్తిశక్తి 1000 టన్నులుకాగా 1975లో 814 టన్నులను 1976లో 265 టన్నులను 1977 మొదటి ఆరు మాసాలలో 405 టన్నులను మాత్రమే ఉత్పత్తి చేసిందని శ్రీ ధారియా తెలిపారు

[సి. యస్ యస్.]

ఆగస్టు 31 వరకు గడువు పొడిగింపు

హైదరాబాద్ ఆగస్టు 9

గడువుకు ముందుగానే పదవీ విరమణ చేయబడిన వారికి జారీచేసిన ఉత్తర్వులపై అందుకు సంబంధించిన ప్రభుత్వ కార్యదర్శికి దరఖాస్తులను పంపకుండా వున్న వారు పంపుకునేందుకు ఇంతకు ముందుగా ప్రభుత్వం అనుమతించింది. ఆ అనుమతిని ఆగస్టు 31 వ తేదీవరకు పొడిగించారు,

ప్రభుత్వ కార్యదర్శికి తమ దరఖాస్తులను ఒకసారి పంపితే తిరస్కరించబడిన లేక పెండింగ్‌లో వున్న కేసులకు సంబంధించిన వారు తిరిగి పంపనవసరంలేదని అంతకు ముందుగా ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది ప్రభుత్వ ఈ నిర్ణయాన్ని పత్రికలలో కూడా ప్రచురించారు

అటువంటివారుకూడా గతంలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుకు భిన్నంగా అందుకు సంబంధించిన ప్రభుత్వ కార్యదర్శి ఈ నెల 31 వ తేదీ లోపుగా విజ్ఞప్తి దరఖాస్తులు పంపవచ్చునని ప్రభుత్వం అనుమతి ప్రకటించింది.

రిషికేష్ ఐ.డి.పి.ఎల్. కార్మికుల సమ్మె

రిషికేష్ ఆగస్టు 9

వేతనాలపెంపుదల, బోనసును డిమాండ్ చేస్తూ ఇక్కడి ప్రభుత్వ రంగసంస్థ ఐ డి. పి. ఎల్.కు చెందిన యాంటి బయోటిక్స్ కార్మికులు కూడా అర్ధరాత్రినుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు

కార్మిక యూనియన్ అధ్యక్షులు ఏడు రోజుల నిరాహారదీక్ష అనంతరం, అన్ని యూనియన్‌ల పిలుపుపై ఈసమ్మె ప్రారంభమైంది

తయారీక్రమంలో నిలిచిపోయినసరుకులను తయారుచేసే అత్యవసర పనిని అధికారులు నిర్వహిస్తున్నారని ఐ డి. పి. ఎల్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఎస్. పి. బాహ్లా తెలిపారు.

తాబేలు మాంసం తిని ఏడుగురి మృతి

తిరునల్వేలి, ఆగస్టు 9

ఇక్కడికి 75 కిలో మీటర్ల దూరంలోని మనపాడ్‌లో ఎనిమిది నెలలు మొదలు ఏడు సంవత్సరాల వయస్సు గల ఆరుగురు బాలలతో సహా మొత్తం ఏడుగురు వ్యక్తులు తాబేలు మాంసం తినిన అనంతరం మృతి [illegible] తిరుచెందూర్ విలేకరికి యీ విషయం తెలిపారు.

ఆగస్టు 3 వ తేదీన దాదాపు 80 మంది ఆ మాంసాన్ని తిన్నారు విషపూరితమైన సూచనలు కనిపించాయి అనంతరం వారిని ఉడంకుడి, టుటికోరిన్, మనపాడ్ తదితర ఆసుపత్రులలో చేర్పించారు.

అసిఫాబాదులో రిలే నిరాహారదీక్షల విరమణ

అసిఫాబాద్ ఆగస్టు 9

అసిఫాబాద్‌లో రక్షితమంచినీటిసరఫరాకై డిమాండ్ చేస్తూ ఈనెల 5 నుండి జరుగుతున్న రిలే నిరాహారదీక్షలను విరమించారు నిరాహారదీక్షల కమిటీ డిమాండ్లను ఆరింటిని గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అంగీకరించారు.

ఆగస్టు సెప్టెంబర్‌లలో రోజుకు ఒకసారి తర్వాత నూతన యంత్రం వచ్చిన అనంతరం రెండుసార్లు మంచినీటిసరఫరాకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అంగీకరించారు.

జనతాపార్టీ ప్రభుత్వ నిర్వహణ తీరుపట్ల పెరుగుతున్న అసంతృప్తి

హిందూస్థాన్ మూవ్‌మెంట్ సంస్థ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ ఆగస్టు 7

హిందుస్థాన్ మూవ్‌మెంట్ అనే సంస్థ నిర్వహించిన శాంపుల్ సర్వేలో పాల్గొన్నవారిలో గణనీయమైన సంఖ్యాకులు జనతా పార్టీప్రభుత్వంపనితీరుపట్లఅసంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజల ఉత్సాహాన్ని క్రమమైన మార్గంలో పెట్టడానికి జనతా నాయకులు ఆసక్తి చూపనందుకు అసంతృప్తిని వెల్లడించారు

ఇందిర, సంజయ్‌లకు స్థానం లేకుండా కాంగ్రెస్

కాంగ్రెస్ వారిని జనతా పార్టీలో చేర్చుకోరాదని, అలాగే అత్యవసర పరిస్థితికి, ఆ పేరుతో జరిగిన అత్యాచారాలకు బాధ్యులైన శ్రీమతి ఇందిరా గాంధీ సంజయ్‌గాంధీలను త్రోసిపుచ్చి కాంగ్రెస్ పార్టీ గాంధేయమార్గంలో పునర్నిర్మాణం పొంది ప్రతిపక్ష పార్టీగా నిర్మాణయుతంగా పని చేయాలని ఈ శాంపుల్ సర్వేలో పాల్గొన్న వారిలో అత్యధికులు అభిప్రాయపడారు

జులైలో ఉత్తరాల ద్వారా నిర్వహించిన ఈ పోలింగ్‌లో దేశంలోని అన్ని ప్రాంతాల నుండి 3 వేల మందికి పైగా పాల్గొన్నారు

ఈ సంస్థ నాయకుడు శ్రీమధుమెహతా సర్వే నిర్ధారణలను ఇక్కడ వెల్లడించారు.

వివిధ వార్తా పత్రికలలో ప్రకటన ద్వారా నిర్వహించబడిన ఈ సర్వేలో రెండు ప్రశ్నలు అడిగారు. అవి [1] అత్యవసర పరిస్థితిని విధించిన, ఎన్నికల సందర్భంలో జనతాపార్టీ అభ్యర్థుల ఓటమికి పని చేసిన కాంగ్రెస్ వారిని జనతా పార్టీలో చేర్చుకోవాలని మీరు కోరుతున్నారా? [2] కాంగ్రెస్ పార్టీ విచ్ఛిన్నమైపోయి దేశంలోని ఏకైక ప్రతిపక్ష పార్టీ రూపుమాసి పోవాలని మీరు కోరుకుంటారా?

సర్వేనిర్ధారణల ప్రకారం, జనతాపార్టీలోకి కాంగ్రెస్‌వారిని చేర్చుకోరాదని చెప్పినవారే, కాంగ్రెస్ విచ్ఛిన్నమైపోరాదని అభిప్రాయపడ్డారు. అయితే కాంగ్రెస్ విచ్ఛిత్తి దేశానికి క్షేమమని 180 మంది అభిప్రాయపడ్డారు

జనతాపార్టీలో చేర్చుకోబడిన కాంగ్రెస్ వారే ఎవరైనా అందులో చీలికను సృష్టించి పార్టీని బలహీనపరుస్తారని, ఎందువల్లనంటే అత్యవసరపరిస్థితికాలంలో వ్యక్తమైనవారి ప్రవర్తననుబట్టి వారు కోరుకునేది అధికారం మొక్కటే నని అనేక మంది అభిప్రాయపడ్డారు.

గత 30సంవత్సరాలలో, అంతకన్నా మించి శ్రీమతి ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ చేసిన నేరాలను తాము క్షమించలేమని వాటన్నిటి ఉపస్థితే అత్యవసర పరిస్థితి ప్రకటన అని, అందువల్ల కాంగ్రెస్ ఉనికి ప్రయోజనం కాలం చెల్లిపోయిందని, కాంగ్రెస్ రూపుమాసిపోవాలని అభిప్రాయపడిన 180 మంది తమ నిర్ధారణకు కారణంగా పేర్కొన్నారు

అయితే శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ సంజయ్‌గాంధీ [illegible]లేని కాంగ్రెస్ సమర్థవంతమైన ప్రతిపక్షంగా పనిచేయగలదని మెజారిటీ అభిప్రాయపడ్డారు

యువజన కాంగ్రెస్ ఆఫీసు బేరర్లు మంది కూడా కొద్దిగా ఉత్తరాలు వచ్చాయని శ్రీమతిఇందిరాగాంధీ, శ్రీసంజయ్ గాంధీలకు రాజకీయ రంగంనుండి ఉద్వాసన చెప్పాలని వారు అభిప్రాయ పడ్డారని శ్రీ మెహతా చెప్పారు

ఈ సర్వే పోలింగ్‌లో డాక్టర్లు న్యాయవాదులు ఉపాధ్యాయులు, సంపాదకులు, యువజన సంస్థలు వ్యాపార సంస్థల కార్యనిర్వాహకులు, తెల్లకాలర్ ఉద్యోగులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

ప్రముఖ సంగీత విద్వాంసుని మృతి

కలకత్తా ఆగస్టు 9

దేశంలోని ప్రముఖ గాత్ర సంగీత విద్వాంసులలో ఒకరైన శ్రీ విష్ణుదేవ్ చటోపాధ్యాయ నిన్న రాత్రి ఎస్ ఎస్. కె. ఎం, ఆస్పత్రిలో మరణించారు కొద్ది కాలంగా క్యాన్సర్ వల్ల ఆయన బాధపడుతున్నారు. ఆయన వయస్సు 68 సంవత్సరాలు

శ్రీ ఛటోపాధ్యాయకు భార్య ముగ్గురు కుమారులు వున్నారు

స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుద్వారా ఖరీఫ్ సీజన్‌లో రు.100కోట్ల రుణం

హైదరాబాద్, ఆగస్టు 9

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌కోఆపరేటివ్ బ్యాంకు ఖరీఫ్ సీజన్‌లో సహకార సెంట్రల్‌బ్యాంకుల ద్వారా రు 56కోట్ల రుణాలనువరకు ఇప్పటి అందజేసింది వచ్చే రెండు మాసాలలో మరో 44 కోట్ల రూపాయలు విడుదలచేయాలని సంకల్పించింది

మొత్తం రు 100 కోట్ల మేరకు రుణాలను అందించి [illegible] నెలకొల్పాలని తలపెట్టినట్లు బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్. కె [illegible]రావు నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో తెలియ చేశారు

బ్యాంకుకు రావలసిన బకాయిలను 43 శాతం నుండి ప్రస్తుతం 22 శాతంకు తగ్గించబడినట్లు ఆయన చెప్పారు.

సమీప భవిష్యత్తులో ప్రారంభించనున్న మరికొన్ని బ్రాంచీల ద్వారా డిపాజిట్లు సేకరణ ఉద్యమాన్నికూడా బ్యాంకు ప్రారంభించనున్నదని ఆయన తెలిపారు

జంట నగరాలలో ప్రస్తుతం యీ బ్యాంకుకు 5 బ్రాంచీలు వున్నాయి ఈ వారంలో మరో రెండు బ్రాంచీలను ప్రారంభించటం జరుగుతుంది తిరుపతిలోని యీ బ్యాంకు బ్రాంచ్‌తో మొత్తం రాష్ట్రంలో 8 బ్రాంచ్‌లు యీ బ్యాంకుకు వుంటాయని తెలిపారు.

ఈ బ్యాంకుకు యిప్పటికే రు 40 కోట్ల మేరకు డిపాజిట్లు వున్నాయని సేవింగ్స్‌కు సంబంధించి ప్రవేశపెట్టనున్న నూతన పథకాలవల్ల డిపాజిట్లు యింకా పెరుగగలవని ఆయనన్నారు.

వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు రుణాలు ఇవ్వటంలో యీ బ్యాంకు చాలా ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నది. చిత్తూరు, ప్రకాశం కరీంనగర్ జిల్లాలలో ప్రాయోగికపాతిపదికపై ముమ్మర అభివృద్ధి రుణాభివృద్ధి కార్యక్రమంను ప్రారంభించింది అని ఆయనచెప్పారు.

ఈ బ్యాంకు కార్యకలాపాలను విస్తరింపచేయటంలోభాగంగా రాష్ట్ర సహకారచెక్కెరఫ్యాక్టరీలకు రు 5 కోట్ల మేరకు వర్కింగ్ కాపిటల్‌ను సమకూర్చింది రాష్ట్రప్రభుత్వానికి చెందిన ఒక సంస్థకు పెట్టుబడిని సమకూర్చేందుకు సంసిద్ధతను వ్యక్తం చేయటం ద్వారా నూతన రంగాలకు తన కార్యకలాపాలను ఈ బ్యాంకు విస్తరింపచేయనున్నట్లు ఆయన తెలిపారు

నాగసాకిపై అణుబాంబు ప్రయోగం 32 వ వార్షికోత్సవం

నాగసాకి, ఆగస్టు 9

రెండవ ప్రపంచయుద్ధం సందర్భంగా నాగసాకిపై అణుబాంబు దాడి 32 వ వార్షికోత్సవం నేడు జరిగింది.

అన్ని దేశాలనుండి 18 వేల మందికి పైగా హాజరయిన ఒక సభలో నాగసాకి మేయరు యోసితకే మొకోపి ప్రసంగిస్తూ ఆయుధ పోటీ మానవజాతి వినాశనానికి దారితీస్తుందని హెచ్చరించారు

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు షిర్లే అమరసింఘే (శ్రీలంక) ప్రసంగిస్తూ అమెరికా "న్యూట్రాన్‌బాంబు అనాగరికమైనదని అన్నారు

అణ్వాయుధాల పరీక్షలపై నిషేధం విధించాలని పిలుపునిస్తూ ఐ రా స. ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డ్‌హీమ్ కూడా ఒక సందేశం పంపారు.

కేరళలో 20 మంది నక్సలైట్ల విడుదల

శాసనసభలో మంత్రి వెల్లడి

తిరువనంతపురం ఆగస్టు 9

కేరళలోని 52 మంది నక్సలైట్ ఖైదీలలో 20 మందిని విడుదల చేయనున్నట్లు హోం మంత్రి శ్రీ కె యం మణి నిన్న తెలియచేశారు.

మార్కెట్ ధరలు

విజయవాడ ఆగస్టు 9

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 9/8 8–77 నాటి టోకు ధరలు క్వింటాల్‌కు పంచి ధరలు పన్నుల మినహా

హమాలీల సమ్మె వల్ల వ్యాపారము స్తంభించినది

ధాన్యం

	మసూరి	అక్కుళ్ళు
విజయవాడ	113 90	90 00

బియ్యం

విజయవాడ	190 00	160.00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	1000 00
నంద్యాల	400 00	970 00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	725 00	600 00

బంగారం వెండి

	కిలో వెండి	సవరు బంగారం
విజయవాడ	1195 00	605.00

తెలుగు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులకు
బి-టెక్స్ బొంబాయి-

యిన్సెక్టిసైడ్సు డీలర్లు కావలెను
HEXAMAR
బ్రాండు - భారత్ పల్వరైజింగు మిల్సు లిమిటెడ్, బొంబాయి వారి తెగుళ్ళ మందులు అమ్ముటకు
డిస్ట్రిబ్యూటర్సు :
మాకు వ్రాయండి : P. యతిరాజులు శెట్టి,
కెనాల్ రోడ్, వినాయక గుడివద్ద, విజయవాడ-520001.
SUVARNA

ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

(రాష్ట్ర ప్రభుత్వ సంస్థ)

దరఖాస్తులు కోరబడుచున్నవి

కెమెరామన్. (ఒకఖాళీ)

అర్హతలు అంటే అనుభవాలు: మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్ష పాసై వుండాలి మోషన్ పిక్చర్ ఫొటోగ్రఫీలో ఐదు సంవత్సరముల అనుభవం కలిగివుండి పూర్తి స్థాయి ఇండిపెండెంట్ కెమెరామెన్ అయివుండాలి. డాక్యుమెంటరీ మరియు న్యూస్‌రీల్ ఫొటోగ్రఫీ లేక రెండు సంవత్సరాల అనుభవంతో సినిమా టొగ్రఫీలో డిప్లొమా సర్టిఫికెట్ కలిగి వున్నవారికి ప్రాధాన్యత యివ్వబడుతుంది గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి డిగ్రీవున్నవారికి ప్రాధాన్యత వుంటుంది, (ఇతర అర్హతలు కలిగిన అభ్యర్థుల విషయంలో అర్హతల సడలింపు బోర్డు నిర్ణయం మేరకు జరుగుతుంది.

వయస్సు: 1 7.1977 నాటికి 45 సంవత్సరాలు, లోపు

వేతనం: రు 480 25-780-30 90 (మొత్తం అన్నీ కలిపి ప్రథమంలో నెలకు రు. 758)

అసిస్టెంట్ కెమేరామాన్ : [ఒక ఖాళీ]

అర్హతలు మరియు అనుభవాలు: మెట్రిక్యులేషన్ లేదా దానికి సమాన స్థాయి పరీక్ష ప్యాసై వుండాలి మోషన్ పిక్చర్ స్టూడియోలో లేక డాక్యుమెంటరీ ప్రొడక్షన్ యూనిట్‌లో మొదటి అసిస్టెంట్ కెమెరామెన్‌గా కనీసం 3 సంవత్సరాల అనుభవం వుండాలి లేక సినిమా టొగ్రఫీలో డిప్లొమా వుండాలి.

వయస్సు: 1-7-1977 నాటికి 35 సంవత్సరాలలోపు వుండాలి

వేతనం: రు. 320 14 460 15 580 (మొత్తం అన్నీ కలిపి ప్రథమంలో నెలకు రు 535)

ఎడిటర్ : [ఒక ఖాళీ]

అర్హతలు మరియు అనుభవాలు మెట్రిక్యులేషన్ లేదా దానికి సమాన స్థాయి పరీక్ష ప్యాసై వుండాలి డాక్యుమెంటరీ లేదా, ఫ్యూచర్ చిత్రాల ఎడిటింగ్‌లో 5 సంవత్సరాల అనుభవం లేక రెండు సంవత్సరాల అనుభవంతో ఎడిటింగ్‌లో డిప్లొమా వుండాలి. గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి డిగ్రీ వున్న వారికి ప్రాధాన్యత వుంటుంది.

వయస్సు: 1.7.1977 నాటికి 35 సంవత్సరాలు. లోపు వుండాలి

వేతనం: [illegible] 590-20-750 [మొత్తం అన్నీ కలిపి ప్రథమంలో నెలకు రు 647]

స్క్రిప్టు రైటర్-కమ్-రిసెర్చి అసిస్టెంట్

అర్హతలు మరియు అనుభవాలు: గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి డిగ్రీ పొంది వుండాలి. తెలుగులో అనేక స్క్రిప్టులు రచించి వుండాలి అవి ప్రచురితమై వుండాలి తెలుగు చిత్రాలకు స్క్రిప్టు రచనలో కనీసం రెండు సంవత్సరాల అనుభవం వుండాలి.

వయస్సు: 1.7 1977 నాటికి 40 సంవత్సరాలు లేక లోపు వుండాలి.

వేతనం- రు 410 18 59 20 750 [మొత్తం అన్నీ కలిపి ప్రథమంలో నెలకు రు 647]

* గమనిక: ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వరేట్ల ప్రకారం అలవెన్సులు చెల్లించబడతాయి.

ప్రాధాన్యత: మిగతావన్నీ సమానం ఎస్.సి.ఎస్ టి బి.సి లకు చెందిన అభ్యర్థులకు పై అన్ని పోస్టులకు 5 సంవత్సరాల వయో పరిమితి మినహాయింపువుంది

సాధారణ షరతులు:

[ఏ] తన అభిప్రాయంలో తగిన అభ్యర్థుల అనుకున్నవారిని ఇంటర్వ్యూకు పిలిపించే హక్కు కార్పొరేషన్‌కు పరిమితమై వుంటుంది

[బి] కార్పొరేషన్ నిర్ణయించిన తేదీన హైదరాబాదులో ఇంటర్వ్యూకు స్వంత ఖర్చుల మీద హాజరయ్యేందుకు అభ్యర్థులు సిద్ధంగా వుండాలి.

[సి] అర్హత కలిగిన కేసుల్లో ఎక్కువ వేతనాలు యిచ్చే విషయం పరిశీలించడం జరుగుతుంది

[డి] ఇది వరకు నమోదు చేయకుండా వున్నట్లయితే అభ్యర్థులు రాష్ట్రంలోని ఏ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలోనైనా తమ పేరు నమోదు చెయ్యాలి.

[ఇ] ఎలాంటి కారణాలు తెలియచేయకుండానే దరఖాస్తులు తిరస్కరించేందుకు కార్పొరేషన్‌కు హక్కువుంది

తెల్ల కాగితంపై దరఖాస్తులు పంపవచ్చు తాము దరఖాస్తుచేసే ఉద్యోగం పేరు తెలుపుతూ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పేరుతో పంపాలి పూర్తి పేరు, ప్రస్తుత మరియు శాశ్వత చిరునామా, జన్మస్థలం, తాలూకా జిల్లా, పుట్టిన తేదీ, సాధారణ, సాంకేతిక విద్యల్లో అర్హతలు, యజమాని పేరుతోసహా సర్వీసు వివరాలు, అనుభవం, సర్వీసు కాలం, గతంలో పొందిన వేతనం ఇతర అలవెన్సులు, మరియు యస్ సి /యస్ టి./బి సి కి చెందిన వారా: ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నెంబరు వుంటే దరఖాస్తులో తెలపాలి సెలక్షన్‌లో సంబంధం గల ఏ సమాచారమైనా తెలపాలి. ప్రకటించబడిన వ్యాసాలు ఏవైనావుంటే ఒరిజినల్సు పంపాలి

25-8-1977 నాటికి కార్పొరేషన్ కార్యాలయానికి దరఖాస్తులు చేరాలి.

ది మేనేజింగ్ డైరెక్టర్
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్,
గృహకల్ప యం జె రోడ్,
హైదరాబాద్ 500001

హరిజనులపై అత్యాచారాల విచారణకు కమిషన్

రాజ్యసభలో కాంగ్రెసు, కమ్యూనిస్టు సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 9

కేంద్రంలో జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం హరిజనులపై ఎన్నడూలేనంతగా పెరుగుతున్న అత్యాచారాలపై విచారణ జరిపేందుకు ఒక కమిషన్‌ని నెలకొల్పాలని రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠీ నిన్న డిమాండ్ చేశారు.

షెడ్యూల్డు కులాల, తెగల కమిషనర్ 22వ నివేదికపై ప్రసంగిస్తూ ప్రస్తుతం సమాజంలోని బడుగువర్గాల ప్రజలపై విడిగా "జులుం" ప్రయోగిస్తున్నారని ఆయన చెప్పారు

హరిజనులను హత్య చేయడం. వారి భూమిని లాగుకొనడం, యితర అన్నివిధాల అత్యాచారాలు, అక్రమాలు రోజూ [illegible] వస్తున్నాయి. చర్చసందర్భంగా సభకు హోం మంత్రి హాజరు కాకపోవడమే ఈ మానవతా సమస్యపట్ల ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుంది అని త్రిపాఠి విమర్శించారు

హర్ద్వార్, రత్లాంలలో హరిజనులపై జరిగిన అత్యాచారాలను శ్రీ త్రిపాఠి వివరించారు. గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెసు పక్షాన నిలిచినందుకు బుద్ధిచెబుతామంటూ ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లలో భూస్వాములు, అగ్రకులాలవారు హరిజనులు, యితర బలహీన వర్గాలపై దాడులు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

కొన్ని సందర్భాలలో హరిజనుల ఫిర్యాదులను నమోదు చేసుకొనడానికి కూడా పోలీసులు నిరాకరిస్తున్నారు. జనతా పార్టీని చూస్తుంటే "జమీందారీ పద్ధతి"ని పునరుద్ధరిస్తున్నట్లు కనిపిస్తుంది అని శ్రీ త్రిపాఠీ అన్నారు.

ఈ విషయంలో రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్ కూడా నిస్సహాయునివలె కనిపిస్తున్నారు. ఈ అత్యాచారాలకు గురైనవారు ఆయనను కలుసుకుంటే హోం మంత్రిని కలుసుకొనవలసిందిగా సలహా యిస్తున్నారు అని శ్రీ త్రిపాఠీ అన్నారు.

20 అంశాల కార్యక్రమం క్రింద హరిజనుల కిచ్చిన ఇళ్ళ స్థలాలను తిరిగి బలవంతంగా వెనక్కి తీసుకుంటున్నారు. వారి పొలాలలోని పంటలను దోచుకుంటున్నారు.

అత్యవసర పరిస్థితి అత్యాచారాలపై అనేక కమిషన్లను నియమించిన ప్రభుత్వం దేశమంతటా హరిజనులపై యిటీవల కాలంలో జరుగుతున్న అత్యాచారాల విషయంలో ఎందుకు కళ్ళుమూసుకొంది అని శ్రీ త్రిపాఠి ప్రశ్నించారు.

176 నిబంధన క్రింద కమిషనర్ నివేదిక [illegible] మెరుగుపరచవచ్చునని శ్రీ రాధిరే అన్నారు.

హరిజనులు, గిరిజనులకు రిజర్వేషన కోటాన్ని పెంచాలన్నారు. అన్ని వెనుకబడిన వర్గాల, భాషా మైనారిటీల సమస్యలను పరిశీలించేందుకు ఒక పౌరహక్కుల కమిషన్‌ను నెలకొల్పాలని ఆయన సూచించారు.

స్వేచ్ఛను కోల్పోయిన షెడ్యూల్డు కులాలవారు

సమాజంలోని బలహీన వర్గాల పట్ల జనతా పార్టీ ప్రభుత్వం అలసత్వ వైఖరిని విమర్శిస్తూ గౌరవ ప్రతిష్ఠలతో జీవించే స్వేచ్ఛను షెడ్యూల్డు కులాలు, తెగలవారు కోల్పోయారని కాంగ్రెస్ సభ్యులు శ్రీ మహాజీ అన్నారు.

హరిజనులపై అత్యాచారాలను అరికట్టాలని హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ వాస్తవంగా భావిస్తున్నట్లయితే హరిజనుల ఫిర్యాదులను కూడా దాఖలు చేసుకొని పోలీసు అధికారులపై చర్య తీసుకొని వుండేవారని అన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామీణ ప్రాంతాలలోని పోలీసు అధికారు 20 అంశాల కార్యక్రమం క్రింద హరిజనులకు కేటాయించిన భూములను భూస్వాములు తిరిగి కాజేయడం విషయంలో జోక్యం చేసుకోరాదని భావిస్తున్నారని విమర్శించారు.

పౌర హక్కుల కమిషన్‌ను నియమించినంత మాత్రాన వెనుకబడిన వర్గాల వారికి ఒరిగేదేమీలేదని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో సరైన వాతావరణం సృష్టించడం అవసరమని, వెనుకబడిన వర్గాలవారి సంక్షేమానికి నిర్దిష్టమైన ఆర్థిక కార్యక్రమాలను రూపొందించడం అవసరమని అన్నారు.

వింతైన విధానం

స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలు గడిచినప్పటికి హరిజనులపై అత్యాచారాలు కొనసాగడం విచారకరమైన విషయమని కమ్యూనిస్టు పక్ష సభ్యులు యోగేంద్ర శర్మ అన్నారు.

బెల్చి ఘటనను జనతాపార్టీ ప్రభుత్వం శాంతి భద్రతలకు సంబంధించిన ఘటనగా పరిగణించటాన్ని విమర్శించారు. ప్రభుత్వం అనుసరించిన వింత విధానం ఫలితంగానే దేశంలోని వివిధ ప్రాంతాలలో హరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని చెప్పారు

వీటిని అరికట్టడానికి ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోవడం అవసరమని డిమాండ్ చేశారు,

హరిజనుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచటానికి చర్యలు తీసుకోనిదే వెనుకబాటుతనంనుండి వారిని విముక్తి చేయలేమని అన్నారు.

గత ప్రభుత్వం హరిజనులకు కల్పించిన సౌకర్యాలను ప్రస్తుతం కాజేయాలని చూస్తున్నారని అన్నారు. హరిజనులకు గత ప్రభుత్వం కేటాయించిన భూములను బలవంతంగా భూస్వాములు ఆక్రమిస్తున్నారని విమర్శించారు.

ధైర్యాన్ని పుంజుకున్న భూస్వాములు

జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత భూస్వాములు ధైర్యాన్ని పుంజుకుని హరిజనులపై దాడికి పాల్పడుతున్నారని కాంగ్రెస్ సభ్యులు శ్రీ రామానంద యాదవ్ అన్నారు.

మొసలి కన్నీరు కార్చినంత మాత్రాన హరిజనుల సమస్యలు పరిష్కారం కావని మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ రామమూర్తి అన్నారు యుద్ధప్రాతిపదికపై వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

హరిజనుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్‌వారు వాస్తవంగా భావిస్తున్నట్లయితే వారిని సంఘటితపరచి వారి హక్కుల సాధనకు కృషి చేయాలని అన్నారు.

రాజ్‌నారాయణ్ ప్రసంగం

హరిజనులు, సమాజంలోని యితర బలహీన వర్గాలపై అత్యాచారాలను జరిపే వారిపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందని ఆరోగ్య శాఖామంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు

చర్చలో జోక్యం చేసుకుంటూ పేద ప్రజలే తమ పార్టీని అధికారంలోకి తెచ్చారని కాంగ్రెస్ సభ్యుల తీవ్ర అభ్యంతరాలు చెబుతుండగా ఆయన అన్నారు. వారిని రక్షించకపోతే ప్రభుత్వం తన బాధ్యతల నిర్వహణలో విఫలం చెందినట్లు కాగలదన్నారు. కాంగ్రెస్ పాలనలో, అనేక బాధలు అనుభవించినందువల్లనే వారు కాంగ్రెసును ఓడించారని అన్నారు. జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హరిజనులపై దాడులు తగ్గాయని చెప్ప[illegible] అత్యాచారాలు [illegible] సభ్యుల ఆరోపణలో ఏలాంటి వాస్తవం లేదన్నారు

అత్యవసర పరిస్థితి కాలంలో బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు గురైంది హరిజనులేనని, అత్యవసర పరిస్థితి అత్యాచారాలను విచారిస్తున్న షా కమిషన్ హరిజనులపై జరిగిన అత్యాచారాలను కూడా పరిశీలించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

హోంమంత్రి సమాధానం

చర్చకు హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్ సమాధానం చెబుతూ జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత ఒక్క మహారాష్ట్రలో మినహా మిగతా అన్ని రాష్ట్రాలలో హరిజనులపై అత్యాచారాలు తగ్గాయని చెప్పుకున్నారు

అత్యాచారాలు పెరిగాయన్న కాంగ్రెస్ సభ్యుల విమర్శలను ఆయన తిరస్కరించారు. ఈ సంవత్సరం మొదటి మూడునెలలలో ఆంధ్రప్రదేశ్‌లో 43, బీహార్‌లో 122, గుజరాత్‌లో 342 కర్నాటకలో 61, రాజస్థాన్‌లో 56, తమిళనాడులో 106, ఉత్తర ప్రదేశ్‌లో 512 మహారాష్ట్రలో 82 ఘటనలు జరగగా, ఆ తరువాత మూడు నెలలలో ఆంధ్రప్రదేశ్‌లో 44, బీహార్‌లో 91, గుజరాత్‌లో 240 కర్నాటకలో 54 రాజస్థాన్‌లో 47 తమిళనాడులో 87, ఉత్తర ప్రదేశ్‌లో 348, మహారాష్ట్రలో 150 ఘటనలు జరిగాయని చెప్పారు

హరిజనులు, యితర బలహీనవర్గాల వారి స్థితులను మెరుగుపరచటానికే తాను ఎల్లప్పుడూ కృషిచేస్తూ వచ్చానని అన్నారు.

తాను, ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ధనికవర్గాలకు వత్తాసు యిచ్చేవాళ్ళమన్న విమర్శలో ఎంతమాత్రం నిజంలేదని అన్నారు. అయితే కాంగ్రెసుపాలనలో ఆర్థిక వ్యత్యాసాలు అనేకరెట్లు పెరిగాయన్న విషయం నిర్వివాదమైనదని అన్నారు.

బీహార్ లెజిస్లేచర్ కమిటీ నివేదిక అందిన తరువాత అవసరమైతే బెల్చి ఘటనపై న్యాయ విచారణ జరిపించటానికి వెనుకాడబోనని హామీ యిచ్చారు.

కుల వ్యవస్థ వీటికి మూలకారణాలని దాన్ని నిర్మూలించకపోయినట్లయితే ఈ దారుణాలు ఏదో ఒక రూపంలో కొనసాగుతాయని అన్నారు. ఏమైనప్పటికి అమానుషమైన ఇటువంటి చర్యలకు పాల్పడేవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోగలదని అన్నారు.

అనకాపల్లిలో రిక్షా కార్మికుల ప్రదర్శన

అనకాపల్లి, ఆగస్టు 9

రిక్షాలకు మున్సిపాలిటీ లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల రెండవ తేదీన అనకాపల్లిలో వెయ్యిమంది రిక్షా కార్మికులు ప్రదర్శన జరిపారు.

పోలీస్ లైసెన్సు రద్దు చేసినట్లుగానే అనేక ఇబ్బందులకు గురవుతున్న రిక్షా కార్మికులకు మునిసిపాలిటీ లైసెన్సును కూడ రద్దు చేయాలని కోరుతూ మునిసిపల్ అధికారులకు ప్రదర్శకులు మెమొరాండం సమర్పించారు

కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం నుండి బయలుదేరిన ఈ ప్రదర్శనకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎం. ఆర్ వల్లభన్, మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ పి. జగన్నాథంలు నాయకత్వం వహించారు.

ప్రదర్శనకు ముందు జరిగిన సమావేశంలో యూనియన్ అధ్యక్షులుగా శ్రీ వల్లభన్, కార్యదర్శిగా శ్రీ పి జగన్నాథం ఎన్నికయ్యారు.

'బోనసు తక్షణమే ప్రకటించకపోతే అశేష కార్మికవర్గం సహించబోదు'

చిట్టివలసలో 4 మైళ్ళ పొడవున సాగిన శ్రామిక ప్రజా ప్రదర్శనానంతర సభలో కార్మిక నాయకుల ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, ఆగస్టు 9

ఎన్నికల ప్రచారంలో కార్మికులకు యిచ్చిన హామీలను ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత జనతా పార్టీ అమలులో విఫలం చెంది, కాలయాపన చేయడం పెట్టుబడిదారీవర్గాలు పెద్దపెట్టున అనేక రాయితీలు కల్పించడంతో దాని నిజస్వరూపం బహిర్గతమవుతున్నదని విశాఖజిల్లాకమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కె గురుమూర్తి ఇటీవల చిటివలసలో జరిగిన పెద్ద సభలో స్పష్టంచేశారు

శ్రీ గురుమూర్తి మాట్లాడుతూ 8 33% కనీస బోనస్, ప్రభుత్వం తక్షణమే ప్రకటించకపోతే అశేష కార్మికవర్గం సహించబోదని హెచ్చరించారు.

చిట్టివలస లేబరు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామినాయుడు ప్రసంగిస్తూ చిట్టివలస జూట్‌మిలు యాజమాని అవలంబిస్తున్న విచ్ఛిన్నకర విధానాలు, కార్మిక సమస్యలు పరిష్కరించడంతో బుద్ధిపూర్వకంగా చేస్తున్నజాప్యాన్నివిమర్శించారు. కార్మికుల ఏడు డిమాండ్లనుయాజమాన్యంపరిష్కరించకపోతే కార్మికులు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడతారని అన్నారు.

మార్క్సిస్టుపార్టీ, జనతా, ఐ ఎన్. టి యు సి. ఏకమై చిట్టివలస లేబరు యూనియన్‌ను నాశనం చేయాలనే దుష్ట తలంపుతో అనేక వాదులుచేసి, ఉద్యమాన్ని నాశనం చేయాలని కలలుగన్నారు కానీ ఆ శక్తులకు బహిరంగ సవాలుగా లేబర్ యూనియన్ ఊరేగింపు, బహిరంగసభ నిర్వహించటంతో ఒక విశేషత ఏర్పడింది.

4 మైళ్ళ పొడవునా....

[illegible] కార్మికుల ఊరేగింపు నాలుగు మైళ్ళ పొడవునా సాగింది ఊరేగింపుకు శ్రీ కె గురుమూర్తి లేబర్ యూనియన్ తరపున శ్రీయుతులు బె నరసింహులు జి రామినాయుడు ముందు భాగాన వుండి నాయకత్వం వహించారు,

బహిరంగ సభలో మూడు వేల మంది కార్మికులు అత్యంతఉత్సాహంతోపాల్గొన్నారు.

శ్రీ బి నరసింహులు బహిరంగ సభకు అధ్యక్షత వహించారు.

జిల్లాలో 4 వేల సభ్యత్వం చేర్పింపు

తూ॥ గో॥ జిల్లా విద్యార్థి సమాఖ్య కార్యకర్తల నిర్ణయం

రాజమండ్రి, ఆగస్టు 9

జిల్లాలో 4 వేల సభ్యత్వాన్ని చేర్పించాలని. ఆగస్టు 17 నుండి 23వరకు కోర్కెల వారోత్సవాన్ని పాటించాలని తూర్పు గోదావరి జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్ణయించింది.

సమావేశానికి శ్రీ ఆర్ ఆదినారాయణ అధ్యక్షత వహించారు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కన్వీనర్ శ్రీ కె కృష్ణారావు, విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర సమితి నిర్ణయాలను, భవిష్యత్ కార్యక్రమాన్ని వివరించారు

రాజమండ్రి, రాజోలు, రామచంద్రపురంలలో స్టడీ సర్కిల్సును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

నక్సలైట్లను బేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో కాలేజీలలో విద్యార్థి యూనియన్లకు ఎన్నికలు నిర్వహించాలని, ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి ఇంటర్ స్థాయివరకు ఉచిత విద్యా సౌకర్యాన్నికల్పించాలని సమావేశండిమాండ్ చేసింది

హాజరు తక్కువైన పరీక్షలకు పంపబడిన 10వ తరగతి విద్యార్థులకు యింతవరకు మార్కుల లిస్టులు పంపక పోవటంపట్ల సమావేశం విచారం వెలిబుచ్చింది వారికి తక్షణమే మార్కుల లిస్టులను పంపించాలని డిమాండ్ చేసింది,

విజయనగరం ముఠా కార్మికుల కొలగారం రేట్ల పెంపు

విజయనగరం, ఆగస్టు 9

విజయనగరం మార్కెట్ ముఠా కార్మికుల కొలగారం రేట్లు ప్రతి వస్తువు పైన 5 పైసల నుండి [illegible] పైసల వరకు పెంపు చేయబడింది.

ఈనెల ఒకటవ తేదీన యూనియన్, వ్యాపారస్తుల మధ్య 5 గంటలపాటు జరిగిన సుదీర్ఘ చర్చలలో యూనియన్ కోరిన రేట్లు యథాతథంగా ఆమోదింపబడ్డాయి

డి. వై. యస్ పి. శ్రీ సోమేశ్వరరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. వెంకటావు సమక్షంలో జరిగిన ఈ చర్చలలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున శ్రీయుతులు జి.రామలింగం, ఎ. రామారావు జి. వెన్కాపిరావు, బి. గురునాయుడు, డి. వై. వసంత కుమార్‌లు, యూనియన్ తరపున శ్రీయుతులు డి. ఎ. సత్యనారాయణ, మొకరఅప్పారావు, వి. కృష్ణంరాజు, యస్. నారాయణరావు పాల్గొన్నారు.

ఈ క్రిందివిధంగా కొలగారం రేట్లు నిర్ణయించబడ్డాయి

నూనె పీపాకు రు. 2½ లు, పీకునూలు బేలుకు రు 2 లు బస్తాలకు 50 పైసలు, అయిల్ టిన్‌కు 25 పైసలు, డాల్డకు 50 పైసలు, బెలం దిమ్మకు 30 పైసలు, బెల్లం బుట్టకు 90 పైసలు, బెల్లం డబ్బాకు 40 పైసలుగా నిర్ణయించబడ్డాయి,

కమ్యూనిస్టు కార్యాలయంలో జరిగిన ముఠా కార్మికుల సమావేశంలో ఒప్పందం వివరాలను శ్రీ మొకర అప్పారావు వివరించారు.

ఉయ్యూరులో 200 మంది ప్రదర్శన

పంచాయతీ అవినీతి చర్యలకు నిరసనగా

ఉయ్యూరు, ఆగస్టు 9

ఉయ్యూరు పంచాయతీలో అవినీతి, అక్రమ చర్యలపై విచారణ జరపాలని, పట్టణ అభివృద్ధికి, పరిశుభ్రతకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యీ నెల ఒకటవ తేదీన కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన 200 మంది ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనను శ్రీయుతులు పి. భద్రయ్య వై. మోహనరావు బి. తాతంరాజు, కె. వెంకటేశ్వరరావు యస్. సుబ్బారావు, కె. సాంబశివరావు టి. లలితానంద్‌లు నాయకత్వం వహించారు.

ప్రదర్శకుల నుద్దేశించి తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కంభంపాటి వెంకటరత్నం ప్రసంగించారు

రేడియో

గురువారం - ఆగస్టు 11
శక 1899 శ్రా. శ్రావణ 20

హైదరాబాద్—ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం; 6 55 నల్గొండ జిల్లా సమాచార లేఖ; 7.15 సంగీత సుధ ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్; 7.30 సంస్కృత పరిచయం; 7.40 చిత్రసీమ, 8 30 ఎమ్ జానకీసీతారామారావు : గానం; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11-30 ప్రాథమికపాఠశాలలకు;11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ఎమ్ జానకీ సీతారామారావు : గానం; 1.10 హిందీ పాఠం; 2-10 హైస్కూళ్ళకు: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 వాద్యగోష్ఠి: 8 00 నాటిక; 8 15 కుటుంబ సంక్షేమ కార్యక్రమం; 8 45 జానపద గేయాలు, 9 30 జాతీయ రూపకం 10.00 దీక్షితర్ కీర్తనలు; 10 30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం; 6.55 జిల్లా సమాచార లేఖ: 7 45 చిత్రతరంగిణి. 8 30 షేక్ అమీనా సాహెబ్ : నాదస్వరం 9 00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.30 ప్రాథమిక పాఠశాలలకు: 11 45 ఉన్నత పాఠశాలలకు, 12.05 షేక్ అమీనాసాహెబ్ నాదస్వరం: 1-10 చిత్ర తరంగిణి. 2-10 హైస్కూళ్ళకు, 2.30 ప్రసారసమాప్తి.

ప్రసారము III

5.30 చిత్రతరంగిణి: 8 00 నాటిక 8.15 యువవాణి, 9 30 జాతీయ రూపకం: 10 00 నజాకత్ అలిఖాన్, సలామత్ అలిఖాన్: గానం: 10 30 ప్రసార సమాప్తి.



ఇదెక్కడి న్యాయం
ఎక్కగల సమర్థులున్నప్పుడు ఆకాశానికేం ఖర్మండీ స్వర్గానికే వెయ్యొచ్చు
గోడకుర్చీనే వేస్తే ఎక్కొచ్చు ఆకాశానికే వేస్తే?
బిగువైనకథ పదునైన సంభాషణలు



ఆగష్టు 12 విడుదల!
అతివేగంగా మన తెరలకి వస్తున్న
ఉదయం ఆటతో
ఎ. లక్ష్మీకుమార్ సమర్పించు
మారుతీ కంబైన్స్
జీవనతీరాలు
నిర్మాత ఎ.గోపాలకృష్ణ
దర్శకత్వం జి.సి.శేఖర్
11 వ తేదీ ఉదయం 10 గంటలనుండి 12 గంటలవరకు
విజయవాడ - అన్నపూర్ణ [ఎ. సి.], శేషమహల్ [ఏ.సి.] లలో అడ్వాన్స్ బుకింగ్ కలదు.


ఆగస్టు 25 విడుదల
రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి వర్ణ చిత్రం
చాణక్య చంద్రగుప్త
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: యన్.టి.రామారావు బి ఏ

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : సి. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ - 520004, R. No. 3118/57.